/manamnews
www.manamnews.com

# మనం


జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
ఆదివారం
18-06-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 137
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

జ్యేష్ఠ మాసం, ఆదివారం, తిథి : అమావాస్య ఉ.10.07 వరకు, నక్షత్రం: మృగశిర , సా : 06.06 వరకు, వర్జ్యం: తె.03.14-04.58 వరకు, దుర్ముహూర్తం: సా.05.03-05.55 వరకు, రాహుకాలం: సా.05.10-06.48 వరకు

## పిల్లికి ఉద్యోగం..



శాన్ ఫ్రాన్సిస్కో, జూన్ 17 : అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కో అంతర్జాతీయ విమానాశ్రయం సరికొత్త ఉద్యోగిని నియమించుకుంది. ఎయిర్ పోర్ట్‌లోకి ప్రవేశించగానే ఆ ఉద్యోగి ప్రయాణికుల్ని ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఇంతకీ ఆ ఉద్యోగి ఎవరా అని అనుకుంటున్నారు కదూ.. అది ఓ పిల్లి. దాని పేరు డ్యూక్ ఎల్లింగ్టన్ మోరిస్. విమాన ప్రయాణం అంటే కొందరు భయపడిపోతుంటారు. టెన్షన్ ఫీల్ అవుతుంటారు. అలాంటి వారి కోసం విమానాశ్రయ అధికారులు వినూత్న ఆలోచన చేశారు. వారిలోని భయాన్ని, టెన్షన్‌ని పోగొట్టాలనుకున్నారు. ఇందులో భాగంగానే ఓ పిల్లిని అక్కడ నియమించుకున్నారు. తలపై టోపీ, యూనిఫాంతో ఆ పిల్లి ఎంతో ఠీవిగా

..మిగతా 2లో



## జాతీయ నీటి అవార్డుల ప్రదానోత్సవం

జల వనరుల నిర్వహణలో ఏపీకి మూడో స్థానం

అవార్డులను అందచేసిన ఉపరాష్ట్రపతి ధన్‌కడ్

జల వనరుల నిర్వహణలో దేశంలో మూడో ఉత్తమ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. నీటి నిర్వహణ, సంరక్షణలో రాష్ట్రంలోని చాగలమర్రి కస్తూర్బా పాఠశాలకు రెండవ బహుమతి దక్కింది.

2



## లండన్‌లో తెలంగాణకు గ్రీన్ యాపిల్ అవార్డు

2



# వాయుసేన సేవలు అద్భుతం



## సవాళ్లను ధీటుగా ఎదుర్కోవాలి : రాష్ట్రపతి

సరికొత్త సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌లో ముఖ్య అతిథిగా రాష్ట్రపతి

దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

హైదరాబాద్, జూన్ 17 (మనం న్యూస్): టర్కీ భూకంప సహాయ చర్యలో భారత వాయుసేన బాగా పని చేసిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు. కరోనా సమయంలోనూ వాయుసేన అద్భుతంగా పని చేసిందని కొనియాడారు. సవాళ్లను ఎదుర్కొనేందుకు సరికొత్త సాంకేతికత అందిపుచ్చుకోవాలని సూచించారు. సుఖోయ్ జెట్‌లో ప్రయాణం గొప్ప అనుభూతి ఇచ్చిందని మెచ్చుకున్నారు. ఫైటర్ జెట్ పైలట్లలో మహిళలూ ఎక్కువ మంది ఉండటం సంతోషంగా ఉందన్నారు. కంబైన్డ్ గ్రాడ్యుయేషన్

..మిగతా 2లో

## ప్రొఫెసర్ హరగోపాల్‌పై దేశ ద్రోహం కేసు

# ఎత్తివేత

## డిజిపికి సీఎం కేసీఆర్ ఆదేశం



హైదరాబాద్, జూన్ 17 (మనం న్యూస్): తెలంగాణ ఉద్యమ నేత, ప్రొఫెసర్ హరగోపాల్‌తో పాటు మరికొంతమందిపై పోలీసులు పెట్టిన దేశ ద్రోహం (యూఏపీఏ), చట్ట విరుద్ధ కార్యకలాపాల యాక్ట్ 1967 కింద కేసు నమోదైంది. మావోయిస్టులతో లింకులున్నాయనే కారణంగా ప్రొఫెసర్ హరగోపాల్‌తో పాటు మరికొంత మందిపై ఈ కేసును ములుగు జిల్లా పోలీసులు నమోదు చేశారు. అయితే.. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో సీఎం కేసీఆర్ పరిశీలించారు. హరగోపాల్ తెలంగాణ ఉద్యమ నేతగా ఉన్నారని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో ఆయన పాత్ర ఎనలేనిదని సీపీఐ నేత కె.నారాయణ సీఎం కేసీఆర్‌కు సూచించారు. దీంతో ప్రొఫెసర్ హరగోపాల్‌తో పాటు మిగతా వారిపైనా కేసు విత్ డ్రా చేయాలని సీఎం రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్‌కు సూచించారు. దీంతో

..మిగతా 2లో

## కాంగ్రెస్‌లోకి పొంగులేటి, జూపల్లి





వివరాలు.. 2లో

## నల్ల బంగారం.. తెల్ల బంగారం

# రెండూ మనవే




వివరాలు.. 2లో

వరంగల్ పత్తికి అంతర్జాతీయ డిమాండ్

పరకాలలో టెక్స్‌టైల్ పార్క్‌తో మారనున్న దశ

ఇక్కడి పరిశ్రమలో 99శాతం స్థానికులకే ఉద్యోగాలు

యంగ్ వన్ కంపెనీ భూమి పూజ చేసిన మంత్రి కేటీఆర్

దేశంలో నంబర్ వన్‌గా కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు నిలుస్తుంది : మంత్రి కేటీఆర్

## చైనాలో రికార్డు

ఒకే రాకెట్‌లో 41 ఉపగ్రహాలు..



బీజింగ్: అంతరిక్ష ప్రయోగంలో చైనా తొలిసారిగా ఒకే రాకెట్‌లో అత్యధిక ఉపగ్రహాలను నింగిలోకి పంపించింది. ఒకే ప్రయోగంలో 41 శాటిలైట్లను అంతరిక్షంలో ప్రవేశపెట్టి రికార్డు సృష్టించింది. ఈ రికార్డు చైనాకే పరిమితం. షాంక్సి ప్రావిన్స్‌లోని తయువాన్ ఉపగ్రహ ప్రయోగ కేంద్రంలో లాంగ్ మార్చ్ రాకెట్ నింగికెగిరింది. తాజా ప్రయోగంతో లాంగ్ మార్చ్ రాకెట్ ప్రయోగాల సంఖ్య 476 కు చేరిందని వివరించారు. ఈ రాకెట్ మోసుకెళ్లిన ఉపగ్రహాలలో 36 ఉపగ్రహాలు రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాలేనని తెలిపారు. వాణిజ్య సేవలు అందించేందుకు చైనా సొంతం గా తయారుచేసిన తొలి ఉపగ్రహమే జిలిన్.. 2015లో తయారు చేసిన ఈ ఉపగ్రహం బరువు దాదాపు 420 కిలోలు ఉండగా.. ప్రస్తుతం 22 కిలోలకు తగ్గించామని చైనా సైంటిస్టులు చెబుతున్నారు. జిలిన్ సిరీస్‌లో ఇప్పటి వరకు 108 ఉపగ్రహాలను పంపించినట్లు తెలిపారు.

## మంచిమాట

ఎక్కువగా నమ్మటం,
ఎక్కువగా ప్రేమించటం,
ఎక్కువగా ఆశించటం
ఫలితంగా వచ్చే బాధ
కుడా ఎక్కువగానే
ఉంటుంది.

శుభోదయం

## కావాలనే.. ఐటీ దాడులు



సోదాల్లో ఎక్కడా అక్రమాల గుర్తించేదు

ఐటి అధికారులకు పూర్తిగా సహకరించాం

భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

హైదరాబాద్, జూన్ 17 (మనం న్యూస్): బీఆర్ఎస్ నేతలపై కావాలనే ఐటీ దాడులు చేస్తున్నారని ఆ పార్టీ భువనగగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మండిపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. సోదాలు చేపట్టిన ఐటీ అధికారులకు అన్ని రకాలుగా సహకరించామన్నారు. వాళ్ళు వచ్చిన గంటన్నరలోపే పూర్తి వివరాలు ఇచ్చినట్లు తెలిపారు. అయినా మూడురోజులు ఏదో సాధించాలని కాలయాపన చేశారని విమర్శించారు. నోటీసులు ఇచ్చి వెళ్లారని... మళ్ళీ అవసరమైతే రావాలని చెప్పారని అన్నారు. రియల్

..మిగతా 2లో

## టీఎస్‌పీఎస్సీలో అర్హులను నియమించి.. పరీక్షలు జరపాలె



2

ప్రభుత్వానికి ఏ మాత్రం కనికరం లేదు

ఇది 30 శాతం కమీషన్ ప్రభుత్వం: రేవంత్ రెడ్డి

## తెలంగాణ వర్సిటీ వీసీ రవీందర్ అరెస్ట్..

రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వీసీ

2

వీసీ రవీందర్ అరెస్ట్‌తో.. విద్యార్థుల సంబరాలు



## అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు

ఎవరూ ఆందోళన చెందవద్దు

జేఎన్‌జే సొసైటీతో సహా ప్రతి జర్నలిస్ట్‌కు ఇండ్లు అందించే విషయమై త్వరలోనే చర్యలు తీసుకుంటాం : కేటీఆర్

2



## పిల్లికి ఉద్యోగం..

(మొదటిపేజీ తరువాయి)

తిరుగుతోంది. ఇతర ఆఫీసర్లతో సమానంగా ఈ పిల్లిని కూడా చూసుకుంటున్నారు సిబ్బంది. దీని పని ఏంటంటే.. ప్రయాణికుల ఆందోళనను తగ్గించడం. విమాన ప్రయాణంలో భయాందోళనకు గురయ్యే వారు మోరిస్‌తో కాసేపు గడిపితే చాలు టెన్షన్ మొత్తం పోతుందట. ఆపై భయపడకుండా విమాన ప్రయాణం చేయొచ్చని అధికారులు చెబుతున్నారు. ఇందుకోసం ఆ పిల్లికి ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చినట్లు వారు తెలిపారు.

## జాతీయ నీటి అవార్డుల ప్రదానోత్సవం



న్యూఢిల్లీ/అమరావతి, జూన్ 17 (మనం న్యూస్): దేశరాజధాని ఢిల్లీలో జాతీయ నీటి అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. శనివారం ఉప రాష్ట్రపతి జగదీప్ దనకడ్ ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఉత్తమ రాష్ట్రంగా మధ్యప్రదేశ్ మొదటి బహుమతి అందుకుంది. అలాగే ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో నిలిచింది. ఉత్తమ జిల్లాల్లో తెలంగాణాలోని ఆదిలాబాద్ జిల్లాకు మూడవ అవార్డ్ లభించింది. గ్రామపంచాయతీ కేటగిరీలో దేశంలో ఉత్తమ గ్రామ పంచాయితీగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జగన్నాథ పురం గ్రామానికి అవార్డ్ దక్కింది. నీటి విధానాలను అవలంభించడం ప్రజల్లో అవగాహన కల్పించినందుకు భద్రాది కొత్తగూడెం జిల్లా జగన్నాథ పురం గ్రామంకు అవార్డు వరించింది. ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకడ్ చేతుల మీదగా జగన్నాథపురం సర్పంచ్ గడ్డం భవాని, పంచాయితీ సెక్రటరీ షేక్ ఇబ్రహీం ఈ అవార్డును అందుకున్నారు. నీటి నిర్వహణ, సంరక్షణలో ఏపీలోని చాగలమర్రి కస్తూర్బా స్కూల్‌కు రెండవ బహుమతి లభించింది. హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీకి రెండవ అవార్డ్ దక్కింది. ఉత్తమ పరిశ్రమగా తిరుపతిలోని సీసీఎల్ ఇండియా లిమిటెడ్‌కు మూడవ బహుమతి దక్కింది. ఉత్తమ స్వచ్ఛంద సంస్థల విభాగంలో అనంతపురం ఏషియన్ ప్రాటేర్నాకు ప్రత్యేక అవార్డ్‌ను అందజేశారు.

## ప్రొఫెసర్ హరగోపాల్‌పై దేశ ద్రోహం కేసు ఎత్తివేత

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వాల ములుగు జిల్లా ఎస్పీ ఈ కేసును ఎత్తివేస్తున్నట్టు తెలిపారు. హరగోపాల్‌తోపాటు మరో ఆరుగురిపై కేసు తొలగించారు. ఇందులో హరగోపాల్, పద్మజాషా, అడ్వొకేట్ రఘునాథ్, గడ్డం లక్ష్మణ్, గుంటి రవీంద్రపై కేసు ఎత్తేసినట్టు ములుగు ఎస్పీ గౌస్ ఆలం ఇవ్వాల శనివారం సాయంత్రం వెల్లడించారు. ఈ విషయమై కోర్టులో మెమో దాఖలు చేయనున్నట్టు చెప్పారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు వీరిపై ఉపా కేసు తొలగిస్తున్నట్టు తెలిపారు.

## లండన్‌లో తెలంగాణకు గ్రీన్ యాపిల్ అవార్డు

లండన్, హైదరాబాద్, జూన్ 17 : రాష్ట్ర ప్రభుత్వం తరపున తెలంగాణ పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ లండన్‌లో గ్రీన్ యాపిల్ అవార్డులను అందుకున్నారు. మొజాంజాహీ మార్కెట్, సచివాలయం, దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి, పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్, యాదగిరిగుట్ట దేవాలయానికి గ్రీన్ యాపిల్ అవార్డులు వచ్చాయి. ఇంటర్నేషనల్ బ్యూటిఫుల్ బిల్డింగ్స్ క్యాటగిరీలో ఈ అవార్డులు లభించాయి. దేశంలోని నిర్మాణాలు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకోనుండడం ఇదే తొలిసారి కాగా, ఒక్క తెలంగాణకే ఐదు విభాగాల్లో అవార్డులు రావడం తెలంగాణకు దక్కిన మరో ఘనత. ఇక్కడి భవనాల డిజైన్, ఆర్కిటెక్చర్ ప్రతిభకు ఈ అవార్డులు అద్దం పడుతున్నాయని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రం ఇప్పటికే వరల్ గ్రీన్సిటీ అవార్డ్(2022), ట్రీ సిటీ ఆఫ్ ద వరల్ అవార్డ్(2021), లివింగ్, ఇన్‌క్లూజన్ అవార్డ్-స్మార్ట్సిటీ ఎక్స్‌పో వరల్ కాంగ్రెస్(2021) వంటి ప్రపంచస్థాయి అవార్డులను సొంతం చేసుకున్నది.

# వాయుసేన సేవలు అద్భుతం



(మొదటిపేజీ తరువాయి)

పరేడ్‌లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ తెలిపారు. దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శనివారం పరేడ్ నిర్వహించారు. కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌కు ముఖ్య అతిథిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మ హాజరయ్యారు. క్యాడెట్ల నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. పరేడ్‌కు రివ్యూయింగ్ అధికారికంగా రాష్ట్రపతి వ్యవహరించడం ఇదే తొలిసారి. క్యాడెట్లకు, వారి తల్లిదండ్రులకు ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్మ శుభాకాంక్షలు తెలిపారు. దేశం కోసం ప్రాణాలర్పించిన వారి సేవలను క్యాడెట్లు గుర్తించుకోవాలన్నారు. నగరంలోని దుండిగల్‌లో జరిగిన ఎయిర్ ఫోర్స్ అకాడమీ గ్రాడ్యుయేషన్ పరేడ్‌లో రాష్ట్రపతి ముర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారతీయ వైమానిక దళం అన్ని శాఖల్లోనూ మహిళా ఆఫీసర్లను రిక్రూట్ చేయడం సంతోషకరమన్నారు. మహిళా ఫైటర్ పైలెట్ల సంఖ్య భవిష్యత్తులో మరింత పెరగనున్నట్లు ఆమె వెల్లడించారు. ఏప్రిల్‌లో తేజ్‌పూర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో సుఖోయ్ 30 ఎంకేఐ ఫైటర్ జెట్‌లో విహరించినట్లు ఆమె తెలిపారు. దాదాపు 30 నిమిషాల పాటు ఆ జెట్‌లో బ్రహ్మపుత్రి, తేజ్‌పూర్ లోయల్లో విహరించానని, హిమాలయాల అద్భుతాలను వీక్షించినట్లు ఆమె తెలిపారు. సముద్ర మట్టానికి రెండు కిలోమీటర్ల ఎత్తులో దాదాపు గంటకు 800 కిలోమీటర్ల వేగంతో ఎగరడం గొప్ప అనుభూతిని మిగిల్చినట్లు ముర్మ తెలిపారు. భవిష్యత్తు యుద్ధాలను దృష్టిలో పెట్టుకుని వైమానిక దళం ముందుకు సాగుతున్నట్లు ఆమె తెలిపారు.



# నల్ల బంగారం.. తెల్ల బంగారం రెండూ మనవే



వరంగల్, జూన్ 17 (మనం న్యూస్): నల్లబంగారంతోపాటు తెల్ల బంగారం కూడా మన దగ్గర ఉందని మంత్రి కేటీఆర్ అన్నారు. మన రాష్ట్రంలో పండే పత్తి దేశంలోనే నాణ్యమైనదని చెప్పారు. నైపుణ్యం కలిగిన కార్మికులు మన దగ్గర ఉన్నారని తెలిపారు. దేశంలో అతిపెద్ద టెక్స్‌టైల్ పార్కు కాకతీయ టెక్స్‌టైల్ పార్కని చెప్పారు. వరంగల్‌కు మళ్లీ పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. వరంగల్‌లోని శాయంపేటలో ఉన్న కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో యంగ్ వన్ కంపెనీ వస్త్ర పరిశ్రమకు మంత్రి కేటీఆర్ శంకు స్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఇక్కడ ఏర్పాటుచేసే కంపెనీల్లో 99 శాతం ఉద్యోగాలు స్థానికులకే దక్కుతాయన్నారు. యంగ్‌వన్ కంపెనీతో వేల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. దేశంలో వ్యవసాయం, టెక్స్‌టైల్ రంగంలో ఉపాధి అవకాశాలు ఎక్కువని వెల్లడించారు. వరంగల్ జిల్లాలో నంబర్ వన్ పత్తి పండుతుందని మంత్రి కేటీఆర్ అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో టెక్స్‌టైల్ పార్కు ఉండబోతున్నదని చెప్పారు. జిల్లాకు మరిన్ని పరిశ్రమలు తెస్తామన్నారు. ఇప్పటికే గణేశా కంపెనీ రూ.600 కోట్లు పెట్టుబడి పెట్టిందన్నారు. కంపెనీలో వెయ్యి మందికి ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. యంగ్ వన్ కంపెనీ మొత్తం 11 పరిశ్రమలు ఏర్పాటు చేస్తుందని చెప్పారు. దీని ద్వారా వేల ఉద్యోగావకాశాలు కలుగుతాయన్నారు. ఇక్కడ నిర్మించే పరిశ్రమల్లో 99శాతం ఉద్యోగాలు స్థానికులకే వస్తాయన్నారు. వరంగల్ జిల్లాలో వచ్చే మూడు కంపెనీల వల్ల 33 వేల మందికి ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. ఉద్యోగాల్లో మహిళలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. మేడ్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ పరకాలగా మారుతుందని చెప్పారు. వరంగల్‌లో తయారయ్యే దుస్తులు విదేశాలకు ఎగుమతి అవుతాయన్నారు. పీఎం మిత్ర పథకానికి కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు మోడల్‌గా మారిందని కేటీఆర్ చెప్పారు. సీఎం కేసీఆర్ ఆలోచనలు కేంద్రానికి మార్గదర్శకం అయ్యాయని తెలిపారు. వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. దేశంలోని మున్సిపల్, పంచాయతీ అవార్డుల్లో 30 శాతం మనవేనని చెప్పారు. 3శాతం జనాభా ఉన్న రాష్ట్రానికి 33శాతం అవార్డులు వస్తు న్నాయన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో దేశానికి తెలంగాణ దిక్సూచిగా మారుతున్నదని చెప్పారు. ఐదేండ్లు మీ కోసం కష్టపడ్డామని, ఇప్పుడు మీరు మాకు అండగా ఉండాలన్నారు. పరకాలలో ధర్మారెడ్డిపై పోటీచేయాలంటే ప్రతిపక్షాలు భయపడుతున్నాయని, నియోజకవర్గాలు మార్చుకుని మరీ వేరేచోటకు వెళ్లిపోతున్నారని చెప్పారు. కాకతీయ టెక్స్ టైల్ పార్కుకు భూములు ఇచ్చిన రైతులకు పాదాభివందనం చేస్తున్నాని వెల్లడించారు. నవంబర్, డిసెంబర్‌లో జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారని స్పష్టం చేశారు. అభివృద్ధిలో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉందని యంగ్ వన్ కంపెనీ చైర్మన్ చాంగ్ జాయ్‌బొక్ అన్నారు. వరంగల్‌లో వస్త్ర పరిశ్రమను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని చెప్పారు. యంగ్ వన్ కంపెనీ లక్ష్యం నెరవేరాలని కోరుకుంటున్నామని తెలిపారు. కొంత మంది మూర్ఖులు టెక్స్‌టైల్ పార్కుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు ప్రపంచంలోనే నంబర్ వన్ కంపెనీ అవుతుందన్నారు. వరంగల్ ప్రజల రుణం తీర్చుకుంటామని చెప్పారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిలు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు

వరంగల్, జూన్ 17 (మనం న్యూస్): రాష్ట్రంలోఉన్న అర్హులైన జర్నలిస్టులకు ఇల్లస్థలాలు ఇస్తామని మంత్రి కెటిఆర్ పునరుద్ఘాటించారు. ఎవరూ ఇళ్ళ స్థలాల కోసం ఆందోళన చెందొద్దని, అర్హులైన అందరికీ ఇండ్ల స్థలాలు వస్తాయని కేటీఆర్ స్పష్టమైన హామీ ఇచ్చారు. హైదరాబాద్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై కూడా మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణతో మాట్లాడానని, జేఎన్‌జే సొసైటీతో సహా ప్రతి జర్నలిస్ట్‌కు ఇండ్లు అందించే విషయమై త్వరలోనే చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. శనివారం వరంగల్ జిల్లాలో పర్యటించిన మంత్రి కేటీఆర్‌ను టీయూడబ్ల్యూజే 143 నేతలు ఇండ్ల స్థలాలు, జర్నలిస్ట్ సమస్యలపై కలిశారు. వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని జర్నలిస్టులందరికీ వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించాలని కేటీఆర్ అధికారులను ఆదేశించారు. ఇక్కడ జర్నలిస్టులకు హౌసింగ్ సొసైటీ భూములు ఎక్కడ కేటాయించారో వాటి భూమి ధర చెల్లింపునకు ఖాతా నంబరు వెంటనే ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు. వరంగల్ జిల్లాలో రెండు జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీలు ఉండగా, అధికారులు గతంలోనే వాటికి భూములను కేటాయించారు. అయితే ఇందుకు సంబంధించి భూమి ధర చెల్లింపునకు ఖాతా నంబర్ ఇస్తే తాము డబ్బులు చెల్లిస్తామని మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే హౌసింగ్ సొసైటీల్లో లేని జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయమై టీయూడబ్ల్యూజే 143 నేతలు లెనిన్, కక్కెర్ల అనిల్ కుమార్ గౌడ్, తుమ్మ శ్రీధర్ రెడ్డి, మెండు రవీందర్, చిలుముల సుధాకర్, వెంకన్న, రాజేంద్రప్రసాద్ తదితరులు మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి రెండు హౌసింగ్ సొసైటీల్లోని సభ్యులు పోగా, మిగిలిన సభ్యుల జాబితాను రూపొందించాలని మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణకు కేటీఆర్ సూచించారు. జాబితా ఫైనల్ అయితే వారికి కూడా ఇళ్ల స్థలాల కోసం భూమి కేటాయించాలని మంత్రి కేటీఆర్ అక్కడే ఉన్న కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రితో భేటీ అయిన వారిలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘం ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## తెలంగాణ వర్శిటీ వీసీ రవీందర్ అరెస్ట్..

నిజామాబాద్, జూన్ 17 (మనం న్యూస్): లంచం తీసుకుంటూ పట్టుబడ్డ తెలంగాణ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ దాచేపల్లి రవీందర్ గుప్తాను కోర్టులో హాజరుపరిచారు అధికారులు. అంతకు ముందు గాంధీ ఆస్పత్రిలో ఆయనకు వైద్యపరీక్షలు చేశారు. ఏసీబీ సోదాలపై తాను స్పందించలేనన్నారు రవీందర్ గుప్తా. రవీందర్ గుప్తా హైదరాబాద్ తార్నాకలోని ఆయన ఇంట్లో రూ.50 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. నిజామాబాద్ జిల్లా భీమ్ గల్‌లో ప్రైవేట్ కాలేజీకి ఎగ్జామ్ సెంటర్ ఏర్పాటు కోసం రూ.50 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో ఆయన అడిగిన మొత్తాన్ని ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. యూనివర్శిటీలో వీసీ చాలా అక్రమాలకు, అవినీతికి పాల్పడుతున్నట్లు ఈసీ సభ్యులు ప్రభుత్వానికి కంప్లైంట్ చేయగా ఈ నెల 6, 13 తేదీల్లో ఏసీబీ, విజిలెన్స్ ఆఫీసర్లు సోదాలు చేసిన సంగతి తెలిసిందే. అయితే రవీందర్ గుప్తా ఏసీబీ ట్రాప్‌కు చిక్కడంతో ఆయన హయాంలో వర్శిటీలో జరిగిన గోల్ మాల్ వ్యవహారాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది. ఇదిలా ఉండగా తెలంగాణ వర్శిటీ వ్యవహారంలో నవీన్ మిట్టల్ తలదూర్చుతున్నా రని వీసీ రవీందర్ గుప్తా మొదటి నుంచి ఆరోపిస్తున్నారు. రవీందర్ గుప్తా ఏసీబీకి చిక్కిన కొద్దిగంటల వ్యవధిలో నవీన్ మిట్టల్‌ను ఉన్నత విద్యాశాఖ కమిషనర్ నుంచి ప్రభుత్వం బాధ్యతల నుంచి తప్పించడం గమనార్హం

**వర్శిటీలో విద్యార్థుల సంబురాలు**

వీసీ రవీందర్ గుప్తా ఏసీబీకి చిక్కడంతో తెలంగాణ వర్శిటీలో విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు.

## కావాలనే.. ఐటీ దాడులు

(మొదటిపేజీ తరువాయి)

ఎస్టేట్, డెవలపింగ్ తప్ప ఏ వ్యాపారాలు తనకు లేవన్నారు. బ్యాంక్ లాకర్లు తెరిచారన్నారు. తనపై మీడియాలో వచ్చేవి అబద్దాలని.. తాను కొన్న ఆస్తులపై వివరాలు తీసుకున్నారని తెలిపారు. ఏదో ఊహించుకుని ఐటీ అధికారులు వచ్చారు.. కానీ ఏమీ దొరకలేదన్నారు. ఐటీ అధికారులకు తమ సీఏ పూర్తి వివరాలు ఇచ్చారన్నారు. మంగళవారం రోజు రమ్మని నోటీసుల్లో తెలిపారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గత మూడు రోజులుగా నాపై కుట్ర పూరితంగానే ఐటీ జరుగుతున్నాయి. నాపై వచ్చిన ఆరోపణలు నిజం కాదు. ఐటీ సోదాలు జరిగిన మొదటి రోజే ఒక గంటన్నరలోనే పూర్తి అయ్యాయి. నాపై కక్ష్య సాధింపు చర్యలలో భాగంగా ఈ ఐటీ దాడులు. 1998 నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాను.. నాకు ఎలాంటి మైనింగ్ వ్యాపారాలు లేవు. ఐటీ అధికారులకు వారికి అనుకూలమైన సమాచారం రాకపోవడంతో నిరుత్సాహంతో వెనుతిరిగారు. విచారణలో భాగంగా ఎప్పుడు పిలుచినా వెళ్ళడానికి సిద్ధం. నాకోసం మూడు రోజులుగా ఉన్న కార్యకర్తలకు, నాయకులకు అందరికి ధన్యవాదాలు అని పైళ్ల శేఖర్ రెడ్డి తెలిపారు. కాగా.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ ఇంట్లో ఐటీ సోదాలు ముగిశాయి. గత మూడు రోజులుగా ఎమ్మెల్యే ఇంట్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డికి సంబంధించిన కంపెనీలు వాటికి సంబంధించిన ఆడిటర్లు వారి ఆర్థిక లావాదేవీలపై ఐటీ దృష్టి పెట్టింది. సోదాల్లో కీలక మైనా సమాచారాన్ని అధికారులు సేకరించారు. ఎమ్మెల్యేకు కంపెనీలు, వ్యాపార వ్యవహా రాలు, వారు చెల్లిస్తోన్న పన్నులుకు మధ్య భారీ వ్యత్యాసాన్ని ఐటీ అధికారులు గుర్తించినట్టు సమాచారం. పైళ్ల శేఖర్ భార్య వనితా రెడ్డికి చెందిన తీర్థా గ్రూప్ సంస్థ, వైష్ణవి వ్యాపార సంస్థలకు సంబంధించిన లావాదేవీలను కూడా ఐటీ శాఖ పరిశీలించినట్లు తెలుస్తోంది. తీర్థా గ్రూప్‌కు డైరెక్టర్‌గా ఉన్న వనితా రెడ్డి బంధువుల ఇళ్లలో కూడా సోదాలు జరిపి కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు ఎమ్మెల్యేలకు సంబంధించి హైదరాబాద్, బెంగళూరులో సాగించిన వెంచర్లు, విల్లాల అమ్మకాల్లో నగదు లావాదేవీలను గుర్తించినట్టు సమాచారం. ఇద్దరు ఎమ్మెల్యేలు వారి కుటుబ సభ్యుల పేర్లతో ఉన్న బ్యాంకు లాకర్లను ఐటీ అధికారులు గుర్తించారు. కీలక డాక్యుమెంట్లు, విలువైన ఆభరణాలను ఐటీ అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది.

## కాంగ్రెస్‌లోకి పొంగులేటి, జూపల్లి

### కాంగ్రెస్‌లో చేరడంపై స్పష్టత ఇచ్చిన నేతలు

### 30న కాంగ్రెస్ ఖమ్మం సభలో పార్టీకి పొంగులేటి

హైదరాబాద్, జూన్ 17 (మనం న్యూస్): మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరడం ఖాయమైంది. ఆయన ఏ రోజు కాంగ్రెస్‌లో చేరబోతున్నారనే దానిపై కూడా స్పష్టత వచ్చింది. ఈ నెలాఖరున అంటే జూన్ 30న పొంగులేటి కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. పొంగులేటితో పాటు జూపల్లి కృష్ణారావు తదితరులు కాంగ్రెస్ గూటికి చేరనున్నారు. ఈనెల 22న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పొంగులేటి, జూపల్లి, కూచూకుళ్ళ దామోదర రెడ్డి, పిడమర్తి రవి తదితరులు భేటీ కానున్నారు. భేటీ అనంతరం తెలంగాణలో వేర్వేరు బహిరంగ సభల్లో పలువురు నేతలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు. ఈనెల 30న ఖమ్మంలో భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ ఏర్పాట్లు చేస్తోంది. ఖమ్మం సభలో పొంగులేటి తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకోనుంది. ఈ సభకు రాహుల్ గాంధీ లేదా ప్రియాంక గాంధీ హాజరయ్యే అవకాశం ఉంది. పొంగులేటితో పాటు పాయం వేంకటేశ్వర్లు, కోరం కనకయ్య, పిడమర్తి రవి, తెల్లం వెంకట్రావు, బానోత్ విజయాబాయి, కోటా రాంబాబు, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, కొండూరి సుధాకర్, జారే ఆదినారాయణ, దొడ్డా నగేష్ యాదవ్ హస్తం పార్టీలో చేరనున్నారు. అలాగే మహబూబ్‌నగర్ బహిరంగ సభలో జూపల్లి తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకోనుంది. జూపల్లితో పాటు దామోదర్ రెడ్డి, మేఘా రెడ్డి, కుచ్చారెడ్డి, తదితరులు కాంగ్రెస్‌లో చేరనున్నారు.

# టీఎస్‌పీఎస్సీలో అర్హులను నియమించి.. పరీక్షలు జరపాలె

హైదరాబాద్, జూన్ 17 (మనం న్యూస్): టీఎస్‌పీఎస్సీ సభ్యుల నియామకంపై తెలంగాణ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి మొట్టికాయలు వేసిందని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చెప్పారు. వెంటనే టీఎస్‌పీఎస్సీ సభ్యులను తొలగించి.. అర్హులను వెంటనే నియమించి.. పరీక్షలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. 'ఎన్నికల ముందు సీఎం కేసీఆర్.. ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఇవ్వలేదు. చివరకు ఊరికో ఉద్యోగం కూడా ఇవ్వలేదు. ఇవాళ తెలంగాణలో ఉద్యోగాల కోసం, ఉపాధి కోసం దాదాపు 50 లక్షల మంది నిరుద్యోగులు సంవత్సరాల తరబడి రోడ్లపై తిరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం కనికరం లేదు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతోంది. టీఎస్‌పీఎస్సీ సభ్యుల నియామకం లోపభూయిష్టంగా ఉంది. చైర్మన్ నుంచి సభ్యుల వరకూ అందరూ ఓనమాలు రాని వాళ్లను నియమించారు. అర్హతలు లేని వాళ్లను నియమించారు. ఇదే విషయాన్ని శుక్రవారం తెలంగాణ హైకోర్టు చెప్పింది. క్వశ్చన్ పేపర్లను సంతలో అమ్మినట్లు అమ్మారు. జీరాక్స్ సెంటర్లలోనూ ప్రశ్నాపత్రాలు దొరుకుతున్నాయి. లక్షలాది మంది జీవితాలతో చెలగాటమాడారు. ప్రభుత్వంలో ఉండే పెద్దలను కాపాడేందుకు విచారణకు సంబంధించిన పూర్తి వివరాలను బయటపెట్టడం లేదు. అందుకే ప్రశ్నాపత్రాల లీకేజీపై కాంగ్రెస్ పోరాడుతోంది. ఈడీ కేసు కాంగ్రెస్ పార్టీ నమోదు చేయించింది. సీబీఐ కోసం కూడా హైకోర్టులో కొట్లాడుతున్నాం'' అని రేవంత్ రెడ్డి మాట్లాడారు.

**అర్హులను నియమించాలె**

వెంటనే పరీక్షలను వాయిదా వేసి, టీఎస్‌పీఎస్సీ సభ్యులను తొలగించి.. అర్హులైన వారిని కొత్తగా పారదర్శకంగా నియమించాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇదే అంశంపై పార్లమెంటులోనూ తాము కొట్లాడుతామన్నారు. ''పేపర్ లీకేజీకి మంత్రి కేటీఆరే కారణం. కేటీఆర్ ధన దాహం, స్వార్థమే ఈ రోజు ప్రశ్నాపత్రాల లీకేజీ. దీనికి కేటీఆర్ బాధ్యత వహించాలి. తక్షణమే ఆయన్ను మంత్రి పదవిని నుంచి భర్తరఫ్ చేయాలి'' అని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

**బెల్లంపల్లి ఎమ్మెల్యేపై ఆగ్రహం**

బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దుర్గం చిన్నయ్యపై లైంగిక ఆరోపణలు వస్తుంటే సీఎం కేసీఆర్ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ''బెల్లంపల్లి ఎమ్మెల్యే గురించి మాట్లాడేందుకు నాకే సిగ్గవుతోంది. మరీ ఆయన్ను పక్కన కూర్చోబెట్టుకున్న కేసీఆర్‌కు సిగ్గు అవుతుందా..? లేదా అనేది నాకైతే అర్థమైతలేదు. రాష్ట్రంలో, దేశంలో గత కొన్ని రోజులుగా బెల్లంపల్లి ఎమ్మెల్యేపై ఆరోపణలు వస్తున్న విషయం ప్రజలందరికీ తెలిసింది. కానీ.. కేసీఆర్ దీనిపై ఎందుకు స్పందించడం లేదు. బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్బిద్ధి చిన్నయ్యనో..లేక దుర్గం చిన్నయ్యనో నాకు తెల్వదు'' అని వ్యాఖ్యానించారు రేవంత్ రెడ్డి.

**ఎమ్మెల్యేలపై ఆరోపణలు**

రాష్ట్రంలో దండుపాళ్యం (బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు) ముఠా ఎక్కడికక్కడ దోచుకుంటోంది. ఇసుక, ల్యాండ్, మైనింగ్, లిక్కర్ వ్యాపారంలోనూ బరితెగించింది. చివరకు రేప్ కేసుల్లో ఎక్కువగా బీఆర్ఎస్ వాళ్లే ఉంటున్నారు. మాట మాట్లాడితే కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్, అల్లుడు మంత్రి హరీష్ రావు దేశానికి తెలంగాణ రోల్ మోడల్ అంటున్నారు. రేప్ కేసుల్లో బీఆర్ఎస్ నేతలు రోడ్ మోడలా..? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.



**30శాతం కమీషన్ ప్రభుత్వం**

మొన్నటి వరకూ కర్నాటకలో అధికారంలో ఉన్న బీజేపీకి, తెలంగాణలో ఉన్న బీఆర్ఎస్ సర్కార్‌కు పెద్ద తేడా లేదన్నారు రేవంత్ రెడ్డి. ఇక్కడ బీఆర్ఎస్ ప్రభుత్వం 30 శాతం కమీషన్ తీసుకుంటే.. అక్కడ (కర్నాటక) బీజేపీ ప్రభుత్వం 40 శాతం కమీషన్ తీసుకుందని ఆరోపించారు. అందుకే ఎన్నికల్లో బీజేపీని ప్రజలు ఘోరంగా ఓడించారని చెప్పారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌ను ఓడించాలని, కాంగ్రెస్ నాయకుల్లో విబేధాలు సృష్టించి.. చీలికలు తీసుకువచ్చేందుకు సీఎం కేసీఆర్ కుట్రలు పన్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. వందల కోట్లు ఖర్చుపెట్టి కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని కుట్ర చేశారని చెప్పారు. ఎన్నికల్లో జేడీఎస్‌ను గెలిపించి.. ఆ తర్వాత హంగ్ అసెంబ్లీ ఏర్పడేలా చేసి, బీజేపీకి మద్దతు ఇచ్చేలా చేయాలనుకున్నారని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# బీడి కార్మికులను మోసం చేస్తున్న టేకేదార్లు

- పిఎఫ్ నెంబర్ కోసం అక్రమంగా రూ. 7 వేలు వసూలు
- బీడి కార్మికుల పొట్ట గొడుతున్న టేకేదార్లు
- మహిళా బీడి కార్మికులతో అసభ్య ప్రవర్తన
- టేకేదార్ల లైసెన్స్‌లు రద్దు చేయాలి
- సిఐటియు తెలంగాణ బీడి అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్





మిరుదొడ్డి, జూన్ 17 మనం న్యూస్ః బీడి కార్మికులకు బలవంతంగా సుమారు రూ.300ల చిప్స్ ప్యాకెట్లు అందిస్తూ కార్మికులను మోసం చేయడం సరికాదని సిఐటియు తెలంగాణ బీడి అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ అన్నారు. శనివారం మిరుదొడ్డి మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలోని దేశాయ్ టేకేదారు బ్రాంచ్ సత్యనారాయణ కార్ఖానాను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిరుదొడ్డి మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లోని టేకేదార్లు కొత్తగా పిఎఫ్ నెంబర్ వస్తే ఒక్కో పిఎఫ్ నెంబర్‌కు రూ.7 వేలు అక్రమంగా వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. బీడి కార్మికులకు వారికి చిప్స్ ప్యాకెట్లు అవసరం లేదని వ్యతిరేకించిన కార్మికులకు ఆకు తంబాకు బంద్ చేసి కార్మికులను టేకేదార్లు బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. చిప్స్ ప్యాకెట్ల వలన చిన్న పిల్లలకు అనారోగ్య సమస్యలు వస్తూ ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు. దేశాయ్ కంపెనీ సరఫరా చేస్తున్న చిప్స్ ప్యాకెట్లను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. బీడి కార్మికురాలు నాన్ పిఎఫ్‌గా ఉండి బీడీలు చేస్తే కంపెనీ యాజమాన్యం వెంటనే పిఎఫ్ నెంబర్ ఇవ్వాలంటే పిఎఫ్ నెంబర్ల కోసం గ్రామీణ స్థాయిలోని టేకేదార్లు అక్రమంగా రూ. 7 వేలు వసూలు చేస్తున్నారని బీడి కార్మికులు వాపోతున్నారు. కార్మికులకు జరుగుతున్న నష్టాలపై టేకేదార్లను ప్రశ్నిస్తే రాజీనామా చేసుకో, లేదంటే మా బ్రాంచిలో అవసరం లేదని కార్మికులతో ఇష్టారీతిన మాట్లాడుతూ మహిళా కార్మికులపై బెదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రతి నెల కంపెనీ సెంటర్ పరిధిలో అవుతున్న చాట్ బీడి కంటే నాలుగు రెట్లు అదనంగా బీడి కార్మికుల నుండి బీడీలు సేకరిస్తూ కార్మికులను మోసం చేస్తున్నారన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఇలాంటి టేకేదార్లపై కంపెనీ యాజమాన్యం వెంటనే కఠిన చర్యలు తీసుకొని లైసెన్స్‌లు రద్దు చేయాలన్నారు. కార్ఖానాను నడిపించే టేకేదార్లు ఎవరి పేరున లైసెన్స్ ఉంటే వారు మాత్రమే నడపాలన్నారు. ఇదే విధంగా కొనసాగిస్తే, చిప్స్ ప్యాకెట్లు కార్మికులకు అందిస్తే కార్మికులతో కలిసి దేశాయ్ సెంటర్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఇట్టి విషయంపై లేబర్ అధికారుల దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మద్దెల అంజయ్య, కొండాపూర్ గ్రామ బీడి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో తొలగింపులు సవరణ



కొమురవెల్లి, జూన్ 17 మనం న్యూస్ః మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ అధ్యక్షతన సమావేశానికి మండలంలోని ఆయా పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొని రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు 98 జనగామ శానసభ నియోజకవర్గం కొమురవెల్లి మండలంలోని అన్ని గ్రామాల పోలింగ్ స్టేషన్ ఓటర్ జాబితాలో తొలగింపులు, పేర్ల సవరణలు పరిశీలించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్, బీజేపి, సిపిఐ, సిపియం, టిడిపి తదితర పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి పెళ్లికి అండగా లక్ష రూపాయల సాయం



తొగుట, జూన్ 17 మనం న్యూస్ః నిరుపేద యువతి పెళ్లికి అండగా గోవర్ధనగిరి గ్రామానికి చెందిన హిరుకోటి బాలయ్య రూ. లక్ష రూపాయల సాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు. మండలంలోని గోవర్ధనగిరికి చెందిన హిరుకోటి బాలయ్య గత 40 సంవత్సరాల కింద హైదరాబాద్‌కు వలస వెళ్లి పుట్టిన ఊరి మీద మమకారంతో నిరుపేద యువతి పెళ్లికి రూ.1 లక్ష ఆర్థిక సాయం అందించారు. వ్యాపార నిమిత్తం అక్కడికి వెళ్లి జీవిస్తున్నా పుట్టిన ఊరుపై మమకారం తగ్గకుండా గ్రామంలోని నిరుపేదలకు సాయం చేయాలన్న సేవా నిరతి కలిగిన బాలయ్యను గ్రామస్తులు అభినందిస్తూ కార్యక్రమం అనంతరం గోవర్ధనగిరి గ్రామ యువకులు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోయేటి ఎల్లం, నంట స్వామిరెడ్డి, మండల కనకయ్య, పరమేశ్వర్‌రెడ్డి, గుల్ల రాజు, గడ్డం రాఘవులు, పరమేశ్వర్, మండల కుమార్ రాజు, పరమేశ్వర్, భాషమియా, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం



నంగునూరు, జూన్ 17 మనం న్యూస్ః మండల కేంద్రమైన నంగునూరులో శనివారం ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ఎంపిటిసి కోల సునీత మహేందర్ గౌడ్, ఎంపిటిసిల ఫోరం మాజీ అధ్యక్షులు జయపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు మండల కేంద్రమైన నంగునూరులో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభించడం జరిగిందని, ఈ శిక్షణ కేంద్రాన్ని ప్రతి ఒక్క మహిళ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కుట్టు శిక్షణ కాలంలో ప్రతి ఒక్క మహిళకు రూ.80లు, మెస్ భోజన సదుపాయం కూడా కల్పించడం జరిగిందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు శిక్షణ అనంతరం సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కుట్టు శిక్షణ 40 రోజులు ఉంటుందని, ఈ 40 రోజులు మహిళలు శ్రద్ధతో శిక్షణ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ కోల రమేష్ గౌడ్, వార్డు సభ్యులు దేవులపల్లి శోభ కనకయ్య, ఆంజనేయులు, సిసిల మల్లేశంతోపాటు మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయ పాలకమండలి సమావేశం

- పలు అంశాలపై తీర్మానాలు




కొమురవెల్లి, జూన్ 17 మనం న్యూస్ః మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో పలు అంశాలపై తీర్మానం చేశారు. శనివారం మల్లికార్జున స్వామి ఆలయంలో పాలకమండలి కార్యాలయంలో ఆలయ అధికారి బాలాజీ, ఆలయ ఛైర్మన్ గీస బిక్షపతి పాలక మండలి సభ్యులు కలిసి పలు అంశాలపై తీర్మానం చేశారు. దేవాలయ ప్రాంగణంలో కొబ్బరికాయలు విక్రయించుకునే లైసెన్స్ హక్కు వేలం రద్దు చేయడానికై, స్వామి వారికి అమ్మవార్లకు ఓడిబియ్యం పోసి టికెట్ రూ. 30 నుండి రూ. 50లు పెంచుటకై, అభిషేకం లడ్డు 400 గ్రాముల ప్రసాదం రూ. 100లు పెంచుటకై, నూతనంగా నిర్మాణం చేపట్టిన పలు కార్యక్రమాల్లో భక్తుల సౌకర్యార్థం క్యూ కాంప్లెక్స్, ఆర్చ్ గేట్ పక్కన ఉన్న ధర్మశాలలు శిథిలావస్థకు చేరుకోగా నూతనంగా నిర్మించాలని, ఆంజనేయ స్వామి గుడి వద్ద కొబ్బరికాయలు విక్రయించేలా రేకుల షెడ్డు నిర్మాణానికి, ప్రసాదం తయారు చేసే గేటు ముందు సిసి రోడ్డు, ఫ్లోరింగ్ కోసం పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు మరుపల్లి శ్రీనివాస్ గౌడ్, రఘువీరారెడ్డి, తిరుపతి, కనకరాజ్, మల్లేశం, మహేష్, ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ గిరిజన దినోత్సవం



హాలియా, జూన్ 17(మనం న్యూస్) : అనుముల మండలం, వీర్లగడ్డ తండాలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అధికారులు నిర్వ హించిన తెలంగాణ గిరిజన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగానల్ల గొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి హాజరైనారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నేతలు,గిరిజనులు, అధికారులతో కలిసి తెలంగాణ రాష్ట్ర గిరిజన దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. సేవాలాల్ గారి చిత్ర పటం వద్ద గిరిజన సంప్రదాయాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం దివ్యాంగుడికి ట్రై సైకల్ ను అందజేశారు. ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలు, కార్యక్రమాలతో నేడు గిరిజనులు ఆత్మగౌరవంతో, భవిష్యత్ మీద భరోసాతో ఉన్నారని అన్నారు. ప్రత్యేక రాష్ట్రంలో గిరిజనుల సంక్షేమంతో పాటు వారి అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తూ వారి సమగ్ర వికాసానికి కార్యచరణను అమలు చేస్తుందని, గుర్తు చేశారు. తెలంగాణలో 500 జనాభా దాటిన 2471 తండాలు, గూడెంలోను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ గారిదే అని, అదేవిధంగా గిరిజన గ్రామ పంచాయతీల కోసం ఒక్కో భవనానికి 20 లక్షల రూపాయల చొప్పున 600 కోట్ల రూపాయలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, రాష్ట్రంలో 12 ఎస్టి నియోజకవర్గాల్లో ప్రత్యేకంగా ఆత్మగౌరభవనాలను ఏర్పాటు చేస్తుందని, ఆయన తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా ఆదివాసి, గిరిజనుల పండగలను నిర్వహిస్తుందని అన్నారు. విద్యారంగంలో 10 ఏళ్లలో 70 ఎస్టి గురుకులాలు, 88 రెసిడెన్షియల్ కళాశాలలు, 22 ఎస్టి డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసిన ఘనత గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గారిదేనని అన్నారు. అదేవిధంగా మూడు రైతులకు పోడు భూముల పట్టాలతో పాటు రైతుబంధు కూడా వర్తింపజేసేల రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో.....స్థానిక యం.పి.పి సుమతి పురుషోత్తం, స్థానిక సర్పంచ్ సంధ్య రాము నాయక్,మాజీ మార్కెట్ చైర్మన్ బాబురావు నాయక్,మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు వద్ది రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కొరివేని గూడెం సర్పంచ్ వెంకట్ రెడ్డి,ఉప సర్పంచ్ మనాది శేఖర్ యాదవ్,గ్రామ బి.ఆర్.యస్ నాయకులు మనాది పురుషోత్తం యాదవ్,పసుల ప్రసాద్ యాదవ్, ముస్లిం మైనార్టీ నాయకులు అంజాద్ ఖాన్,మగ్బూల్,మైనార్టీ మండల ఉపాధ్యక్షుడు అస్గార్,గ్రామ పెద్దలు చంద్ర మౌళి నాయక్,హజ్రి నాయక్, దశరథ నాయక్,భాస్కర్ రావు, పుల్లారెడ్డి, మరియు అధికారులు, గ్రామ గిరిజన మహిళలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## జేపి తండాలో రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు



నంగునూరు, జూన్ 17 మనం న్యూస్ః నంగునూరు మండల పరిధిలోని జేపి తండాలో శనివారం తెలంగాన రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాన్ని సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గిరిజన దినోత్సవం సందర్భంగా శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పిటిసి తడిసిన ఉమా వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల కోసం ఎన్నో అభివృద్ధి పథకా లను ప్రవేశపెట్టిందన్నారు. ఈ సందర్భంగా బంజారా ఆటలు పాటలు, కోలాటాలతో సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం తండాలో వివిధ ఉన్నత పదవుల్లో ఉన్న గిరిజనులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భుక్య బిక్షపతి నాయక్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాలు





దౌల్తాబాద్, జూన్ 17 మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ గిరిజనోత్సవంలో భాగంగా దౌల్తాబాద్ మండలంలోని లింగాయపల్లి తాండ గ్రామంలో ఎంపిఓ గఫూర్, ప్రత్యూష, గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ లంబాడి దేవి ఆధ్వర్యంలో గిరిజన ఉత్సవాలు నిర్వహించారు. సేవాలాల్ మహరాజ్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దశాబ్ధి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గిరిజనులకు ప్రత్యేకంగా గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిందన్ని, వివిధ రకాల సక్షేమ పథకాలు అందించామన్నారు. మహిళలు బంజారా ఆటలతో గ్రామంలో పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఏపిజివిబి మైక్రో ఏటియం ద్వారా పాస్‌బుక్‌ల ప్రింటింగ్



దౌల్తాబాద్, జూన్ 17 మనం న్యూస్ః దేశంలోనే మొట్ట మొదటిసారిగా ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులో ఇదివరకు ఎప్పుడూ లేని విధంగా మైక్రో ఏటియం ద్వారా సిద్ధిపేట రీజి యన్ దౌల్తాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో దౌల్తాబాద్‌లో ఏపిజివిబి బ్యాంకుమిత్ర అపర్ణ వద్ద బ్యాంక్ పాస్‌బుక్ ప్రింటింగ్ సేవలు ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ గ్రామంలో బ్యాంకు సేవలు లభిస్తున్నాయని, అటల్ పింఛన్ యోజన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి, ప్రధాన మంత్రి జీవన్ సురక్ష స్కీమ్స్ వంటి వాటికి బ్యాంకు మిత్ర వద్ద సేవలు అందించబడుతాయన్నారు. అలాగే పాస్‌బుక్ ప్రింట్ తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదగిరి, ఆది బాలకృష్ణ, సంతోష్, బ్రాంచ్ మేనేజర్ అనిల్, ఫీల్డ్ ఆఫీసర్ అజయ్, అకౌంటెంట్ రష్మీ, భవాని, డిస్ట్రిక్ హెడ్ శంకర్, ఛానల్ మేనేజర్ వెంకటేష్, బ్యాంక్ మిత్ర వనం అపర్ణ, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వికలాంగులకు బస్‌పాస్‌లు పంపిణీ

- హాజరైన ఎమ్మెల్యే రేగా కాంతారావు



మణుగూరు, జూన్ 17 (మనం న్యూస్) : మణుగూరు మండలంలో వివిధ ప్రాంతాలకు చెందిన 300 మంది నిరుపేద వికలాంగులకు -బస్ పాస్ ల రెన్యూవల్ కార్యక్రమం శనివారం సురక్షా బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు చేతుల మీదిగా వికలాంగులకు నూతన బస్ పాసులు అందజేయడం జరిగింది. 300 మంది వికలాంగులకు బస్ పాస్ రెన్యూవల్ కోసం అయ్యే ఖర్చు అంతా మేముసైతం మిత్రమండలి ట్రస్ట్ నుండి భరించింది. భవిష్యత్ లో వికలాంగుల సంక్షేమం కోసం మరిన్నీ సేవా కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, వికలాంగుల సేవ కోసం ముందుకు వచ్చిన మేముసైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ సేవలను ఎంఎల్ఏ రేగా కాంతారావు అభినందించారు. సమాజం అంతా వికలాంగులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా రేగా అభిప్రాయపడ్డారు. వికలాంగుల కష్టాలు గమనించి తెలంగాణ ప్రభుత్వం వారికి ఇచ్చే నెలవారి పెన్షన్ ను -3116 నుండి 4116 రుపాయలకు పెంచుతూ ఇటీవల ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకున్న నిర్ణయాన్ని ఈ సందర్భంగా రేగా ప్రస్తావన చేశారు. ప్రభుత్వ పరంగా వ్యక్తిగతంగా తాను కూడా వికలాంగుల సంక్షేమం కోసం అండగా ఉంటానని ఈ సందర్భంగా రేగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మణుగూర్ జడ్పిటిసి పోశం నర్సింహరావు, పిఏసిఎస్ ఛైర్మన్ కుర్రి నాగేశ్వర్ రావు , బి ఆర్ ఎస్ నేతలు అడపా అప్పారావు , మేముసైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మార్తి శ్రీనివాస్, రంగా శ్రీనివాస్, చిందుకూరి ఏడుకోండలు, మంగి మల్లికార్జున్, మేకల గోపి, రాబిన్ కుమార్, మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ తేజవత్ స్వామి, సిబ్బంది పివి రెడ్డి, ఏ కృష్ణ యాదవ్ , ఉపేందర్ పాల్గొన్నారు

# గిరిజనుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రాధాన్యత

- వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి



శాయంపేట, జూన్ 17, మనం న్యూస్ : గిరిజనుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారని, తండాలకు పంచాయతీల హెూతో గిరిజనులకు పాలనాధికారం కల్పించిన ఘనత కేసి ఆర్ దే అని వరంగల్ జెడ్పి చైర్ పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. శాయంపేట మండలంలోని సూర్య నాయక్ తండ గ్రామంలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకొని గిరిజన దినోత్సవ కార్యక్రమంలో గండ్ర జ్యోతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలోని గిరిజన మహిళలు తమ సాంప్రదాయ నత్యాలతో గండ్ర జ్యోతి కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండాలకు గ్రామపంచాయతీ హెూ కల్పించి గిరిజనుల చిరకాల వాంఛను నెరవేర్చారని, దీనివల్ల తండాలను గిరిజనులే సర్పంచులు, వార్డు మెంబర్లుగా ఎన్నికై పాలించుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ స్వ రాష్ట్రం రాక ముందు అభివద్ధికి ఆమడ దూరంలో ఉన్న తండాలను ముఖ్యమంత్రి గుర్తించి తండాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని దేశంలోనే మరి ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. అదేవిధంగా శాయంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న న్యూట్రిషన్ కిట్లను 29 మంది గర్భిణీ స్త్రీలకు అందజేశారు.



కార్యక్రమం అనంతరం సంతు సేవాలాల్ చిత్రపటానికి కొబ్బరికాయ కొట్టి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, ఎంపీడీవో కష్ణమూర్తి, వైస్ ఎంపీపీ రాంశెట్టి,లతా లక్ష్మారెడ్డి, సర్పంచ్ భూక్యా రమేష్ పంచాయతీ కార్యదర్శి తిరుపతమ్మ, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ఆలయంలో హైకోర్టు జడ్జి ప్రత్యేక పూజలు



కాళేశ్వరం, జూన్ 17, మనం న్యూస్: దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన కాళేశ్వర, ముక్తేశ్వర దేవాలయంలో శనివారం నాడు హైకోర్టు జడ్జి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం దైవదర్శనానికి వచ్చిన హైకోర్టు జడ్జి తుకారాం, కుటుంబ సభ్యులకు దేవస్థానం ముఖ్య అర్చకులు నగేష్ శర్మ, ఆలయ ధర్మకర్త అడప సమ్మయ్య మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలోని శివలింగం, యమ లింగానికి జడ్జి తుకారాం ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పార్వతి అమ్మవారి ఆలయంలో ఆలయ అర్చకులు స్వామి వారి శేష వస్త్రాలు, ప్రసాదం అందించి శాలువాతో సన్మానించారు.

## ఉపాధి పనులపై ప్రజా వేదిక

శాయంపేట, మనం న్యూస్, జూన్ 17 : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో చేపట్టిన పనులపై నిర్వహించిన 14వ విడత సామాజిక తనిఖీపై ఈనెల 19న ప్రజా వేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి తెలిపారు. శనివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. శాయంపేట మండలంలోని 24 గ్రామాలలో ఫిబ్రవరి 1 నుండి మార్చ్ 31 వరకు జాతీయ గ్రామీణ ఉపాధి పనుల పై సామాజిక తనిఖీ బందాలు జూన్ 9 నుండి 18 వరకు ఆయా గ్రామాలలో తనిఖీలు నిర్వహించాయి. ఈ సందర్భంగా మండల స్థాయి ప్రజావేదికను ఈనెల 19న స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రజా వేదికకు గౌరవ సర్పంచులు మండల ప్రాదేశిక సభ్యులు, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## వరంగల్‌కి విచ్చేసిన మంత్రి కేటిఆర్



వరంగల్, జూన్ 17, మనం న్యూస్ : పలు అభివద్ధి పనులకు ఓరుగల్లు తూర్పుకు విచ్చేసిన మంత్రి కేటీఆర్ కి స్వాగతం పలికిన ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్.

## పలు అభివద్ధి పనుల శంకుస్థాపనకు ప్రారంభోత్సవం

- మంత్రి కల్వకుంట్ల తారక రామారావు



వరంగల్, జూన్ 17, మనం న్యూస్ : వరంగల్ జిల్లా లో పలు అభివద్ధి పనుల శంకుస్థాపన ప్రారంభోత్సవానికి విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు ఐటి పురపాలక శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు కి బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. వారి వెంట ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, టిఎస్ఆర్టిసి చైర్మన్ మెట్టు శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ – మసూద్, మాజీ మేయర్ గుండా ప్రకాష్, తోట హరీష్, బాసాని శ్రీనివాస్ తో పాటు తదితరులు స్వాగత పలికారు.

## కేటీఆర్‌కి ఎమ్మెల్యే నరేందర్ మీద ఫిర్యాదు చేసిన రాజనాల శ్రీహరి

శాయంపేట, జూన్ 17, మనం న్యూస్ : శనివారం శాయంపేట చింతలపల్లి ఎలిప్యాడ్ ప్రాంగణంలో గౌరవ ఐటి మున్సిపల్ శాఖ మాత్యులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు కేటీఆర్‌కి రాజనాల శ్రీహరి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం బస్సులో కేటీఆర్ తో కలిసి ప్రయాణిస్తున్న సమయంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ మీద కేటీఆర్‌కి ఫిర్యాదు చేసినారు. ఈ పర్యటన సందర్భంగా రాజనాల శ్రీహరి, వద్దిరాజు రవిచంద్ర, గుండు సుధారాణి, రిజ్వానా షమీం మసూద్ లు ఏర్పాటున ఫ్లెక్సీలను ఎమ్మెల్యే నరేందర్ తన అనుచరులతో అర్ధరాత్రి సమయంలో చింపించి నట్టు మాకు సమాచారం ఉంది అని మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, శాసన మండలి వైస్ చైర్మన్ ఎమ్మెల్సీ బండా ప్రకాష్, ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ భాస్కర్, వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఆరూరి రమేష్, ఎంపీ పసునూరి దయాకర్ రావు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్ల ధర్మారెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి, సమక్షంలో కేటీఆర్‌కి ఎమ్మెల్యే నరేందర్ మీద ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదుకు వారు సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

## గిరిజనుల అభ్యున్నతికిప్రాధాన్యం

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



పర్వతగిరి, జూన్ 17, మనం న్యూస్: గిరిజనుల స్వయం పాలన కోసమే తండాలను పంచాయతీలుగా చేశామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ప్రభుత్వ సంకల్పంతో గ్రామాల స్వరూపమే మారిందన్నారు. మండలంలోని మల్య తండా గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన తెలంగాణ గిరిజన ఉత్సవంలో బిఆర్ ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తో కలిసి మంత్రి ఆకస్మికంగా పాల్గొని సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్లు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

- ఆదర్శంగా నిలుస్తున్న వైశ్య సంఘం నేతలు
- చనిపోయిన మాత, పితల పేరుతో ఈ కార్యక్రమం

స్టేషన్ఘన్పూర్, జూన్ 17, మనం న్యూస్: స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో శివుని పెళ్లి ఘనపూర్ వైశ్య సంఘం ఆధ్వర్యంలో చనిపోయిన తల్లిదండ్రుల ఆత్మ శాంతి కోసం ప్రతి నెల అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అయితే ఈ అన్నదాన కార్యక్రమానికి పట్టణ కేంద్రానికి వివిధ గ్రామాల నుండి వస్తున్నటువంటి ప్రజలు స్వీకరించి వారి మన్ననలు పొందుతున్నారు. చనిపోయిన వారి తల్లిదం డ్రులకు ఆత్మ శాంతి కలగాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని నలుగురికి అన్నదానం చేస్తే అంతకంటే పుణ్యము లేదన్నారు. ఈ సందర్భంగా పార్శి కష్ణారావు మాట్లాడుతూ మేము చేసే కార్యక్రమం చనిపోయిన మా తలిదండ్రులకు ఆత్మశాంతి కలగాలనే ఉద్దేశంతోటే శివునిపల్లి ఘన్పూర్ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా ప్రతి నెల చాలామంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనం చేసి వెళుతుంటే సంతోషంగా ఉందని ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా స్థానిక గెస్ట్ హౌస్ లోనే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పట్టణ ప్రజలు వివిధ వ్యాపారస్తులు కూడా భోజనా కార్యక్రమంలో పాల్గొని సంతప్తిగా భోజనం చేసి వెళుతున్నారని మాకు ఇంత కంటే వేరే సంతోషం లేదని వారన్నారు. అయితే ఈ కార్యక్రమంలో



ఎంతోమంది మాకు సహాయం అందిస్తున్నారని వీరి పేర్లను చెప్పడానికి కూడా మేము ముందుకు రావడం లేదని మా తల్లిదండ్రులకు మేము అన్నదానం చేయడం మరింత గొప్పదనమే కావున పేర్లతో ఎటువంటి ఇబ్బందులు పడకుండా అందరము కలిసికట్టుగా శివుని పెళ్లి, ఘనపూర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులము పని చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివుని పెళ్లి, ఘన్‌పూర్ ఆర్యవైశ్య సంఘ నాయకులు ప్రముఖులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనలోనే తండాల అభివృద్ధి

- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



నర్మెట్ట, జూన్ 17, మనం న్యూస్ : ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే తండాలు అభివద్ధి చెంది గిరిజనులకు సరైన గుర్తింపు లభించిందని 10% రిజర్వేషన్ల కల్పనతో అన్ని రంగాల్లో గిరిజనులు ముందడుగు వేస్తున్నారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్దాలలో భాగంగా మండలంలోని మాన్సింగ్ తండా, డిసి తండాలలో శనివారం గిరిజన ఉత్సవాలలో పాల్గొన్న ఆయన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తండాలను పంచాయతీలుగా ప్రకటించడంతో అన్ని రంగాల్లో అభివద్ధి చోటుచేసుకుందని తెలిపారు. 10 శాతం రిజర్వేషన్లతో 400 మంది విద్యార్థులకు వైద్య విద్యలో చోటు దొగ్గడంతో పాటు 131 వైన్ షాపులు పొందిన గిరిజనులు ఆర్థికంగా అభివద్ధి చెందుతున్నారని తెలిపారు ప్రతి తండాలో ఇండ్లు లేని గిరిజనులకు ప్రభుత్వం మూడు లక్షల ఆర్థిక సహాయం అందజేస్తుందని పలు సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ను మూడోసారి ఓటు వేసి గెలిపించి ముఖ్యమంత్రిని చేయాలని కారు గుర్తుకే ఓటు వేసి కేసిఆర్ ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. అనంతరం డిసి తండాలో సేవాలాల్ మహారాజ్ కి పూజలు నిర్వహించారు. సూర్య బండ తండా, లోక్య తండ, ఇసుక బాయి తండాలలో సర్పంచుల ఆధ్వర్యంలో పంచాయతీ భవన నిర్మాణాలకు భూమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులతో కలిసి అధికారులు ఆడి పాడారు కార్యక్రమంలో సర్పంచ్ లు పావని జయరాం శ్రీను, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రామిని శివరాజ్ గుప్తా, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జడ్పిటిసి శ్రీనివాస్ ,జడ్పీ కో ఆప్షన్ ఎండి గౌస్, ఎంపీటీసీ చైతన్య, ఎబినేజర్ ఎంపీడీవో, ఎండికాజా మొయిద్దీన్, తాసిల్దార్ పార్నంది శ్రీనివాస్, డీఈవో ,నియోజకవర్గ ప్రత్యేక అధికారి వినోద్ కుమార్, మండల ప్రత్యేక అధికారి దామోదర్ రావు, డిఎం సంధ్యారాణి, డిఎస్ఓ రోజా, ఉద్యానవనం లత, ఏవో సంతోషి, ఎంపీఓ అరవింద్, ఏపీఎం నాగేశ్వరరావు, ఏపీఓ రమాదేవి, పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతకింది సురేష్, ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, రాజలింగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మన రాష్ట్రంలో పండే తెల్ల బంగారం పత్తి అతి నాణ్యతమైనది

- రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారకరామారావు.


వరంగల్, జూన్ 17, మనం న్యూస్ : వరంగల్ కి పూర్వ వైభవం తెచ్చేందుకే కాకతీయల పేరుతో మెగా టెక్స్ టైల్ పార్క్ ను ఏర్పాటు చేసామని మంత్రి కేటిఆర్ అన్నారు. భారత దేశంలో అతి పెద్ద టెక్స్ టైల్ పార్క్ మన రాష్ట్రం లోనే ఉంది మెగా టెక్స్ టైల్ పార్క్ కోసం భూములు ఇచ్చిన రైతులకు పేరు పేరు నా నా కతజ్ఞతలు తెలియచేస్తున్నానని చెప్పారు. వారికి ఆగస్టు 15 లోపు లే అవుట్ పూర్తి చేసి పట్టాలు ఇవ్వాలన్నారు. ఫామ్ టు ఫ్యాషన్ అనే లక్ష్యం తో సమగ్రం గా ఇక్కడే వస్త్రాలు తయారు కావాలన్న సంకల్పంతో టెక్స్ టైల్ పార్క్‌కి శ్రీకారం చుట్టాం అని చెపారు. యంగ్ వన్ కంపెనీ ద్వారా 21000 మందికి ఉపాధి దొరకుతుందని, 99 శాతం స్థానికులకే ఉద్యోగాలు కల్పిస్తాం అందులో 80 శాతం మహిళలకే ప్రాధాన్యత ఉంటుందని, వారి పిల్లల కోసం కూడా డే కేర్ ఏర్పాటు తో పాటు అంతర్జాతీయ ప్రమాణాలతో ఇక్కడ వస్త్రాలు తయారు కానున్నాయని తెలిపారు. ఇక్కడ తయారు చేసే దుస్తులు ప్రపంచ దేశాలకు ఎగుమతి అవ్వనున్నాయి పరిశ్రమల స్థాపన కు తెలంగాణ లో అనుకూల వాతావరణం ఉంటుందని, వ్యవసాయం, టెక్స్ టైల్ రంగం తో మన రాష్ట్రం లో జీవనోపాధి అవకాశాలు మెరుగు పడ్డాయి కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్‌తో టెక్స్ టైల్ రంగంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయి అని అన్నారు. యంగ్ వన్‌తో 21000 కీ టేక్స్ కంపెనీ తో 12000 గణేష్ కంపెనీ తో 1000 మందికి ప్రత్యక్షం గా, 60,000 మందికి పరోక్షంగా ఉపాధి దొరకనుంది ముమ్మందు మరిన్ని కంపెనీ లు మన రాష్ట్రనికి రానున్నాయని, తెల్ల బంగారం పండించే రైతులకి మంచి లాభాలు వచ్చేలా టెక్స్ టైల్ రంగాన్ని బలోపేతం చేస్తామని మంత్రి కేటిఆర్ తెలిపారు.

# గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూది పాల బుచ్చిరెడ్డి

శాయంపేట, జూన్ 17, మనం న్యూస్ : భూపాలపల్లి నియోజకవర్గంలో రాబోయే అసెంబ్లీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శనివారం శాయంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ అనుబంధ సంఘం ఐఎన్‌టియుసి మండల కమిటీని ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ. టిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతప్తితో ఉన్నారని ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేస్తే రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. అనంతరం నూతన ఐఎన్‌టియుసి మండల కమిటీని ప్రకటించడం జరిగినది. ఐఎన్‌టియుసి మండల అధ్యక్షులుగా మారపల్లి రాజేందర్, ఉపాధ్యక్షులుగా అక్కపాక రాజు, ప్రధాన కార్యదర్శిగా తప్పెట్ల సురేందర్, కార్యనిర్వాహక కార్యదర్శిగా అడప కుమారస్వామి, ప్రచార కార్యదర్శిగా కోకిల రాజు, సహాయ కార్యదర్శిగా వడ్డేపల్లి మహేందర్, కోశాధికారిగా కౌటం లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులుగా యాట తిరుపతి, యాట సదానందం, పెండేల రమేష్, మామిడి శ్రీను, ముక్కెర సురేష్, కరట్లపల్లి వీరన్న, బోమ్మకంటి రమేష్, ఎండి సాదిక్, బాసన్ శ్రీనివాస్, ఎడ్ల శరత్ లను ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు లడే రాజ్ కుమార్, చింతల రవిపాల్, బాసని మార్కండేయ, మారేపల్లి రాజు, మారపల్లి కట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం



చిల్పూర్, జూన్ 17, మనం న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారి వార కల్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు రవీందర్ శర్మ సౌమిత్రి, రంగాచార్యులు, కష్ణమాచార్యుల, ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో స్వామి వారి వార కళ్యాణాన్ని వేద పండితుల మంత్రోచ్చారణలతో కనుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారి వార కళ్యాణాన్ని పురస్కరించుకొని ఆలయ పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులే కాకుండా హనుమకొండ, జనగామ జిల్లాలకు చెందిన భక్తులు హాజరైనారు. కళ్యాణానికి హాజరైన భక్తులకు ధర్మసాగర్ గ్రామానికి చెందిన బొల్లం కష్ణ, సరిత, దివ్య, శ్రావ్యల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారిని లక్ష్మి ప్రసన్న, అభివద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ తూర్పు ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడలను ఖండిస్తున్నాం

వరంగల్, జూన్ 17, మనం న్యూస్ : జర్నలిస్టుల మధ్య చిచ్చుపెట్టేలా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ఒక చోటా మోటా సంఘాన్ని బుజాలపైకి ఎక్కించు కోవడాన్ని తప్పు పడుతున్నాం. 6 దశాబ్దాల చరిత్ర కలిగిన తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఐజేయూ సంఘాన్ని విస్మరించి ఏకపక్షంగా ఒక సంఘాన్ని నెత్తికెక్కించుకోవటం సరియైనది కాదు. జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి హక్కుగా వచ్చే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరు విషయంలో చేస్తున్న రాజకీయం తగదు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో ఘోరంగా ఓటమి చెందిన వారిని పక్కన పెట్టుకుని చేస్తున్న రాజకీయానికి తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది. పద్దతి మార్చుకోకపోతే ఎంఎల్ఏ నరేందర్ కు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరిస్తున్నాం. ప్రభుత్వ పథకాన్ని తన సొంత పథకమన్నట్లుగా ప్రచారం చేసుకుంటూ, ఒకే సంఘాన్ని నెత్తినపెట్టుకుని, దేశ వ్యాప్తంగా ప్రాతినిధ్యం వహిస్తున్న సంఘాన్ని విస్మరించటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.



## గిరిజనుల బతుకులు మార్చిన ఘనుడు కెసిఆర్



కోడంగల్ జూన్ 17 మనం న్యూస్: తెలంగాణ అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా శనివారం రోజు గిరిజన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలం లోని మేడిచెట్టు తాండ గ్రామ పంచాయతీ లో ఈ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.ఈకార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో కళాకారులు కళాకారులు అనుభాయి, ఈశ్వర్,కృష్ణ లు ఆటపాటలతో తెలంగాణ సాధించిన ప్రగతిని చాటారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గిరిజనుల బతుకుల్లో వెలుగులు నింపిన ఘనుడు సిఎం కెసిఆర్ అన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం తాండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి, గిరిజనుల కు తమప్రాంతాలను తామే పాలించుకునే అధికారం ఇచ్చారని కొనియాడారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధికి నోచుకోని తాండాలలో నేడు సిమెంట్ రోడ్లతో, ఇంటింటికీ నల్లా ద్వారా మిషన్ భగీరథ నీరందించడంతో,డ్రైనేజీ పనులతో, వీధిలైట్లతో మెరిసిపోతున్నాయన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జ్యోతి-హరి, ఎంపిపీ హేమీబాయి,మధుయాదవ్, జడ్పీటీసీ అరుణదేశు,కోట్ల యాదగిరి, చాంద్ పాషా, నారాయణరెడ్డి, శ్రావణ్ గౌడ్,లక్ష్మణ్, మరియు ప్రభుత్వ అధికారులు గిరిజనులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు తక్షణ న్యాయం అందించేందుకు కృషి చేయాలి



ఎల్బీనగర్, జూన్ 17 (మనం న్యూస్):పోలీస్ స్టేషన్‌కు వచ్చే పేద ప్రజలకు తక్షణ న్యాయం అందించేందుకు కృషి చేయాలి అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. చైతన్యపురి పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్ స్పెక్టర్‌గా విధులు నిర్వర్తించే అలీకి ఇన్ స్పెక్టర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అయన మాట్లాడుతూ మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని అన్నారు. ఎక్కడ పనిచేసిన నిక్కచ్చిగా ఉంటూ అందరి మన్ననలు పొందాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూధన్ రెడ్డి,శేఖర్ ముదిరాజ్, పగడాల శ్రీశైలం, హరి, శ్రీధర్, వంగాల శ్రీకాంత్ రెడ్డి, శ్రావణ్, జహంగీర్, విజయ్, అనుదీప్, మాచర్ల వరుణ్, ప్రభు, కలిధ్ భాయ్, శివ, విప్లవ్, వేణు, పాండు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎంఆర్ క్రికెట్ టోర్నమెంట్‌లో రినీష్ రెడ్డి సందడి




తాండూరు, జూన్ 17 మనం న్యూస్: వికారాబాద్ జిలా తాండూరు పట్టణంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునితా రెడ్డిల వారసుడు పట్నం రినీష్ రెడ్డి సందడి చేశారు. పీఎంఆర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. శనివారం టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ కు రినీష్ రెడ్డి హాజరయ్యారు. మ్యాచ్ లోతలప డుతున్న వార్డు నెంబర్ 7 జట్టును వార్డు నెంబర్ 29వ వార్డు జట్టుకు శుభాకాంక్షలు తెలిపి మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరి మళ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తం రావు, పట్టణ మాజీ అధ్యక్షులు అబ్దు ల్ రవూఫ్, మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఖవి, నాయకులు మసూద్ యువనాయకులు బిర్కడ్ రఘు, రొంపల్లి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నాడు తండాలు.. నేడు పంచాయతీలు

- గిరిజన తండాల్లో సిఎం కేసిఆర్‌కు జేజేలు
- చీకటి తండాల్లో వెలుగుల సూర్యుడు
- గిరిజన గూడాల్లో అపరభగీరథుడు
- అంధకారం నుంచి అంబేద్కర్ ఓవర్సీస్ విదేశీ విద్య వరకు
- గిరిజనుల ప్రస్థానం తెలంగాణ సర్కారుతోనే సాధ్యం
- దశాబ్ది ఉత్సవాల వేళ అంబరాన్ని తాకేలా గిరిజనోత్సవం..!
- తాండూర్ ఎమ్మెల్యే, పైలట్ రోహిత్ రెడ్డి ....!

తాండూరు జూన్ 17 మనం న్యూస్ : మావ నాటే మావ రాజ్ మా తండాల్లో మా రాజ్యం అన్న గిరిజనుల సుదీర్ఘ కాల డిమాండ్ ను నెరవేర్చిన గిరిజన సూర్యుడు సిఎం కేసిఆర్. తండాలను గ్రామ పంచాయతీలు చేసి, వాటికి గిరిజనులనే పాలించుకునేలా సర్పంచ్ లు చేసి, పంచాయతీలను ప్రగతి కేంద్రాలు చేసి, గిరిజన సంక్షేమానికి గీటురాయిగా మారిన ప్రభుత్వం ఇది. ఈ దశాబ్ది ఉత్సవాల్లోనే ఏళ్ల తరబడి కొనసాగుతున్న గిరిజనులు గోడు అయిన పోడు భూములు పంచి, వారికి రైతుబంధు ఇచ్చే గిరిజన నేస్తం ఈ ప్రభుత్వం. గిరిజనుల సమ్మక్క - సారలమ్మ జాతరకు ప్రతిసారి 100 కోట్లు ఖర్చు చేసి ఘనంగా నిర్వహిస్తున్న ఆదివాసీ ప్రభుత్వం, గిరిజన పండుగలకు వైభవం కల్పించిన సమర్థ నాయకత్వంలో దశాబ్ది ఉత్సవం చేసుకుంటున్న సందర్భం ఇది. గిరిజనుల ఆత్మగౌరవ ఆనందోత్సవం

### ఎస్టీ సంక్షేమం:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన వినూత్న పథకాలతో నేడు స్వరాష్ట్రంలో గిరిజనులు ఆత్మగౌరవంతో, భవిష్యత్ మీద భరోసాతో ఉన్నారు. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు గారి దార్శనికతతో నేడు గిరిజనుల్లోని అనేక తెగలు విద్యాధికులుగా, పారిశ్రామికవేత్తలుగా, వ్యాపారులుగా, రాజకీయాల్లో రాణిస్తూ అభివృద్ధి బాటలో పయని స్తున్నారు. 'యావత్ దేశంలోనే నేడు తెలంగాణలో గిరిజనుల సంక్షేమం ఆదర్శ ప్రాయంగా పరిఢవిల్లుతోంది.

### ఎస్సీ ఎస్టీ ప్రత్యేక ప్రగతి నిధి చట్టం (సబ్ ప్లాన్):

అడవులు, కొండలు, గుట్టల్లో జీవించే గిరిజనులను జన జీవన స్రవంతికి దగ్గరగా తీసుకురావాలనే రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్టీల కోసం ప్రత్యేక ప్రగతి నిధి చట్టం ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో ఎస్టీల కోసం ఖచ్చితంగా జనాభాకనుగుణంగా నిధులను కేటాయించాలనే నిబంధనను పటిష్టంగా అమలు చేస్తున్నది.'ఎస్టీ సబ్ ప్లాన్ కింద రాష్ట్ర ప్రభుత్వం గత పదేళ్ళలో రూ. 43,936.32 కోట్లను ఖర్చు చేసింది.

### ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు అండగా 'టీఎస్ - ప్రైడ్':

ఎస్టీలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం టి- ప్రైడ్ పథకాన్ని అమలులోకి తెచ్చింది. 'ఇందులో భాగంగా 13,264 ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వారు ప్రారంభించిన వ్యాపారాల్లో పలు ప్రోత్సాహకాలను అందించింది.'అందుకోసం రూ.639.24 కోట్లను ఖర్చు చేసింది.

### ఎస్టీలకు 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్:

గిరిజనుల గృహావసరాలకోసం 101 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ ను అందిస్తోంది.'ఈ విధానం ద్వారా 1,00,942 ఎస్టీ గృహాలకు



ఉచిత విద్యుత్ అందుతున్నది. ఇందుకోసం 2014 నుంచి మే 2023 వరకు రూ.192 కోట్లను ఖర్చు చేసింది.అదే సందర్భంలో రూ.221 కోట్లను ఖర్చు చేసి 3,467 గిరిజన ఆవాసాల్లో విద్యుత్ వాడకం కోసం, మోటార్లు మిల్లులు తదితర నిత్యావసరాల కోసం 3 ఫేస్ కరెంటు సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించింది.

### గిరిజనులకు ప్రత్యేకంగా ఆత్మగౌరవ భవనాలు:

రాష్ట్రంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కేంద్రాలు, ఐటిడిఎ ప్రధాన కేంద్రాలు, గిరిజన జనాభా ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోని 12 ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గాల్లో గిరిజన భవనాలు నిర్మిస్తోంది.ఒక్కో భవనానికి కోటి రూపాయలు చొప్పున వెచ్చింది, 7,200 చదరపు అడుగుల విస్తీర్ణంతో నిర్మాణం చేస్తోంది'రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో 82 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో, రూ. 21.50 కోట్లతో కుమరం భీమ్ ఆదివాసీ భవన్ ను నిర్మించి, ప్రారంభించింది.61,544 చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ. 21.71 కోట్లతో సేవాలాల్ బంజారా భవన్ ను కూడా పూర్తి చేసి, ప్రారంభోత్సవం చేసింది.ఈ భవనాల్లో గిరిజన, ఆదివాసీ సమ్మేళనాలు, సాంస్క ృతిక కార్యక్రమాలను నిర్వహించుకోవడానికి వినియోగించుకోవడం జరుగుతోంది.

### అధికారికంగా ఆదివాసీ పండుగలు:రాష్ట్ర ప్రభుత్వం

### గిరిజన సంస్కృతి,

సంప్రదాయాలను ఇనుమడింపజేసేందుకు వారి పండుగలైన సంత్ సేవాలాల్ జయంతి, కుమరంభీం జయంతి, వర్ధంతులు, బౌరా పూర్ జాతర, జంగుబాయి జాతర, నాచారం జాతరలకు ప్రభుత్వం ప్రతిఏటా నిధులు విడుదల చేస్తూ, అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నది.ప్రభుత్వం రెండేళ్ళకోసారి వచ్చే మేడారం జాతర కోసం ప్రతీ ఏటా దాదాపు రూ.100 కోట్లను విడుదల చేస్తున్నది. గిరిజన పండగలకు దేశవ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తోంది.దేశ, విదేశాలనుంచి గిరిజన జాతరలకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తోంది.శిథిలావస్థలో ఉన్న గిరిజన, ఆదివాసీ ఆలయాలను పున: నిర్మాణం చేసి కొత్త శోభను అందించింది.

### ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు:

జనాభా దామాషా ప్రకారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అందించిన రాజ్యాంగం హక్కులను అమలు చేయాలనే దృఢ సంకల్పంతో కేసీఆర్



ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు. ఎస్టీలకు విద్యా, ఉద్యోగ రంగాల్లో ప్రస్తుతం అమలవుతున్న 6 శాతం రిజర్వేషన్ ను 10 శాతానికి పెంచి దేశానికే ఆదర్శంగా నిలిచింది.

### గ్రామ పంచాయతీలుగా గిరిజన తండాలు:

స్వతంత్ర భారత చరిత్రలో గిరిజన రాజకీయ సాధికారతా దిశగా తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాన్ని తీసుకున్నది.మా తండాలో మా రాజ్యం' అనే గిరిజనుల చిరకాల ఉద్యమ ఆకాంక్షను నెరవేర్చింది. 500 జనాభాను మించి వున్న 2,471 తండాలు, గూడాలను., నూతనంగా గ్రామ పంచాయతీలుగా మార్చింది.గతంలోని 675 కలుపుకొని మొత్తం 3,146 తండాలు, గూడాలు గ్రామ పంచాయతీలుగా అవతరించాయి.ఈ గ్రామ పంచాయతీల్లో వేలాది మంది ఆదివాసీ, లంబాడీ, గిరిజన యువతీ యువకులను సర్పంచులుగా, వార్డు మెంబర్లుగా, రాజకీయ అధికారంలో భాగస్వాములను చేసిన ఘనత సిఎం కేసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వానిదే.

### ఎస్టీలకు విద్య:

ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు(గురుకులాలు)రాష్ట్ర ఏర్పాటుకు ముందు ఉన్న 91 ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలలుండగా, రాష్ట్ర ఏర్పాటు తర్వాత స్వల్పకాలంలోనే మరో 92 గిరిజన గురుకులాలను ఏర్పాటు చేసింది. మొత్తం ఎస్టీ గురుకుల పాఠశాలల సంఖ్య 183 కి చేరుకుంది.ఈ గురుకులాల్లో మొత్తం 3,520 మంది టీచర్లు పనిచేస్తుండగా, 66,168 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.

### ఎస్టీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలు:

రాష్ట్ర ఏర్పాటుకు పూర్వం 30 ఎస్టీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలుండగా, రాష్ట్ర ఏర్పాటు తర్వాత స్వల్పకాలంలోనే మరో 88 కాలేజీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.ఎస్టీ జూనియర్ కాలేజీల సంఖ్య తెలంగాణలో 118 కి చేరుకున్నది. ఈ గురుకుల కాలేజీల్లో 1064 మంది టీచర్ల పనిచేస్తుండగా, మొత్తం విద్యార్థుల సంఖ్య 23,840.

### ఎస్టీ డిగ్రీ కాలేజీలు :

రాష్ట్ర ఏర్పాటుకు ముందు నాటి తెలంగాణ ప్రాంతంలో ఎస్టీలకు ఒక్క డిగ్రీ కాలేజీ లేదు.రాష్ట్ర ఏర్పాటు తర్వాత ప్రభుత్వం 22 ఎస్టీ డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేసింది. వీటిలో మొత్తం 946 అధ్యాపకులు విధులు నిర్వరిస్తుండగా 14,020 మంది విద్యార్థులు చదువుకుం టున్నారు.

### గుడుంబా రద్దు:


గిరిజన తండాల్లో గుడుంబా అనేక కుటుంబాలను ఛిద్రం చేసింది.గుడుంబా వల్ల 80 శాతం మంది వితంతువులే కావడం తెలుసుకొని కలత చెందిన కేసీఆర్ గుడుంబాను శాశ్వతంగా రద్దు చేశారు.

### గత పాలనలో గిరిజనులు..

ఆదివాసీలను ఓటుబ్యాంకుగా మాత్రమే చూసి, వారి సంక్షేమాన్ని, అభివృద్ధిని ఆమడదూరంలో ఉంచితే తెలంగాణ ప్రభుత్వం వచ్చాక, సిఎం కేసిఆర్ నాయకత్వంలో గిరిజన తండాలు, చెంచుల పెంటలు, ఆదివాసీ గూడాల రూపురేఖలు మారాయి. సంక్షేమం, అభివృద్ధి పథకాలతో వికసించాయి. కొండలు, గుట్టల్లో జనజీవనానికి దూరంగా ఉన్న అడవి బిడ్డలను అంధకారం నుంచి వెలుగుల్లోకి తీసుకొచ్చిన పదేండ్ల పాలన గిరిజనుల పాలిట పండుగ అని ఈ సందర్భంగా మాట్లాడటం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లలిత మొగులప్ప, మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్, మండల ఎంపిటిసి పురం అధ్యక్షులు దన్సింగ్ ,సీనియర్ నాయకులు రమేష్ , మన్నాన్నపల్లి రవి, సర్పంచులు శ్రావణ్ కుమార్, పాండు, మోహన్ రెడ్డి, నాయకులు నాగేందర్, యేసు మరియు ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజ లు, రోహితన్న అభిమానులు పాల్గొన్నారు.

# ప్రత్యేక గ్రామపంచాయతీల ఏర్పాటుతో అభివృద్ధిలో పోటీ పడుతున్న తండాలు

- వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్, జూన్ 17 మనం న్యూస్: వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలనుపురస్కరించుకొని మోమిన్ పేట్ మండల పరిధిలోని ఇజ్రచిట్టెంపల్లి లో నిర్వహించిన గిరిజనోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.గిరిజన సోదర సోదరీమణులతో కలిసి గ్రామంలో ఆనందోత్సవాలతో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. నూతన తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులు తమ తండాలను తామే పాలించుకునే విధంగా సువర్ణ అవకాశం కల్పిస్తూ తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన పరిపాలనాధక్షుడు ముఖ్య మంత్రి గౌరవ కేసీఆర్ గారు అన్నారు.గిరిజన బిడ్డలకు 6% శాతం నుండి 10% శాతం రిజర్వేషన్ కల్పించి, అధికారంలోనూ సంక్షేమంలోనూ భాగస్వామ్యులుగా చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందన్నారు.ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పడిన తండాలు మునుపెన్నడూ ఎరుగని రీతిలో గణనీయమైన అభివృద్ధిలో ముందుకు సాగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు, పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

శనివారం నాడు వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 19న తెలంగాణ హరితోత్సవం సందర్భంగా నిర్వహించే అటవీ పునరుద్ధరణ విజయాలు




వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

## రెడ్ బకెట్ బిర్యానీ పాయింట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

శనివారం నాడు వికారాబాద్ జిల్లా, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెడ్ బకెట్ బిర్యానీ పాయింట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 360 గొర్రెలు పంపిణీ



- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

తాండూర్ టౌన్, జూన్ 17 (మనం న్యూస్) : తాండూర్ మం డలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన 18 మంది లబ్ధిదారులకు 360 గొర్రెలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రంలోని గొల్ల కురుమ వర్గాలు తమ సాంప్రదాయ వృత్తులలో సాధికారత సాధించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం అవుతుందన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కాబట్టి ఇటువంటి మంచి అవకాశాన్ని తాండూర్ నియోజకవర్గంలోని అర్హులైన గొల్ల కురుమ కులస్తులందరూ సద్వినియోగం చేసుకోగలరని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు విటల్ నాయక్, తాండూర్ మండల అధ్యక్షులు రాందాస్, తాండూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాములు, సీనియర్ నాయకులు రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆశన్న, మండల ప్రజా ప్రతినిధులు, కురుమ సంఘం లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన తహసీల్దార్

వికారాబాద్/ధారూర్, జూన్ 17 మనం న్యూస్ : ధారూర్ మండల పరిధిలోని శనివారం నాగసముందర్, రుద్రారం గ్రామా పంచాయతీ పోలింగ్ కేంద్రాలను ధారూర్ తాహసిల్దార్ భువనేశ్వర్ సందర్శించారు. ఈ సందర్భంలో తాహసిల్దార్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాలో ఎటువంటి సౌకర్యాలు ఉన్నాయని పరిశీలించినట్లు తెలిపారు,తాహసిల్దార్ వెంబడి నయాబ్ తాసిల్దార్ విజయ్ నాయక్,పాఠశాలల ఉపాధ్యాయులు ఆశా వర్కర్లు ఉన్నారు.

# గిరిజనుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి : కలెక్టర్

సూర్యాపేట, జూన్ 17 మనం ప్రతినిధిః గిరిజనుల తండాలను, గుడెలాను నూతన గ్రామ పంచాయితీలుగా మార్చి ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు. శనివారం చివ్వెంల మండల పరిధిలోని జయరాంగుడి తండాలోనిర్వహించిన గిరిజన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత గిరిజనుల బతుకుల్లో అతిపెద్ద మార్పు సంభవించిందని, తండాలలో ప్రజలకు సమాన అవకాశాలు కల్పిస్తుందని, అందుకు నిదర్శనమే అందరితోపాటు గిరిజన ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడమేనని అన్నారు. రిజర్వేషన్‌ను 6 నుండి 10 శాతానికి సిఎం కేసిఆర్ పెంచడం జరిగిందని, తెలంగాణ ఏర్పడకముందు తండాలలో ఉన్న అనేక సమస్యలను ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆ సమస్యలను అధిగమించామని అన్నారు. జిల్లాలో 108 గిరిజన ఆవాసాలను నూతన గ్రామ పంచాయితీలుగా ఏర్పాటు చేసుకున్నామని పేర్కొన్నారు. అంతకు ముందు సంతు సేవాలాల్ మహారాజ్‌కు పూలమాలలు సమర్పించారు. గిరిజనుల కొరకు సర్కార్ అందిస్తున్న వివిధ అభివృద్ధి పథకాలను వివరించారు. గిరిజన పెద్దలను ముగ్గురిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ సురేష్‌కూమార్, ఎంపిపి ధరావత్ కూమారి, సర్పంచ్ సుశీల, డిటిడిఓ శంకర్, తహస్థిర్ రంగారావు, ఎంపిడిఓ నాగయ్య, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## మంచినీళ్ల పండుగను ఘనంగా నిర్వహించాలిః కలెక్టర్

తెలంగాణ మంచినీళ్ల పండుగను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. శనివారం ఇమాంపేటలోని త్రాగునీటి శుద్ధి కేంద్రం వద్ద మంచినీళ్ల పండుగ ఏర్పట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... మిషన్ భగీరథ పథకం ద్వారా ఆవాస గ్రామాలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తున్నామన్నారు. అనంతరం కార్యక్రమాల ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయన వెంట జడ్పీసీఈఓ సురేష్, ఎస్సీ సురేష్, ఈఈలు ఇంట్రగేడ్ వెంకటేశ్వర్లు, పాపారావు, ఎమ్మార్వో వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పేటకు రాష్ట్ర స్థాయి అవార్డు

సూర్యాపేట టౌన్ జూన్ 17 మనం న్యూస్ః సూర్యాపేట మున్సిపాలిటీ నందు చేపట్టిన హారిత హారంలో భాగంగా పట్టణ ప్రకృతి వనాలు, ట్రీ పార్కులు, చిట్టడవులలో, అవిన్యూ ప్లాంటేషన్‌లు ఏర్పాటు చేసి పచ్చధనం పెంపొందించినందుకుగాను రాష్ట్ర స్థాయి అవార్డు రావడం జరిగిందని కమీషనర్ రామాంజుల రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డును సోమవారం రవీంద్ర భారతీలో నిర్వహించు సమావేశంలో చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ స్వీకరించనున్నారని పేర్కొన్నారు.

## గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి శంకుస్థాపన



తిరుమలగిరి జూన్ 17 మనం న్యూస్ః మండల పరిధిలోని మొండి చింత తండాకు రూ. 20 లక్షలతో మంజురైన గ్రామ పంచాయితీ నూతన కార్యలయ భవన నిర్మాణానికి శనివారం స్థానిక ఎంపిపి నెమరుగొమ్ముల స్నేహలత శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహన్‌బాబు, బిఆర్ఎస్ నాయకులు దూపాటి రవీందర్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కేటిఆర్ సభను విజయవంతం చేయాలి



తిరుమలగిరి జూన్ 17 మనం న్యూస్ః మండల కేంద్రానికి విచ్చేయనున్న ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంకినేపల్లి రఘునందన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని తాటిపాముల గ్రామంలో ఆ పార్టీ ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మంత్రి సభను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. అధిక సంఖ్యలో జన సమీకరణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు చెరుకు సోమయ్య, అంజయ్య, మల్లయ్య, ఉపేందర్, ఎల్లయ్య, శ్రీను, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ అసిస్టెంట్ సెక్రటరీకి పదోన్నతి, బదిలీ



సూర్యాపేట టౌన్ జూన్ 17 మనం న్యూస్ః సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో అసిస్టెంట్ కారదర్శిగా విధులు నిర్వహిస్తున్న పుష్పలత పదోన్నతితో హైదారాబాద్‌లోని మలక్ పేట వ్యవసాయ మర్కెట్‌కు బదిలీపై వెళ్లనున్నారు. ఈ సందర్భంగా శనివారం గ్రేడ్ 3 పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న అసిస్టెంట్ సెక్రటరీ పుష్పలతను మార్కెట్ అధికారులు, సిబ్బంది కార్యదర్శి ఫసియోద్దిన్‌తో కలిసి శాలువతో సత్కరించి ఘనంగా సన్మానం నిర్వహించి బదిలీ విడ్కోలు పలికారు. అదేవిధంగా నేలకొండపల్లిలోని వ్యవసాయ మార్కెట్ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహించి బదిలీపై సూర్యాపేట మార్కెట్‌కు వచ్చిన గ్రేడ్2 అధికారి శ్రీనివాస్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యలయ సిబ్బంది, కమీషన్‌దారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గిరిజన దినోత్సవం

మిర్యాలగూడ జూన్ 17 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకల్లో భాగంగా శనివారం మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా తెలంగాణ గిరిజనోత్సవం''ను ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా లావుడి తండా, ధీరావత్ తండా,దుబ్బ తండా గ్రామ పంచాయతిల్లో నిర్వహించిన తెలంగాణ గిరిజనోత్సవ కార్యక్రమానికి సాంస్కృతిక కళా బృందాలతో ఉరేగింపుగా శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం నిర్వహించిన బొగ్ బండార్, పెద్దల పూజా తదితర సాంప్రదాయ పూజ కార్యక్రమాలల్లో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడారు.పరిపాలన సంస్కరణల్లో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో 38 తండాలను నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసుకున్నాం. అలాగే ఎస్ టీఎస్ డిఎఫ్ ద్వారా 30 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలోని అన్ని తండాలలో లింక్ రోడ్లు, బి.టి రోడ్లను ఏర్పాటు చేసుకుంటున్నాం,1 కోటి రూపా యలతో పట్టణ నడిబొడ్డున గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ గారి భవనాన్ని నిర్మించుకుంటున్నాం. అదేవిధంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 23న సంత్ సేవాలాల్ మహారాజ్ గారి జయం తిను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది అని తెలిపారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన



విజయసింహారెడ్డి,నల్గొండ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చింత రెడ్డి శ్రీనివాస రెడ్డి,యం.పి.పి నూకల సరళ హనుమంత్ రెడ్డి,ఆర్డీవో చెన్నయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనవత్ చిట్టిబాబు నాయక్,మాజీ డిసిసిబి డైరెక్టర్ హర్యా నాయక్, ఎంపిడివో గార్లపాటి జ్యోతి లక్ష్మి, మండల పార్టీ అద్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, మండల రైతు బంధు సమితి అద్యక్షులు గడగోజు ఏడుకొండలు,ఆయా గ్రామాల సర్పం చ్లు, ఎంపిటిసిలు,గ్రామ పార్టీ అద్యక్షులు,గ్రామ పెద్దలు, ప్రజలు తదితరు లు పాల్గొన్నారు.

# మద్యం షాపులు మూరెడు - బెల్ట్ షాపులు బారెడు



చింతలపాలెం మండలం, (మనం న్యూస్): చింతలపాలెం మండల కేంద్రంలో లైసెన్స్ ఉన్న మద్యం షాపులు రెండు దొండపాడు లో ఒకటి చింతలపాలెం మండలానికి మొత్తం మూడు ఉన్నవి ఇవి సిండికేట్ గా మారి ప్రతి గ్రామానికి బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి వీరే మద్యం సప్లై చేసి బాటిల్ కి స్టిక్కర్ అంటించి ఒక్కొక్క బాటి 20 నుండి 60 రూపాయల దాకా అధికంగా వసూలు చేసి బెల్టు షాపు వారికి వీరు సప్లై చేసారు ఆ తర్వాత బెల్ట్ షాప్ వారు అదే మద్యం బాటిల్ కు 60 నుండి 80 రూపాయలు వరకు షాపు వారు వసూలు చేసి కస్టమర్కు అమ్మేస్తారు ఇదంతా ఎప్పటినుంచో నడుస్తుంది ఆప్కారి వారికి ఇవి కనపడదు ఎవరైనా ఇదేమిటని అడిగితే నీకెందుకుని వారు అంటారు బెల్ట్ షాపులకి పర్మిషన్ ఎవరు ఇచ్చారో తెలవదు వారిని గట్టిగా అడిగితే వైన్ షాప్ వాళ్ళని అడగండి అని అంటారు వైన్ షాప్ వాళ్ళని అడిగితే మాకు



సంబంధం లేదంట ఇంకా గట్టిగా అడిగితే మాకు లైసెన్స్ ఫీజులు కూడా రావడం లేదు మరి ఏం చేయమంటారు అని అంటారు అంతేకాకుండా చింతలపాలెం మండలం ఆంధ్ర బోర్డర్ ఇక్కడి నుంచి మద్యం ఆంధ్రకి కూడా సప్లై అయితున్నది కానీ ఆప్కారి వారు మాత్రం ఇంతవరకు ఒక్క కేసు కూడా నమోదు కాలేదు దీని మీద ఆప్కారి వారు ఎలా పని చేస్తున్నారో తెలుస్తుంది ఆప్కారి వారికి కంప్లీట్ చేద్దామని ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తి సమాధానం చెప్పరు ఈ ప్రాంతం నుంచి ఆప్కారి వారు చాలామంది ఈ మధ్య మారారు అయినా గాని కొత్తగా వచ్చిన వారు కూడా ఎటువంటి స్పందన లేదు కొంతమంది మద్యం ప్రియులు అడుగుతున్నారు హోటల్ పెట్టుకోడానికి కూడా పర్మిషన్ కావాలి పర్మిషన్ లెటర్ అని ఉంటది అలాంటిది ఈ మధ్య షాపులకి ఆప్కారి వారు పర్మిషన్ ఇస్తున్నారా లేకపోతే మద్యం షాపుల యాజమాన్యం వారి పర్మిషన్ ఇస్తున్నారా అనేది తెలవని పరిస్థితిలో ఉన్నారు లైసెన్సు మద్యం షాప్‌కి బడి గుడి కనీసం 500 మీటర్ల దూరంలో ఉండాలి కానీ చింతలపాలెం మండలంలో బెల్ట్ షాపులకు బడి పక్కన గుడి పక్కన బెల్టు మద్యం షాపులు పెట్టే అమ్ముతున్న కాని ఆ ఊరు సర్పంచులు గాని గ్రామప ంచాయతీ సిబ్బంది అయినా కార్యదర్శులు గాని మండల కేంద్రాల్లో ఎమ్మార్వోలు గాని పట్టించుకోని పరిస్థితుల్లో ఉన్నారు. ఒకసారి దీని గురించి ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు ఒక్కసారి ఆలోచించండి

# కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

సూర్యాపేట టౌన్ జూన్ 17 మనం న్యూస్ః ఉద్యమకారులు చేసిన పోరాటాల వలనే నేడు తెలంగాణ సిద్ధించిందని, ఆ విషయం మరిచి సిఎం కేసిఆర్ కేంద్ర ప్రభుత్వం ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నారని, ఉద్యమకారులు, మేధావులపైన ఉపా కేసులు పెట్టడం ఏంటని సిపిఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకూమార్ అన్నారు. శనివారం తెలంగాణ ఉద్యమకారులు, మేధవులపై అక్రమంగా కేసులు బనాయించినందుకు, వారికి కెసిఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని పట్టణంలోని వాణిజ్యభవన్ చౌరస్తాలో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... వామపక్షాల మద్దతుతో తెలంగాణను తెచ్చుకుని, వారిపైనే అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని, ప్రజల పక్షాన ఉండి వారి కోసం అనునిత్యం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలను ప్రశ్నిస్తున్నవారిపై కేసులు పెడితే భయపడేదిలేదని



అన్నారు. ఈ సందర్భంగా ఉద్యమకా రులు, మేధావులు ప్రో. హరగోపాల్, ప్రో. ఖాసీం లాంటి వారిపైన సిఎం కేసిఆర్ అక్రమంగా ఉపా కేసు పెట్టించి ఎత్తివేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుకా, పిడిఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి అఖిల్, భూక్యా రాంజీ, చంద్రకళ, గులాం హుస్సేన్, సైదులు, సింహాద్రి, రమేష్, నగేష్, వీరబాబు, పద్మ, జయమ్మ, నవీన్, శైలజా తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతల అభివృద్ధే లక్ష్యం..!

- సహకార వ్యవస్థ బలోపేతం..!
- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు..!

మిర్యాలగూడ జూన్ 17 (మనం న్యూస్ ): అన్నదాతల అభివృద్దే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో రైతుబంధు,రైతు భీమా, ఉచిత విద్యుత్ ఇతర సంక్షేమ పథకాల అమలు జరుగుతోందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు.శనివారం వేములపల్లి మండలం సల్కునూరు పీఏ సీ ఎస్ పరిధిలో రూ.25 లక్షలతో చేపట్టిన గోడౌన్ నిర్మాణ పనులకు రాష్ట్ర రైతు ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి,రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింత రెడ్డి శ్రీనివాస రెడ్డితో కలిసి శంకుస్థాపన చేసి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.సహకార వ్యవస్థను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ ప్రత్యేక రాష్ట్రంలోనే రైతులకు అన్ని విధాల మేలు జరుగుతుందన్నారు.రానున్న రోజుల్లో రైతాంగానికి అవసరమైన నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమములో మండల పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ స్వరధర్ రెడ్డి,లీడర్లు ఇరుగు వెంకట య్య, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ పేరాల కృపాకర్ రావు, సర్పంచ్ అంకెపాక రాజు, ఎంపీటీసీ గడ్డం రాములమ్మ వెంకన్న, డెరెక్టర్లు పల్లా బిక్షం, లింగయ్య, రవీందర్ రెడ్డి, బొమ్మగాని హరికృష్ణ, జానకిరాములు, వెంకట్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, జయసుధ, రాము నాయక్ భూపతి సైదులు, జానకమ్మ,సీఈవో నకిరేకంటి క్రాంతి తదితరులున్నారు.



## బీసీ కార్పొరేషన్ లోన్ల దరఖాస్తు గడువును జూలై 10 వరకు పెంచాలి: సిపిఎం డిమాండ్

వలిగొండ, జూన్ 17 (మనం న్యూస్): ప్రభుత్వం బీసీ కులాల్లో ఉన్న ఎంబీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం కింద లోన్లు మంజూరు చేయడానికి ఇచ్చిన ఈనెల జూన్ 20వ తేదీ నుండి జూలై 10 వరకు గడువును పొడిగించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాల్లో ఉన్న ఎంబీసీలకు లక్ష రూపాయలు ఆర్థిక సహకారం కింద ఇస్తామని ప్రకటించి గడువు తేదీని ఈనెల 20 వరకు మాత్రమే అవకాశం ఇచ్చిందని కానీ సుమారు వలిగొండ మండలంలో 6000 మంది కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోగా సర్వర్ ప్రాబ్లం ఉందని పేరుతో సర్టిఫికెట్లు వారి చేతికి అందడం లేదని దీనివల్ల దరఖాస్తుదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. జూలై 10వ తేదీ వరకు పొడిగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సర్వర్ సమస్యను పరిష్కారం చేయాలని మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్న రిసిప్ట్ ఆధారంగా లోన్ల అప్లికేషన్‌కు అవకాశం కల్పించాలని కోరారు.

## నిమజ్జనానికి విగ్రహాల తరలింపు



ఆత్మకూరు(ఎం), జూన్ 17 (మనం న్యూస్): పట్టణ కేంద్రంలో ఇటీవల నిర్వహించిన బొడ్రాయి నాభి శిల ప్రతిష్ఠాపన ఉత్సవాల సందర్భంగా నూతన విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవంలో భాగంగా పురాతన విగ్రహాలు ఆత్మకూరు మరియు కామునిగూడెం బొడ్రాయి విగ్రహాలు , కట్టమైసమ్మ, మారెమ్మ, నల్ల పోచమ్మ తల్లుల విగ్రహాలు, పోతరాజుల విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు నల్గొండ, వాడపల్లి బయల్దేరి ఆత్మకూరు గ్రామ అఖిల పక్ష నాయకులు గంగలో నిమజ్జనం చేశారు.

## గుండాల లింగయ్యకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు వేదాసు శ్రీధర్



కేతేపల్లి, జూన్ 17,(మనం న్యూస్): కేతేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుండాల లింగయ్య మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే వేదాస్ వెంకయ్య మరియు రాష్ట్ర నాయకుడు వేదాస్ శ్రీధర్.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జటంగి లక్ష్మమ్మ వెంకట నరసయ్య, ఉప్పలపాడు సర్పంచ్ గుర్రం శశికళ వెంకట్ రెడ్డి, తమ శాఖ సైదిరెడ్డి, రామన్నపేట మాజీ మండల అధ్యక్షులు శరత్ చంద్ర,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షడు గుండా జలంధర్ రెడ్డి,దాసరి లింగయ్య, మల్లెబోయిన లింగయ్య, స్వామి రవి అంజయ్య మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు రాజు, మహేష్, లక్ష్మణ్, సురేష్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేసిన ఎమ్మెల్యే నోముల భగత్



హాలియా, జూన్ 17(మనం న్యూస్)ః హాలియా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో తిరుమలగిరి సాగర్ మండలం, జాల్ తాండ గ్రామానికి చెందిన జటావత్ రంగా గారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజురైన రూ.1,00,000 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య, అనుముల మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పోతుగంటి తిరుమల్,హాలియా మార్కెట్ డైరెక్టర్ బూడిద హరికృష్ణ, యూత్ అధ్యక్షులు జాటావత్ రమేష్ నాయక్, పల్రెడ్డి లక్ష్మా రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు శంకర్,జాటావత్ శివాజీ, జాతవత్ దత్తు, తదితరులు పాల్గొన్నారు.

## పంపు ఆపరేటర్ విధులు నిర్వహించిన సర్పంచ్ అంజయ్య

- ఆపరేటర్ అనారోగ్యం బారిన పడడంతో స్వయంగా నీటి సరఫరా చేసిన సర్పంచ్

తిమ్మాపూర్, జూన్ 17 (మనం న్యూస్)ః గ్రామానికి తాగునీటిని అందించే పంపు ఆపరేటర్ అనారోగ్యం బారిన పడి గత నాలుగు రోజులుగా ప్రజలకు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తడంతో స్వయంగా గ్రామ సర్పంచ్ రంగంలోకి దిగి పంపు ఆపరేటర్ అవతారమెత్తి, గ్రామానికి నీటి సరఫరా చేశారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన పంపు ఆపరేటర్ ఇటీవల ఆనారోగ్యం బారి పడి హాస్పిటల్ లో చేరగా, గత నాలుగు రోజులుగా గ్రామంలో నల్లా నీళ్లు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన సర్పంచ్ మేడి అంజయ్య స్వయంగా రంగంలోకి దిగి గ్రామానికి తాగునీటిని సరఫరా చేశారు. తమ సమస్యపై స్పందించిన సర్పంచ్ తీరును గ్రామస్తులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## నష్టపోయిన గౌడ కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలి

- గౌడ సంఘం మండల అధ్యక్షులు తాళ్లపల్లి తిరుపతి గౌడ్



చిగురుమామిడి, జూన్17( మనంన్యూస్) : మంటలు అంటుకొని ఈత, తాడిచెట్లు కాలిపోయి నష్టపోయిన గౌడ కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం మండల అధ్యక్షులు తాళ్లపల్లి తిరుపతి గౌడ్ అన్నారు. శుక్రవారం రోజున తాసిల్దార్ జయంత్, ఎక్సైజ్ ఎస్ఐ శ్రీలత లకు వినతి పత్రం అందించారు.అనంతరం తాళ్లపల్లి తిరుపతి గౌడ్ మాట్లాడుతూ మంటలు అంటుకొని సుమారు 200వందల ఈత, తాడిచెట్లు కాలిపోయాయని తెలిపారు. ంబంధిత ఎక్సైజ్ అధికారులకు మరియు మండల తాసిల్దార్‌లకు వినతి పత్రం అందించామని తెలిపారు. వెంటనే వారు స్పందించి సంఘటన స్థలాన్ని పరిశీలి ంచార ని అన్నారు.కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కార్మికు ల జీవనోపాధి దెబ్బతిన్న నేపథ్యంలో వారికి ప్రభుత్వం తరపున నష్టపరిహారం చెల్లించేలా తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజు, చిగురుమామిడి గ్రామ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, మండల గౌడ సంఘం ఉపాధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్, బండారుపల్లి చంద్రం, బూరుగు రాజయ్య గౌడ్ , తాళ్ల పెళ్లి రాములు , దేశిని రాజయ్య, బండరపల్లి రాజు, బూరుగు శ్రీకాంత్, తాళ్లపల్లి అరవింద్ , కాటమ అనిల్, పాకాల రమేష్ ,పరకాల కొండయ్య, తోడేటి శ్రీనివాస్ బండరపల్లి శ్రీనివాస్, బండారుపల్లి రాజు, బండారుపల్లి సంపత్, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గో రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

- విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్



జగిత్యాల ప్రతినిధి, జూన్ 17 (మనం న్యూస్)భారతీయ గోవంశ రక్షణ సంవర్ధన పరిషత్ గో రక్ష విభాగంవిశ్వహిందూ పరిషత్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మకర్ మాట్లాడుతూ గోవును కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఇదివరకు ప్రభుత్వం ఎ.పి. గో హత్య నిరోధక చట్టం 1977 అమలులోకి తెచ్చిందన్నారు. రాజ్యాంగంలోని 48, 51 నిబంధ నలు కూడా గోరక్ష కొరకు ఏర్పాటు చేసినవని తెలిపారు. భాగ్య నగరంలో ప్రతినిత్యం వేలాది గోవులు గొసంతతిని అక్రమంగా కళేబాలకు తరలించి నిర్దాక్షిణ్యంగా వధిస్తున్నారని తెలిపారు. రాబో యే రోజుల్లో గో సంతతి అంతరించిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గో రక్షణ చట్టా న్నికఠినంగా అమలు చేసి గోవధ చేసే వారిని కఠినంగా శిక్షించాలి కోరారు.ఈ కార్య క్రమంలో జిల్లా ప్రచార ప్రముక్ సుభాష్, విహెచ్‌పి పట్టణ అధ్యక్షులు మామిడాల రాములు, పట్టణ కార్యదర్శి జిట్టవేని అరుణ్ కుమార్, బజరంగ్ దళ్ రాయికల్ ప్రకండ ప్రాముక్ వినయ్ , తవుటు రామ చంద్రం, ఎసిఎస్ రాజు, అక్కినపల్లి కాశీనాథ్, సింగం గంగాధర్, ప్రశాంత్, నరేందర్, బడే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా పితృ దినోత్సవ వేడుకలు



కరీంనగర్, జూన్ 17 (మనం న్యూస్) : స్థానిక నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో పితృ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ డా ఇ.ప్రసాదరావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. వేడుకలలో భాగంగా 1 వ తరగతి నుండి 3వ రగతి వరకు గల విద్యార్థుల తండ్రులకు వివిధ క్రీడాపోటీలు నిర్వహించారు. క్రీడ లలో భాగంగా విద్యార్థుల తండ్రులకు రిలే రేస్ , బాస్కెట్ బాల్, బాటిల్ ఫ్లిప్, పింగ్ పాంగ్ బాల్‌లను నిర్వహించారు. విద్యార్థుల తండ్రులు క్రీడలలో పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన తండ్రులకు పాఠశాల చైర్మన్ డా ఇ.ప్రసాదరావు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ఉద్యోగ, వ్యాపార కార్యక్రమాలలో తీరికలేకుండా ఉండే విద్యార్థుల తండ్రులు క్రీడలలో పాల్గొనడం చాలా సంతోషమని తెలిపారు .ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, వినోద్ రావు, వి.యు.యం.ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ సమన్వయకర్తలు హరిప్రియ, రబీంద్ర పాత్రో, రాము,వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత

- జిల్లా కలెక్టర్ యాస్మీన్ బాషా



జగిత్యాల, జూన్ 17(మనం న్యూస్) : తెలంగాణ ప్రభుత్వం గిరిజనుల కోసం ప్రవేశ పెడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ బాషా అన్నారు. శనివారం రోజున రాయికల్ మండలం అలియా నాయక్ తండా గిరిజన గ్రామంలో ఎమ్మెల్యే తో కలిసి తెలంగాణ గిరిజనోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత 20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే, కలెక్టర్ లు శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తొమ్మిదేళ్ళ తెలంగాణ ప్రభుత్వం సాధించిన ప్రగతిని ఈ కార్యక్రమంలో వివరించాల్సిన అవసరం ఉందని, గిరిజనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని, వాటిని అవగాహన చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తండాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ప్రతీ 500 జనాభా గల తండాలను గ్రామ పంచాయతీల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గిరిజన గ్రామాలలో రోడ్లు, మురికి కాల్వలు, వీధి లైట్లు, వైకుంఠ దామాలు, క్రీడా ప్రాంగణాలు వంటివి , మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. సేవాలాల్ జయంతి, సమ్మక్క సారలమ్మ, గిరిజన సంస్కృతిని వివరించే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నాయన్నారు. గిరిజన ఆడపిల్లలకు ఉచిత విద్యను ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో అందిస్తున్నారని, భోజనం, పుస్తకాలు, బట్టలు, ఉపకార వేతనాలు, తదితర వస్తువులు సమకూర్చడం జరుగుతున్నదని తెలిపారు. మహిళలకు స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసి రుణాలు అందిస్తున్నామని తెలిపారు. మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఆశ, ఏ ఎన్ ఎం లు ఇంటింటికి వచ్చి ఆరోగ్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ, ప్రభుత్వ సంకల్పానికి తోడ్పాటు అందించి సహకరించాలని ఆకాంక్షించారు. జగిత్యాల నియోజక వర్గం శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ మారుమూల గిరిజన తండాల నుండి 3146 గిరిజన గ్రామ పంచాయతీ స్థాయికి తీసుకు రావడం తో పాటు 6 నుండి 10 శాతానికి రిజర్వేషన్లు కల్పించిన విప్లవాత్మక ఘనత తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి కెసీఆర్‌దే అన్నారు. వర్షాకాలంలో గిరిజన గ్రామాలకు రహదారులు దెబ్బతింటే వెంటనే మరమ్మత్తులు చేపట్టడం జరిగిందని తెలిపారు. మన ఊరు మన బడి కార్యక్రమం క్రింద పాఠశాలల్లో పనులు చేపట్టడం, పూర్తి చేయడం జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని గిరిజన పెద్దలను సన్మానించారు. అంతకు ముందు గిరిజన సంప్రదాయనృత్యాలలో ఎమ్మెల్యే పాల్గొని నృత్యంచేశారు.స ంప్రదాయ నృత్యాలతో, బతుకమ్మలతో కలెక్టర్ కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద, సర్పంచ్ నందు నాయక్, జెడ్పీటీసీ అశ్విని జాదవ్, ఎంపిపి సంధ్యా రాణి, ఎంపిడిఓ సంతోష్ కుమార్, మునిసిపల్ చైర్మన్ మొర హమ్మండ్లు, ఎంప్టిసి స్వప్న, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# గోరక్ష చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి



కరీంనగర్, జూన్ 17 (మనం న్యూస్)ః సకలదేవతా స్వరూపమైన గోవులను వధించకుండా గోరక్ష చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ గోవంశ రక్షణ సంవర్ధన్ పరిషత్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విహెచ్‌పి నాయకులు, పలువురు స్వామీజీలు మాట్లాడుతూ వేదకాలం నుండి గోవును ఆరాధ్య దేవతగా భావిస్తోన్న దేశంలో గోవులను వధించడం పాపకార్యమన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ పుష్టి, పర్యావరణ పరిరక్షణకు, వ్యవసాయానికి, మానవాళి ఆరోగ్యరక్షణకు ఆధారమైన గోసంతతిని ప్రస్తుతం విచ్చలవిడిగా వధించి మాంసాహారంగా ఉపయోగించుకొంటుండడం పట్ల ప్రభుత్వం స్పందించి తక్షణమే గోరక్ష చట్టాన్ని కఠిన తరంగా అమలుచేయాల్సిన అవసరము ందన్నారు. గోవును కాపాడుకోవాలనే ఉద్దేశ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 1977 సంవత్సరంలో యాక్ట్ 1977 ను అమలులోకి తెచ్చిందని, రాజ్యాంగంలోని 48,51 నిబంధనలు కూడా గోరక్ష కొరకు ఏర్పాటు చేసినవే అయినా ఈ చట్టాలను అమలు చేయాల్సిన వివిధ ప్రభుత్వ శాఖలు నిర్లక్ష్య పూరితంగా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కారణంగానే రాష్ట్రంలో, ముఖ్యంగా భాగ్యనగంలో ప్రతిని త్యం వేలాది గోవులు, గోసంతతిని అక్రమంగా కబేళాలకు తరలించి నిర్ధాక్షిణ్యంగా వధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థి తి ఇలాగే కొనసాగితే సమీప భవిష్యత్తులోనే గోసంతతి అంతరించి పోయే ప్రమాదం పొంచి ఉన్న విషయం గ్రహించాలని ప్రభుత్వానికి సూచించారు. ఆరోగ్య కరమైన పశువులను వధించ కూడదని చట్టంలో పేర్కొన్న ప్పటికీ, ఆవులతో పాటు ఆరోగ్యకరంగా ఉన్న ఎద్దులు, దున్నలు, గేదెలు, లేగ దూడలను, ప్రభుత్వ అనుమతులు లేకుండా కబేళాలకు తరలించి వధిస్తున్నారని పేర్కొన్నారు. జన సమూహాల మధ్య పశు కళేబరాల నుండి నూనె, టీ పొడి లాంటివి తయారు చేసే కర్మా గారాలను ఏర్పాటు చేసి ప్రజారోగ్యంతో చెలగాట మాడుతున్నారని పేర్కొన్నారు. గ్రామా లలో దేవాలయాలకు వదిలేసిన గో సంతతిని వేలంపాట ద్వారా అన్య మతస్తులకు అమ్ముతూ, ప్రజలు మనోభావాలను దెబ్బతీస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి, చట్టాన్ని అమలు చేసి గోవధకు కారణమౌతున్న వారిని కఠినంగా శిక్షించి గోసంతతిని కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి నాయకులు ఇనుగంటి మధుసూదన్ రావు, ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి, ఆదిమూలం విద్యాసాగర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కనుకులగిద్దె సర్పంచ్ కొమురారెడ్డి మృతి



శంకరపట్నం, జూన్ 17 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం గొల్లపల్లి గ్రామ శివారులో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో కనుకుల గిద్ద సర్పంచ్ గోపు కొమురారెడ్డి మృతి చెందారు. పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ నుండి కనుగుల గిద్దె గ్రామానికి శనివారం ఉదయం 5:30 గంటల ప్రాంతంలో వెళ్తున్న క్రమంలో గొల్లపల్లి జాతీయ రహదారిపై కారు అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ఈ ఘటనలో కొమురారెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టినట్లు కేశవపట్నం ఎస్సై దేశ్ చంద్రశేఖర్ తెలిపారు. కొమరారెడ్డి మృతి పట్ల కుటుంబ సభ్యులు, కనుకుల గిద్దె గ్రామ ప్రజలు కన్నీరు మున్నీరవుతున్నారు.

## ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు



కరీంనగర్, జూన్ 17 (మనం న్యూస్) : నగరంలోని జాన్సన్ గ్లోబల్ హై స్కూల్ , కోరా హైస్కూల్ లలో ముందస్తు ఫాదర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాన్సన్ గ్లోబల్ హైస్కూల్లో డైరెక్టర్ సింహాచలం హరి కృష్ణ మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లల బంగారు భవిష్యత్తు కు ఎలాంటి ఆటంకాలు రావద్దని వారి పిల్లలను ఆశీర్వదించడం అభినందనీయం అన్నారు. వారు వారి పిల్లల పైన పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టేందుకు స్కూల్ యజమాన్యం ఎప్పుడూ ముందు వరసలో ఉంటుందని తెలిపారు. ప్రతి పిల్లవాడి పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదువులోనూ ఆటపాటల్లోనూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకునే విధంగా తయా రు చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. అధ్యాపక బృందం తమ పిల్లలుగా భావించి ఎదుగుదల లక్ష్యంగా క్రమశిక్షణతో ఉన్నత స్థాయిలో నిలబెట్టే విధంగా పూర్తి చేస్తున్నారన్నారు. ఎస్ విజెసి విద్యా సంస్థలు, కాన్సన్ గ్లోబల్, కోరా హై స్కూల్, విద్యా సంస్థలు ఉన్నతమైన విద్యను అందించుటలో ముందుకు సాగుతుందన్నారు. అనంతరం చిన్నారులు వారి తల్లిదండ్రులకు ఫాదర్స్‌డే శుభాకాంక్షలు తెలిపారు. ఫాదర్స్‌తో చిన్నారులు ఆడుతూ పాడుతూ చేసిన సంబరాలు అంబ రాన్నంటాయి.

# దోచుకో.. దాచుకో.. నినాదంతో బిఆర్ఎస్ పాలన

- రాష్ట్రాన్ని తండ్రీ, కొడుకులు... ఇక్కడ వారి అనుచరులు నిండా దోచుకుంటున్నారు
- సీనియర్ కాంగ్రెస్ నాయకులు కెకె.మహేందర్ రెడ్డి




సిరిసిల్ల టౌన్, జూన్ 17 (మనం న్యూస్)ః దోచుకో.. దాచుకో.. అన్న నినాదంతో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన కొనసాగుతోందని, రాష్ట్రాన్ని కెసిఆర్, కెటిఆర్‌లు దోచుకుంటుంటే.. సిరిసిల్లను వారి అనుచరులు నిండా దోచుకుతింటున్నారని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కెకె.మహేందర్ రెడ్డి ఆరోపించారు. సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మంత్రి కెటిఆర్ అండదండలతో ఆయన అనుచరులు సహజ సంపదను దోచుకుంటున్నారన్నారు. శనివారం గోపాల్ రావు పల్లె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన ఆయన అనంతరం మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బిఆర్ఎస్ పార్టీని తరిమేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పాలనలో బడుల సంఖ్య కంటే బార్లు, ప్రతి ఊరిలో బెల్టుషాపుల సంఖ్యే ఎక్కువగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి సబ్సిడీలు మాయమయ్యాయని, ప్రజోపయోగమైన పథకాలను బంద్ చేసిన పార్టీని ప్రజలు బ్యాన్ చేయాల్సిన అవసరముందన్నారు. అధికార పార్టీ నాయకులు ఇక్కడి సహజ సంపదలను దోచుకుంటూ కోట్లకు పడగలెత్తుతున్నారని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం, వారి అనుచరులు మాత్రమే బాగుపడుతున్నారే తప్ప, ప్రజలకు ఒరిగిందేమీ లేదని మహేం దర్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ వస్తే నీళ్ళు, నిధులు నియా మకాలు వస్తాయని అనుకున్న ప్రజలను సిఎం కెసిఆర్ మోసం చేశారని ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాలను పక్కన బెట్టి తెలంగాణ ప్రజల మనోభావాలకు విలువిచ్చి రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో ప్రజలు అండగా నిలువాలని ఆయన పిలుపునిచ్చారు. ఒకే ఒక్క సంతకంతో లక్ష రూపాయల రుణమాఫీ, ఆరు లక్షల ఆరోగ్య శ్రీ, ఫీజు రియంబర్స్‌మెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. విత్తనాలు, వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్, నాయకులు కూతురు వెంకట్ రెడ్డి, తిరుపతి రెడ్డి, వెంకట్ రెడ్డి, నాగరాజు, మల్లారెడ్డి, సునీల్ రెడ్డి, కూతురి రాజు నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బేతిగల్‌లో చలనచిత్రం షూటింగ్

- పలు సన్నివేశాల చిత్రీకరణ
- వీక్షణకై భారీగా తరలివచ్చిన ప్రజలు




వీణవంక, జూన్ 17(మనం న్యూస్) : మండలంలోని బేతిగల్ గ్రామం లో అమ్మ ప్రొడక్షన్ బ్యానర్‌లో చొప్పదండి శాసన సభ్యుడు సుంకె రవిశం కర్ కుమారుడు దీక్షిత్ కథా నాయకుడిగా నటిస్తున్న నూతన చలన చిత్రం శనివారం చిత్రీకరించారు. కథానాయకుడు కథా నాయికపై కీలక సన్నివేశాలతో పాటు కథా నాయిక రౌడీమూకల చేతులో హత్య చేయబడిన సన్నివేషాన్ని, ఆమె మృతదేహాన్ని దహన సంస్కారాలు(అంతిమయాత్ర) చేసే తీరును దర్శకుడు చాలా చక్కగా చిత్రీకరించారు. ఈ షూటింగ్‌ను చూసేందుకు వివిధ గ్రామాల నుండి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా దర్శకుడు జిఎస్. గౌతమ్‌కృష్ణ, నిర్మాత నిమ్మల సతీష్‌లు మాట్లాడుతూ అమ్మ ప్రొడక్షన్ బ్యానర్‌లో నిర్మిస్తున్నది ఇది రెండవ చిత్రం అని క్రైంసస్పెన్స్‌తో కూడిన కథనం నేపథ్యంలో సాగే ఈ సినిమా షూటింగ్ 70 శాతం పూర్తి అయిందని, క్లైమ్యాక్స్ చిత్రీకరణ జరిపినట్లు వారు తెలిపారు. ఇందులో కథానాయికగా నవ్య శ్రీనివాస్ ,ప్రముఖ నటుడు సుమన్, సుజాత, జీవాలు ముఖ్య పాత్రలు పోషి స్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కెమెరామెన్ శివ, సహాయ దర్శ కులు సురేష్, చందు, నటులు సదాచారి ప్రభు, సర్వేశ్వర్, శ్రీను, కార్తీక్, శ్రీరాం ఐలయ్య ,టోని, వెంకటేష్ ,రమేష్, అమ్మప్రొడక్షన్స్ యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. తమ గ్రామంలో సిని మా చిత్రీకరణ తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని పలువురు గ్రామస్తులు తెలిపారు.



## పెండింగ్ స్కాలర్ షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కో- ఆర్డినేటర్ రవి గౌడ్



సిరిసిల్ల, జూన్ 17 (మనం న్యూస్)ః పెండింగ్ స్కాలర్ షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్‌లను వెంటనే విడుదల చేయా లని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో బిసి విద్యా ర్థి సంఘం రాష్ట్ర కో- ఆర్డినేటర్ ఆధ్వర్యంలో శనివారం బిసి విద్యార్థి సంఘ ంలో చేరిన పలువురు విద్యార్థులకు కండువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతనంగా చేరిన విద్యార్థులు విద్యా వ్యతిరేకనులపై పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం పట్టణ అధ్యక్షుడు రుద్ర వీణ సుజిత్, చింటూ, గూట్ల రాహుల్, పరకాల సిద్దార్థ, చింత వినయ్, కోడి రోహిత్, తడక రమణ, ప్రశాంత్, నరేష్, ఎండి. సాహెబ్, ఎండి.హసన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాకతోనే గిరిజన తండాలకు వైభవం : కలెక్టర్ శశాంక



మహబూబాబాద్, జూన్ 17 (మనం ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వం రాకతోనే మారుమూల ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న గిరిజన తండాలు సైతం సముచిత గౌరవాన్ని అందుకున్నాయని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు.శనివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని గూడూరు మండలంలోని మారుమూల గ్రామమైన మట్టేవాడలో తెలంగాణ గిరిజన ఉత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.గిరిజన ఉత్సవాన్ని పురస్కరించుకొని మట్టేవాడలో ర్యాలీ నిర్వహించారు. గిరిజనులు సాంప్రదాయ నృత్యాలతో అతిధులకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మా తండాలలో మా పరిపాలన అనే నినాదంతో 461 గ్రామపంచాయతీలు ఏర్పడగా అందులో 280 తండా గ్రామపంచాయతీలుగా ఉన్నాయన్నారు ఈ పంచాయతీలు ఎక్కువగాను 217 సర్పంచులు గిరిజనులే ఉన్నారన్నారు. ఈనెల 24వ తేదీ నుండి అటవీ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం చేపడతామన్నారు.పోడు పట్టాలకు కూడా రైతుబంధు అమలు చేస్తామన్నారు విద్యతోనే అభ్యున్నతి ఉంటుందని ఒకరు విద్యను అభ్యసిస్తే ఆ కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుంది అని సమాజం కూడా అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు చదువుతూనే ప్రతి ఒక్క రికి తల రాత మారుతుందని అన్ని రంగాల్లో కల్లా విద్యా రంగమే గొప్పదన్నారు వ్యాపారాలు చేపట్టి ఆర్థిక పురోగతి చెందాలన్నారు మహిళలు రాణించాలన్నారు ప్రజలు కోరిన విధంగా బస్సు నడిపిస్తామని ప్రజలు కూడా సహకరించి ఆర్టీసీకి ఆదాయం వచ్చేలా బస్సు లో ప్రయాణించాలన్నారు మీ ఎదుగుదల లోనే మా ఎదుగుదల ఉంటుందన్నారు. పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ప్రతి ఒక్కరికి అవసరమైన పథకాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు రైతుబంధు రైతు బీమా వంటి పథకాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు ఆరు శాతం గిరిజనులకు ఉద్యోగాలలో రిజర్వేషన్లు ఉండగా 10% వరకు పెంచుకున్నామన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి పోడు పట్టాలు పంపిణీ చేస్తామన్నారు.మహబూబాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ మట్టేవాడ, హనుమ తండా, ఊట్ల గ్రామాలు మారుమూల ప్రాంతాలలో ఉన్నాయని ఈ ప్రాంతాల ప్రజలకు పోడు పట్టాల పంపిణీ అనంతరం ఇండ్లను కూడా అందజేస్తామన్నారు.3400 మన దగ్గర జన విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యలో అదనంగా ప్రవేశాలు 390 మంది గిరిజన విద్యార్థులకు వైద్య విద్యలు అదనంగా ప్రవేశాలు ప్రభుత్వ ఉద్యోగాల్లో మెరుగైన అవకాశాలు రిజర్వేషన్ల పెంపు ద్వారా గిరిజనుల కు లబ్ది జరగనున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు ఎర్రయ్య,తాసిల్దార్ అశోక్ ,కుమార్, ఎంపీడీవో రోజా రాణి సర్పంచ్ ఈసం సంధ్య ఎంపీటీసీ ప్రవళిక ఎంపీపీ ప్రజాప్రతినిధులు అధికారులు టి ఎస్ ఎస్ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



## కులవృత్తుల రుణాల దరఖాస్తు తేదీని పొడిగించాలి

- సీపీఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్




భద్రాచలం,జూన్17 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహించే పథకంలో భాగంగా కులవృత్తులు మీద ఆధారపడి జీవించే ప్రజలకు రుణాలు మంజూరు చేసే పథకం గడువు తేదీ పెంచాలని, ఇప్పటికే చాలా మంది ఆన్లైన్ సర్వీసుల చుట్టూ తిరుగుతున్న సర్వర్ డౌన్ వల్ల చాలామంది ధ్రువీకరణ పత్రాలు ఆన్లైన్ కాలేదని, కాబట్టి కుల వృత్తుల మీద ఆధారపడి జీవించే వారికి ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహం అందాలంటే గడువు తేదీని ఒక నెల రోజులపాటు పొడిగించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్ కోరారు. అదేవిధంగా ఇట్టి ప్రక్రియ కొరకు కావలసిన కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న ఇప్పటికీ చాలామందికి భద్రాచలం మండలం అందలేదని, భద్రాచలం తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్లో ఉన్న కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తక్షణమే మంజూరు చేసి విద్యార్థులను కుల వృత్తుల మీద ఆధారపడి జీవించే వారికి జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకొని న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మారెడ్డి శివాజీ ,బత్తుల నరసింహులు,కల్లూరి శ్రీ రాము లు, అయినాల రామకృష్ణ,యువజన సమాఖ్య నాయకులు డానియల్ ప్రదీప్ ,కొలిపాక శివ, భరణి, హరీష్ తదితరులుఉన్నారు

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ



తల్లాడ జూన్ 17, ( మనం న్యూస్): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం, గోపాలపేట గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు శనివారం తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు కూల్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సహకారంతో ఉపాధి కూలీలకు వీటిని అందించమన్నారు. కూలీలు ఎండను తట్టుకోలేక అవస్థలు పడుతుంటే ఉపశమనంగా వీటిని ఉచితంగా పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల ఉపాధ్యక్షులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, రైతు సమన్వయ గ్రామ అధ్యక్షులు దుగ్గినేని సత్యనారాయణ, గోపాలపేట నాయకులు కొమ్మినేని శ్రీనివాసరావు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కోవెల కృష్ణయ్య, నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, మారెళ్ళ దేవేందర్ రావు, నున్నా చిన్న తిరుమలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన దినోత్సవ ఉత్సవాలు



పెద్దగూడూరు, జూన్ 17(మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం గిరిజన దినోత్సవ కార్యక్రమంలో భాగంగా గూడూరు మండలంలోని మట్టేవాడ గ్రామంలో వేడుకలు నిర్వహించారు. గిరిజన, ఆదివాసీ నృత్యాలు, బోనాలు, బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. ర్యాలీలో మహబూబాబాద్ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, ఎంపీ మాలోత్ కవిత, కలెక్టర్ శశాంక, జెడ్పి కో ఆప్షన్ ఎం.డి.ఖాసీం,ఎంపిపి సుజాత మోతిలాల్, సర్పంచ్ లు, ఎంపిటిసిలు, మండల గ్రామ భారాస నాయకులు, అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కెసిఆర్‌దే



గార్ల, జూన్ 17 (మనం న్యూస్): ఆదివాసి గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కే దక్కుతుందని గార్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ అన్నారు.శనివారంనాడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గార్ల మండల వ్యాప్తంగా తెలంగాణ గిరిజనోత్సవ వేడుకలను ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా గార్ల గ్రామ పంచాయతీ గండి తండాలో జరి గిన గిరిజన దినోత్సవం సర్పంచ్ బన్సిలాల్ మాటాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు సీఎం కేసిఆర్ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని గిరిజ న తండా లను,ఆదివాసీగూడెం లను గ్రామ పంచాయతీ లు చేసి పంచా యితీ ల పరిపాలన గిరిజనులకు ఇచ్చారని అన్నారు. గిరిజన జనాభా ప్రాతిపదికన విద్యా, ఉద్యోగ అవకాశాల్లో గిరిజన రిజర్వేషన్లను 6% నుండి 10% పెంచారని, గిరిజన విద్యార్థులకు గిరిజన గురుకులాలు ఏర్పాటు చేసి ఉన్నత విద్యను కెసిఆర్ అందజేసున్నారని ఆయన అన్నా రు. గిరిజనులకు విదేశీ విద్య అవకాశాలను కల్పిస్తున్నారని, గిరిజన ప్రాం తాల్లో పోషక ఆహారం కొరకు న్యూట్రిషన్ కిట్లను ఇస్తున్నారని, గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి వారిని పారిశ్రామిక వేత్తలు అవడానికి ప్రోత్సాహం ఇస్తున్నారని, గిరిజన ఆవాసాల్లో మౌళిక సదుపాయాలు క ల్పించేందుకు వేల కోట్ల రూపాయల నిధులను ఖర్చు చేస్తున్నారని అన్నా రు. గిరిజనులకు ఇంత ప్రాధాన్యత ఇస్తూ నిధులను మంజూరు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమే అని ఆ ఘనత మన సీఎం కేసిఆర్ కే దక్కుతుంది అని పేర్కొన్నారు. మనం అందరం సీఎం కేసిఆర్ కి అండ దండలు అందజేసి రాబోయే ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీకి ఘన విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరరావు, వార్డు సభ్యులు తోడేటి శ్రీనివాస్, అనిల్, ఈఒ కుమారస్వామి, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్ లు కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

## రేపు జరిగే బస్ జాతా బహిరంగ సభను జయప్రదం చేయండి

- తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక

భద్రాద్రి కొత్తగూడెం,జూన్ 17 (మనం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలందరికీ గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొన్న పేదలకు ఇంటి స్థలం పంపిణీ చేయాలని, గుడిసెలు వేసుకొన్న పేదలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని, డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్ జాతా జూన్ 19 న కొత్తగూడెం రానున్నదన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం రైల్వేస్టేషన్ వద్ద జరిగే బహిరంగ సభ ను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు గడిచినా ఇంటి నిర్మాణాలు, డబుల్ బెడ్ రూం పేదలకు సరిగా కట్టించలేదని విమర్శించారు. స్వాతంత్ర్య భారత దేశం లో ఇంకా కూడు, గుడ్డ, గూడు లేని పేదలుండటం పాలక వర్గాల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు అక్కడక్కడ నిర్మించి ఇచ్చారు,కానీ అవి పేదలందరికీ అందలేదని అన్నారు, గృహలక్ష్మి పథకం కింద పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు, దీని కోసం కేంద్ర ప్రభుత్వం పది లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం 5.5లక్షల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది పేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని, వారికి ఇంటి స్థలం 125గజాలు ఇచ్చి, ఇండ్లు మంజూరు చేయాలని వారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.- కరపత్రాలు ఆవిష్కరించిన నేతలుజూన్ 19 న కొత్తగూడెం లో జరిగే బస్ జాతా, బహిరంగ సభ జయప్రదం కోసం ప్రచురించిన కరపత్రాలను తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్,కాలంగి హరిక్రిష్ణ,బుర్ర వీరభద్రం, చింతల రమేష్ రాజారావు, వెంకన్న, నవీన్, రామకృష్ణ, నాగక్రిష్ణ,రజిత తదితరులు పాల్గొన్నారు.



## గుండెపోటు - ప్రథమ చికిత్స, సిపిఆర్‌పై అవగాహన



మధిర,జూన్ 17 (మనం న్యూస్): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున పిహెచ్సి దెందుకూరు వైద్యులు డా పృథ్వీ రాజ్ నాయక్ మరియు పారా మెడికల్ సిబ్బంది ఆధ్వర్యంలో మధిర పట్నంలో ఉన్న లైన్ డిపార్ట్మెంట్ అయిన ఎంపీడీఓ కార్యలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది ,మధిర మున్సిపాలిటీ కార్యాలయం సిబ్బందికి ఎంపీడీఓ కార్యలయంలో మీటింగ్ హాల్ నందు శనివారం ఉదయం గుండె పోటు - ప్రథమ చికిత్స అయినా సిపి ఆర్ (కార్డియో పల్మొ నరి రెసిక్టషన్ )పై ప్రత్యేక శిక్షణ ప్రాక్టీకల్ గా మానవరూపంలో ఉన్న బొమ్మ ( హ్యూమన్ బాడీ మాడ్యూల్ )ద్వారా ప్రమాదకర పరిస్థితి లో వున్నప్పుడు శ్వాస ఏ విధంగా పెంచాలి ఛాతి పై రెండు చేతులు పెట్టి టైమ్ నోట్ చేసుకొని ఎ విధంగా ఊపిరి పెంచాలి, నోటి ద్వారా శ్వాస వూదటం మొదలగు విషయాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా ఎంపీడీఓ ఎస్.కె సాలార్ సాహెబ్ , తహసీల్దార్ కృష్ణ హాజరయ్యారు. ఇది ఒక మంచి సమాజహిత కార్యక్రమం అపదలో వున్నాప్పుడు ఎదుటి వ్యక్తి కి హాస్పిటల్ కూ వెళ్లే లోపు ప్రాణపాయ పరిస్థితిలో వున్నపుడు ప్రాణం పోయటం ఈ సిపిఆర్ మంచి టెక్నిక్ అని అందరూ దీన్ని నేర్చుకొని అత్యవసర పరిస్థితిల్లో ప్రథమ చికత్స అందించాలి అని వారు తెలిపినారు. అనంతరం తహసీల్దార్ కృష్ణ తానే స్వయంగా సిపిఆర్ విధానం ప్రాక్టీకల్ గా బొమ్మ ద్వారా హాజరైన సిబ్బందికి చూపించారు. అదే విధంగా తహసీల్దార్ కార్యలయంలో తహసీల్దార్ మరియు డీటీ ద్వారా కార్యలయం సిబ్బంది తో పాటు వివధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు రెవెన్యూ కార్యలయం లో సిపిఆర్ పై సంపూర్ణ అవగాహన చేసినారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది హెచ్ ఎస్ సుబ్బలక్ష్మి, హెచ్ఎస్ లంకా కొండయ్య, హెచ్వి బి కౌసల్య, ఎఎన్ ఎమ్ వి విజయకుమారి,హెల్త్ అసిస్టెంట్ జి శ్రీనివాస్ మరియు మం డలరైతు సోదర్లు కల్యాణపు పుల్లారావుతో పాటు సామినేని జానయ్య, కుర్రా అప్పారావు, దెందుకూరు పాల ప్రసాద్, పిక్కలి పుల్లరావు, ఎంపీడీఓ కార్యలయ సూపరింటెండెంట్ రాళ్ళ బండి దేవి ప్రసాద్, సిబ్బంది తహసీల్దార్ కార్యలయం సిబ్బంది డీటీ రాజేష్, ఆర్ ఐ జయకృష్ణా,మధిర మున్సిపాలిటీ కార్యలయం సిబ్బంది, హెల్త్ అండ్ శానిటైరీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ నూతన భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

గార్ల, జూన్ 17(మనం న్యూస్): గార్ల మండల పరిధిలోని చిన్న బంజర గ్రామపంచాయతీ మజూరు అయిన గ్రామపంచాయతీ నూతన భవనానికి ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ శంకుస్థాపన చేశారు. శనివారం నాడు చిన్నబంజర గ్రామంలో ఐటీడీఏ నిధుల నుండి 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న నూతన గ్రామపంచాయతీ భవనానికి సర్పంచ్ ఉష బాలు నాయక్ అధ్యక్షతన ఎమ్మెల్యే హరిప్రియ శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ పంచాయతీ భవనాన్ని కాలయాపన చేయకుండా నాణ్యతతో త్వరాతిగతిన నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూడు శివాజీ చౌహాన్, గార్ల ఎంపిటీసి శీలంశెట్టి రమేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, రైతుబంధు మండల కార్యదర్శి పానుగంటి రాధాకృష్ణ, డిఎల్ పిఒ, ఎంపిడి రవీందర్, ఎంపిఒ రజనీ తదితరులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేష్‌కు సన్మానం



భద్రాద్రి కొత్తగూడెం జూన్ 17 (మనంప్రతినిధి): సింగరేణి కొత్తగూడెం ఏరియాలో కొత్తగూడెం ఏరియా జిఎం గా విధులు నిర్వహిస్తున్న జక్కం రమేష్ గారు బదిలీ పై కార్పొరేట్ జిఎం సిపిపి గా వెలుతున్న సందర్భంగా పివికే-5 గని మరియు ఎంవిటిసి నందు జక్కం రమేష్ ను శనివారం పివికే-5 గని మరియు ఎంవిటిసి నందు పని చేసే అధికారులు, ఉద్యోగులు మరియు యూనియన్ నాయకులు పూల మాలలతో మరియు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కొత్తగూడెం ఏరియా కు నిర్దేశించిన ఉత్పత్తి మరియు రవాణా లక్ష్యం సాధించటం లో కొత్తగూడెం ఏరియా ఉద్యోగులను ముందు ఉండి నడిపించిన జిఎం జక్కం రమేష్ గురించి మరియు కొత్తగూడెం ఏరియా కు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ఓటు జిఎం జి వి కోటి రెడ్డి, ఏజిఎం పర్సనల్ పి సామ్యూల్ సుధాకర్, ఏజెంట్ బి రవీందర్, మేనేజర్ మరియు సిఎంఓఏఐ ప్రెసిడెంట్ పాలడుగు శ్రీనివాస్, డిజిఎం ఎంవిటిసి శర్మ, సేఫ్టీ ఆఫీసర్ షాకిర్ మొహినుద్దీన్, ఎంవిటిసి ఆఫీసర్ కల్వల చంద్ర శేఖర్, పివికే-5 అధికారులు, టిబిజికెఎస్ రీజనల్ సెక్రటరీ కుసన వీరభద్రం, పివికే-5 పిట్ సెక్రటరీ చిలక రాజయ్య పివికే-5 ఉద్యోగులు, ఎంవిటిసి ఉద్యోగులు మరియు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలోని జికేఓసి గనిని పరిశీలించిన డైరక్టర్ (పి అండ్ పి)



భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 17 (మనంప్రతినిధి) : సింగరేణి కొత్తగూడెం ఏరియాలో జికేఓసి ఉపరితల గనిని సింగరేణి సంస్థ డైరక్టర్ (పిపి) జి.వేంకటేశ్వర రెడ్డి శనివారము పరిశీలించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ డైరక్టర్ (పిపి) జి.వేంకటేశ్వర రెడ్డి గారు జికేఓసి ఉపరితల గనిలోని పని ప్రదేశాలను మరియు బొగ్గు ఉత్పత్తి విధానాన్ని పరిశీలించి జికేఓసి నందు మిగిలి ఉన్న బొగ్గు మరియు ఓ.బి. లను జాగ్రతగా ఎవరికి ఎలాంటి అపాయము కలుగకుండ రక్షణ సూత్రాలను పాటిస్తూ ఉత్పత్తి చేయాలని, హైవాల్స్ స్టెబిలిటీ బలోపేతం చేసి రోజు పరిశీలిస్తూ ఉండాలని కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేష్‌కు మరియు సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరక్టర్ (పిఅండ్‌పి) జి.వేంకటేశ్వర రెడ్డితో పాటు కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేష్, పిఓ శ్రీరమేష్, మేనేజర్ ఎస్ఎస్ఆర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పాదయాత్ర కరపత్రాల ఆవిష్కరణ

- రాంపురం పాకాల యేటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని సిపిఐ పాదయాత్ర



గార్ల, జూన్ 17(మనం న్యూస్) : పాకాల యేటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర కరపత్రాలను సిపిఐ పార్టీ మండల కార్యదర్శి జంపాల వెంకన్న ఆవిష్కరించారు. శనివారంనాడు సిపిఐ కార్యాలయంలో పాదయాత్ర కరపత్రాలను ఆవిష్కరణ కార్యక్రమంలో జంపాల వెంకన్న మాట్లాడుతూ అనేక యేండ్లు పాకాల యేటిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేసున్నప్పటికి ప్రజా ప్రతినిధులు పెడ చెవిన పెడుతున్నారని అన్నారు.హామీలకు కొదువ లేదు అమలుకు దిక్కు లేదన్నట్టుగా హామీలు ఇస్తున్నారే తప్ప అమలు చేయడంలో విఫలం అయ్యారని విమర్శించారు.పాఖాల యేటి వద్ద పలుమార్లు ఆందోలనలు నిరసన దీక్షలు చేస్తున్న సందర్భంలో అటుగా వస్తున్న ఎంపీ ఎమ్మెల్యే బ్రిడ్జి మంజూరు చేస్తామని చెప్పి యేండ్లు గడుస్తుందని విమర్శించారు.ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు స్పందించాలని డిమాండ్ చేశారు.లేని యెడల భవిష్యత్తులో ప్రజా ప్రతినిధులు ఈ ప్రాంతంలో తిరగనియ్యం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాగం రమేష్, కృష్ణమూర్తి,మాగం లోకేష్,దారావత్ వీరన్న,నాగేష్,నాగరాజురంగయ్య,శివ,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లీగల్ ఎయిడ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 17 (మనంప్రతినిధి) : శనివారం కోర్ట్ హాలులో జరిగిన మానిటరింగ్ కమిటీ సమావేశంలో కొత్తగూడెం కోర్టులలో పెండింగ్‌లో ఉన్న లీగల్ ఎయిడ్ కేసుల వివరాలను మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం శ్యామ్ శ్రీ పరిశీలించారు. పెండింగ్ లీగల్ ఎయిడ్ కేసులను త్వరీత గతిన పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి భానుమతి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి పురుషోత్తం రావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి నిరంజన్ రావు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ జ్యోతి విశ్వకర్మ, నాగ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యత

- తండాల్లో స్వయం పాలన
- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- రూ.1.40 కోట్ల విలువైన నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన



ఖమ్మం, జూన్ 17(మనం బ్యూరో) : గిరిజనుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నదని, తండాలకు పంచాయతీల హోదాతో గిరిజనులకు పాలనాధికారం కల్పించిన ఘనత సిఎం కేసీఆర్ దేనని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం గిరిజన దినోత్సవం సందర్భంగా రఘునాథపాలెం మండలం లచ్చిరాం తండా, దొనబండ, మంగ్య తండా, కెవి బంజర, మూలగూడెం గ్రామం, ఎన్ వి బంజర, రజబ్ అలీ నగర్ గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి, ఒక్కో గ్రామ పంచాయతీకి రూ.20 లక్షలు చొప్పున మొత్తం రూ.1.40 కోట్ల విలువైన నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాల్లో గిరిజన మహిళలు తమ సంప్రదాయ నృత్యాలతో మంత్రి పువ్వాడకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రజబ్ అలీ నగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, తండాలకు గ్రామ పంచాయతీ హోదా కల్పించి బంజారాల చిరకాల వాంఛను నెరవేర్చారని, దీనివల్ల తండాలను గిరిజనులే సర్పంచులు, వార్డ్ మెంబర్లుగా ఎన్నికై పాలించుకుంటున్నారని తెలిపారు. రఘునాథపాలెం మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిని 37 గ్రామాలకు పెంచుకున్నామని, వాటిలో 20 తండాలను కొత్త గ్రామాలుగా మార్చి స్వయం పాలనా చేసుకునే విధంగా అవకాశం కల్పించడం జరిగిందన్నారు. నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పడిన తండాలలో రూ. 20 లక్షల చొప్పున నిధులతో నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనాలు అభివృద్ధికి బాటలు వేస్తాయని మంత్రి తెలిపారు. దేశంలోనే మరెక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బంజారాల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, హైద్రాబాద్ లో బంజారా లకు ఆత్మగౌరవం కల్పించే విధంగా ప్రభుత్వం బంజారా భవన్ నిర్మిస్తున్నదని, గిరిజనుల అభ్యున్నతే ధ్యేయంగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. అడవి బిడ్డలైన బంజారాల కష్టాలు తెలిసిన వ్యక్తిగా ముఖ్యమంత్రి కేసీఆర్, వారి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని మంత్రి గుర్తు చేశారు. ప్రతి తండాకు రోడ్డు సదుపాయం ఏర్పడిందని, 100 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగిస్తున్న గిరిజన కుటుంబాలకు ఉచిత విద్యుత్ అమలవుతోందని గుర్తు చేశారు. అన్నింటికి మించి గిరిజన బిడ్డలకు అధునాతన సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యా బోధన అందాలనే తాపత్రయంతో కొత్తగా ఎస్టీ రెసిడెన్షియల్ స్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వ సంకల్పంతో ప్రస్తుతం ప్రతి ఏటా సుమారు లక్ష మంది వరకు గిరిజన బిడ్డలు ప్రపంచంతో పోటీ పడే స్థాయిలో నాణ్యమైన విద్యను అభ్యసిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ఆరు శాతానికి పరిమితమైన గిరిజన రిజర్వేషన్ ను జనాభా ప్రాతిపదికన పది శాతానికి పెంచిన ఫలితంగా విద్యా, ఉద్యోగావకాశాలు మెరుగుపడ్డాయని అన్నారు. అన్నింటికీ మించి గిరిజన తండాల్లోని ప్రతి గుడిసె, ప్రతి ఇంటికి ప్రభుత్వం కుళాయిల బిగించి మిషన్ భగీరథ ద్వారా రక్షిత మంచినీటిని అందిస్తోందని, దీనివల్ల అడవి బిడ్డలకు విష జ్వరాలు, అనారోగ్యాల బారిన పడే పరిస్థితి దూరమయ్యిందని అన్నారు. గ్రామ పంచాయతీలకు నేరుగా నెలనెల నిధులు మంజూరు చేస్తూ మన గ్రామాలను మనమే అభివృద్ధి చేసుకునే సౌలభ్యం కలిగించ న్నారు. నేడు గ్రామాలు పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందాయని, గ్రామాల్లో



రోడ్లు, మంచినీరు, విద్యుత్, ప్రాథమిక విద్యా, ప్రాథమిక ఆరోగ్యం వంటి అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. నేడు గ్రామాలు పట్టణాలతో అభివృద్ధితో పోటీపడుతున్నాయని, అభివృద్ధి చెందిన గ్రామ పంచాయతీలను కేంద్ర ప్రభుత్వమే గుర్తించి అవార్డులు అంద జేస్తున్న స్థాయికి మన గ్రామాలు ఎదిగాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ అత్యధిక నిధులు కేటాయిస్తూ, అభివృద్ధి పనులను చేపడు తున్నట్లు మంత్రి అన్నారు. గ్రామాలలో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు, గ్రామ గ్రామాన వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డుల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి వాటిని పూర్తి చేసిందన్నారు. అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం ఇచ్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఏజెన్సీ మారుమూల గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని, తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం రహదారుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుం దన్నారు. మారుమూల గ్రామాలలో సైతం రవాణా సౌకర్యాన్ని మెరు గుపరిచేందుకు కోట్లాది రూపాయల నిధులను కేటాయించిందన్నారు. అనంతరం గిరి వికాస్ పథకం ద్వారా రైతులకు వంద శాతం సబ్సి డీతో మోటార్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, జెడ్పి సిఇఓ అప్పారావు, డీఆర్డీఓ విద్యాచందన, పీఆర్ ఇఇ కెవికె శ్రీనివాస్, రఘునాథపాలెం ఎం పిపి గౌరీ, జెడ్పిటిసి ప్రియాంక, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తదిత రులు పాల్గొన్నారు.

## ధరణితో అపరిష్కృతంగా భూ సమస్యలు పరిష్కారం

- భూ రికార్డుల్లో పేర్లు నమోదు
- వారి చెంతకు ప్రభుత్వ ఫలాలు
- పలు సమస్యలు పరిష్కరించిన ఖమ్మం కలెక్టర్



ఖమ్మం, జూన్ 17(మనం బ్యూరో): ప్రభుత్వంలో పారదర్శకత, సామర్థ్యాన్ని పెంచడంతో పాటు, భూమి రిజిస్ట్రేషన్లు, మ్యూటేషన్లు, ఆస్తుల బదిలీలకు జవాబుదారితనం, సురక్షితమైన, ప్రజలకు ఇబ్బంది లేని సేవలు అందించడానికి ధరణి పోర్టల్ రాష్ట్రంలో ప్రవేశపెట్టినారు. ధరణి పోర్టల్ లో ఖమ్మం జిల్లాలో భూ సంబంధిత విషయాల ప్రక్రియలో వేగవంతం, రైతుల భూ సమస్యలకు పరిష్కారం కలుగుతుంది. ధరణితో ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా వున్న భూ సమస్యలు పరిష్కరించబడుచున్నాయి. భూ రికార్డుల్లో పేర్లు నమోదు కాక, ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ ఫలాలు అందనటువంటి వారికి ధరణి పోర్టల్ రాకతో సమస్య పరిష్కారమై, ప్రభుత్వ ఫలాలు వారికి దక్కుతున్నాయి. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం అయ్యవారిగూడెం గ్రామ సర్వేనెం.283, 284, 285, 286, 290, 291, 292 లు గ్రామ సముహి భూములు. అట్టి భూములను గత (50) సంవత్సరాలుగా గ్రామస్తులు ఎకరము/అర ఎకరము చొప్పున సాగు చేసుకుంటున్నారు. కాని అట్టి భూములకు రైతుల పేర్లు రెవెన్యూ రికార్డులో నమోదు చేయకపోవడం చేత, ఏ విధమైన టైటిల్ లేనందున ప్రభుత్వం నుండి రైతుబంధు, రైతుభీమా, ఋణమాఫీ తదితర లబ్ధి ఏమి ఈ రైతులు పొందడం లేదు. ఇట్టి విషయం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ దష్టికి రాగా, ఈ సమస్యను ''బల్క్ ఇష్యూ''లో చేర్చి ప్రతిపాదనలు సమర్పించవలసినదిగా ఆదేశించారు. అట్టి ఆదేశాల ప్రకారము (117) మంది రైతులకు 81.25 ఎకరాలకు అసైన్మెంట్ పట్టాలు మంజూరు చేసి వారందరి పేర్లు రెవెన్యూ రికార్డుల్లో చేర్చుట వలన, ప్రభుత్వం నుండి రైతుబంధు, రైతుభీమా, ఋణమాఫీ వంటి అన్ని లబ్ధి ఫలాలు పొందేందుకు వీలుకలిగినది. రైతులకు ఈ ధరణి పోర్టల్ ద్వారానే న్యాయం కలిగిందని, ధరణితోనే సాగులో వున్న భూములకు హక్కులు పొందగలిగామని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే ఇదే ఎర్రుపాలెం మండలంలోని జమలాపురం గ్రామంలో 1974 సంవత్సరములో (130) సభ్యులతో హరిజన /లంబాడ ఫామింగ్ కో ఆపరేటీవ్ సొసైటి ఏర్పాటు చేసియున్నారు. సొసైటీ సభ్యులు సమిష్టి వ్యవసాయం చేసుకొనుటకు గాను 150 ఎకరాలు అసైన్మెంట్ పట్టాను అప్పటి మధిర తహశీల్దారు ఇచ్చియున్నారు. కమిటి అట్టి భూమిని సభ్యులు 0.20 గుంటల చొప్పున పంచుకొని వ్యవసాయం చేస్తున్నారు. లబ్ధిదారుల పేర్లు రెవెన్యూ రికార్డుల యందు నమోదు కాకపోవడం చేత ప్రభుత్వం నుండి వచ్చే రైతుబంధు, రైతుభీమా, ఋణమాఫీ తదితర ఫలాలు లబ్ధి పొందలేకపోయారు. ఇట్టి విషయము జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ సమస్యను బల్క్ ఇష్యూగా గుర్తించి వెంటనే ప్రతిపాదనలు సమర్పించవలసినదిగా కలెక్టర్ ఆదేశించారు. 56 ఎకరాలకు గాను (123) మంది సొసైటీ సభ్యులకు అసైన్మెంట్ పట్టాలను మంజూరు చేయడం జరిగినది. లబ్ధిదారులకు ఈ-పాస్పుస్తకాలు వచ్చాయి. 50 సంవత్సరాల నుండి పెండింగ్ వున్న సమస్యకు ధరణి పోర్టల్తో పరిష్కారం లభించింది. రైతులు ఈ ధరణి ద్వారానే తమకు పట్టాలు వచ్చినట్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఎర్రుపాలెం మండలం అయ్యవారిగూడెం, జమలాపురం గ్రామ రైతుల బల్క్ ఇష్యూను పరిష్కరించి రైతులకు భూమిహక్కు పత్రాలను తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 10న సుపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ లింగాల కమలరాజుతో కలిసి అందజేశారు. ధరణి పోర్టల్తో భూ సమస్యకు మార్గం సుగుమమయి, అన్ని ప్రయోజనాలకు అర్హులు కావడంతో రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

## భద్రాద్రి జిల్లాకు జల సంరక్షణలో జాతీయస్థాయిలో అవార్డు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హర్షం
- రాజధాని ఢిల్లీలో అవార్డు స్వీకరించిన సర్పంచ్ కార్యదర్శిలు



భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 17 (మనం ప్రతినిధి) : జల సంరక్షణ చర్యల్లో దేశంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం జగన్నాధపురం గ్రామ పంచాయతి ఎంపికైంది. శనివారం ఢిల్లీలో ఉపరాష్ట్రపతి జగదీప్ దంకర్ చేతుల మీదుగా సర్పంచ్, కార్యదర్శి అవార్డ్ ను స్వీకరించారు.జల సంరక్షణలో జగన్నాథపురం గ్రామ పంచాయతీకి జాతీయస్థాయిలో అవార్డు సాధిం చడం పట్ల జిల్లా కలెక్టర్ అనుదీప్ హర్షం వ్యక్తం చేశారు. జాతీయస్థాయిలో జల్ సమృద్ భారత్, జల సంపన్న భారత్ పేరుతో దేశవ్యాప్తం గా చేపట్టిన డ్రైవ్ లో జల సంరక్షణ చర్యలకు ఈ అవార్డు సాధించినట్లు చెప్పారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ 11 కేటగిరీలలో 41 మంది విజేతలను ప్రకటించగా జల సంరక్షణలో ఉత్తమ గ్రామ పంచాయతీగా జగన్నాధపురం గ్రామ పంచాయతీ ఎంపికైనట్లు చెప్పారు.జల సంరక్షణ చర్యలకు దేశంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా జగన్నాధపురం గ్రామ పంచాయతి నిలిచినట్లు చెప్పారు. శనివారం ఢిల్లీలో ఉపరాష్ట్రపతి జగదీ ప్ ధంఖర్ చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ గడ్డం భవాని, కార్యదర్శి షేక్ ఇబ్రహీం ఈ అవార్డ్ అందుకున్నట్లు ఆయన చెప్పారు. మరోసారి మన జిల్లా జాతీయ స్థాయిలో జల సంరక్షణలో మొదటి స్థానం సాధించ డం పట్ల కృషి చేసిన ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ యంత్రాంగానికి, సహకరించిన ప్రజలను ఆయన అభినందించారు.శనివారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ ప్లీనరీ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డులు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రశంసా పత్రం ట్రోఫీతో పాటు నగదు బహుమతులు అందుకున్నట్లు ఆయన చెప్పారు. జలవనరులు, నదుల అభివృద్ధి మరియు గంగా పునరుజ్జీవన శాఖ అధ్వర్యంలో 2018 నుండి ఈ జల, నీటి వనరుల నిర్వహణ అవార్డులను అందజేస్తున్నారని చెప్పారు. ఇవి వరసగా 4వ జాతీయ జల అవార్డులు. జల సంరక్షణ చర్యలపై దేశవ్యాప్తంగా చేపట్టిన డ్రైవ్లో నీటి సంరక్షణ ప్రయత్నాలను ప్రోత్సాహించేందుకు కేంద్ర ప్రభుత్వం అవార్డులు అందచేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇది నీటి ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి మరియు ఉత్తమ నీటి వినియోగ పద్ధతులను అవలంబించేలా వారిని ప్రేరేపించడానికి దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.

## బ్యాంకులో ఇన్సూరెన్స్‌పై అవగాహన సదస్సు

- రుణాలను రెన్యువల్ చేయించుకోండి : ఎంపీపీ



తల్లాడ, జూన్ 17(మనం న్యూస్): తల్లాడ మండల పరిధిలో బాలపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం రాత్రి జరిగిన అవగాహన సదస్సుకు బ్యాంకు మేనేజర్ శివ సతీష్ ఖాతాదారులకు బ్యాంకు నుండి అందిస్తున్న ఇన్సూరెన్స్ గురించి ఖాతాదారులకు వివరించారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి 436 రూపాయలు ప్రధానమంత్రి జీవన సురక్ష 20 రూపాయలు ఇన్సూరెన్సును ప్రతి ఖాతాదారుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ చాలా మంది రైతులు తీసుకున్న పంట రుణాల విషయంలో అవగాహన లోపం వల్ల వడ్డీ ఎక్కువ చెల్లించాల్సి వస్తుందని తప్పనిసరిగా బ్యాంకులు అప్పు తీసుకున్న ప్రతి రైతు సంవత్సరంలో ఒకసారి రెన్యువల్ చేయించుకోవాలని సూచించారు బ్యాంకులు అందిస్తున్న ఇన్సూరెన్స్ వల్ల రెండు లక్షల రూపాయలు వరకు చనిపోయిన వ్యక్తికి వస్తాయని ప్రతి ఖాతాదారుడు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేరాలని కోరారు సర్పంచ్ కె.వి నరసింహారావు రైతులకు గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు 18 సంవత్సరాల నుండి ఇన్సూరెన్స్ లో చేరవచ్చని బాలంపేట గ్రామపంచాయతీలో అందరి ఖాతాదారులను ఇన్సూరెన్స్ లు చేర్పించడం కోసం కృషి చేస్తానని బ్యాంకు మేనేజర్ కు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు బ్యాంకు మేనేజర్ శివ సతీష్ సర్పంచి కె వి నరసింహారావు ఉప సర్పంచ్ పూర్ణ కంటి వెంకటేష్ ఖాతాదారులు గజ్జల మోహన్ రావు నంద్యాల పుల్లయ్య పులి నాగయ్య పడాల సత్యం గుడిపల్లి గోవిందు పులి నిర్మల పడాల రాధమ్మ గ్రామంలో ఖాతాదారులు హాజరయ్యారు

## రూ.40 లక్షలతో అభివృద్ధి పనులు

- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



దమ్మపేట, జూన్ 17(మనం న్యూస్) : మండలంలోని సీతారాంపురం, అల్లిపల్లి గ్రామాల్లో ఒక కోటి 60 లక్షల రూపాయలతో 8 భవనాల నిర్మాణాల పనులకు అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు శనివారం శంకుస్థాపన చేశారు తదనంతరం గ్రామస్థులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సతారాం పురం గ్రామంలో గ్రామస్థులు మాట్లాడుతూ అన్ని వీధుల్లో సీసీ రోడ్లు పోసి ప్రధాన సమస్యను తీర్చారని, అలాగే గుండెపట్వా రీవుడెం – సీతారాంపురం రోడ్డు కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు పరిష్కరించడం తన బాధ్యత అని, దాదాపుగా అన్ని వీధుల్లో సీసీ రోడ్లు పోయడం జరిగిందనీ మిగిలి ఉన్న వీధుల్లో కూడా త్వరలో నిర్మాణం చేపడతానని గుండెపట్వారీవుడెం – సీతా రాం పురం 1కోటి రూపాయలతో బిటి రోడ్డు మంజూరు చేయడం జరిగిందని టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందని త్వరలో పనులు ప్రారంభించనున్నారని తెలిపారు. అల్లిపల్లి గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలో అన్ని వీధుల్లో సీసీ రోడ్లు అయిపోయాయని ఈరోజు పంచాయతీ భవనం కూడా వచ్చిందని మెచ్చా నాగేశ్వరరావు వచ్చాకే గ్రామంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగిందనీ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వర రావు,ఎంపీపీ సోయం ప్రసాద్,వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరరావు, సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు, నాయకులు,మహిళ నాయకురా ల్లు,వార్డ్ మెంబర్ లు,అధికారులు ఎమ్మార్వో ఎం స్వామి ఎండిఓ నాగేశ్వరరావు ఎస్సై రవికుమార్ ,గ్రామస్థులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణకు పరామర్శ



భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 17 (మనంప్రతినిధి) : టిబిజికెఎస్11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ తల్లి ఈ మధ్య మరణించిన సందర్భంగా వారి ఇంటికి వెళ్లి కాపుకృష్ణ తల్లి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమర్పించి కాపుకృష్ణ కుటుంబ సబ్యులకు టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు బి వెంకట్రావు సానుభూతి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రీజనల్ సెక్రెటరీ కూసాని వీరభద్రం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్, కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ముప్పాని సోమిరెడ్డి, మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ వుకంటి ప్రభాకర్ రావు, సెంట్రల్ కమిటీ సభ్యులు విప్లవ్, జీఎం కమిటీ మెంబర్ జోసెఫ్, జె బి మోహన్, పిట్ సెక్రటరీలు చిలక రాజయ్య, బోరింగ్ శంకర్, గౌస్, జనరల్ సెక్రెటరీ రాహుప్, సూరిబాబు, సూరజ్, తిరుపతి, శ్రీనివాస్ గౌడ్, షరీఫ్,సత్యనారాయణ, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఉచితంగా న్యాయ సహాయం అందాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి



భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 17 (మనంప్రతినిధి): అగ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా ప్రతి రైతుకు ఉచితంగా న్యాయ సహాయం అందాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి భానుమతి అన్నారు. శనివారం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాల్ లో శిక్షణ పొందిన పారా లీగల్ వాలంటర్స్ తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన నాలుగు అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా శిక్షణ పొందిన పారా లీగల్ వాలంటీర్స్ ఉత్తమ ప్రదర్శన కనబరచాలని తెలిపారు. వారి పనితీరును మరియు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న వేళ రైతులకు నకిలీ విత్తనాలు, పురుగు మందుల బెడద లేకుండా రైతు చట్టాల పట్ల రైతులకు అవగాహనా కల్పించాలని తెలిపారు. డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, శిక్షణ పారా లీగల్ వాలంటీర్స్ బి.రాజమణి, ఖండేల్వాల్, వెంకటరమణా రెడ్డి , హిమామ్ కిషోర్, రమేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

## హార్వెస్ట్ రవి మారుత్‌కు మాతృవియోగం



ఖమ్మం, జూన్ 17(మ నం న్యూస్) : ఖమ్మం జిల్లా ప్రము ఖ విద్యాసం స్థల కరెస్పాండెంట్ రవిమా రుత్ పోపూరి సుబ్బమ్మ శని వారం తన స్వగృహంలో వయోభారంతో కన్నుమూ శారని 'హార్వెస్ట్' గ్రూపు ఆ ఫ్ విద్యాసంస్థల యాజమా న్యం, సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు జిల్లా యడ్లపాడుకు చెందిన పోపూరి సుబ్బారావుతో వీరికి వివాహమైంది. ఇద్దరు మగపిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు వీరి సంతానం. పెద్ద కుమారుడు ప్రసాదరావు లెక్చరర్‌గా పని చేయగా, ప్రముఖ స్త్రీవాద రచయిత్రి, కవయిత్రి ఓల్గా వీరి చిన్న కుమార్తె. రవిమారుత్ చిన్న కుమారుడు. ప్రముఖ గైనకాలజిస్ట్ పి.ఆనందవాణి వీరి చిన్న కోడలు. కుటుంబ అభ్యున్నతికి, అభివృద్ధికి ఎనలేని కృషి చేసి తన సంతానాన్ని ఉన్నత దశలో ఉంచిన వీరు నేడు వయోభారంతో కన్నుమూశారు. పట్టణ ప్రముఖులు, వివిధ రాజకీయ నేతలు, కుటుంబ సభ్యులు వారి పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. హార్వెస్ట్ గ్రూఫ్ ఆఫ్ విద్యాసం స్థల ప్రిన్సిపాల్ ఆర్.పార్వతిరెడ్డి, విద్యాసంస్థల సిబ్బంది తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వెంకటాపురంలో గిరిజన దినోత్సవ వేడుకలు

మధిర, జూన్ 17(మనం న్యూస్): తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గిరిజన దినోత్సవాన్ని మధిర మండల పరిధిలోని వెంకటాపురం గ్రామం నందు గ్రామ సర్పంచ్ ధీరవత్ లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రూ 40000 వేల సొంత ఖర్చులతో గ్రామంలో గిరిజన దిమ్మ ఏర్పాటుచేసి దిమ్మపై జెండా సర్పంచ్ లక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దీరావత్ లక్ష్మిని శాలువాతో గ్రామస్తులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ హరి క్రాంతి కిరణ్, వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జెండర్లను సాటి మనుషులుగా గౌరవించాలి

• హైకోర్టు న్యాయమూర్తి శ్రీసుధ




నిజామాబాద్, జూన్ 17 (మనం న్యూస్): ట్రాన్స్ జెండర్లను సాటి మనుషులుగా గుర్తిస్తూ వారి పట్ల గౌరవప్రదంగా వ్యవహరించాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.శ్రీసుధ హితవు పలికారు. జిల్లా కోర్టు భవన సముదాయంలో న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్లు, సెక్స్ వర్కర్లకు పోస్టల్ శాఖ ద్వారా అమలవుతున్న గ్రూప్ ఆక్సిడెంటల్ పాలసీ బాండ్ లను శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీసుధ ట్రాన్స్ జెండర్ల సమస్యలను హృద్యంగా చిత్రీకరిస్తూ అష్ట గంగాధర్ రూపొందించిన వీడియోతో కూడిన పాటను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ల పట్ల వివక్ష చూపడం ఎంత మాత్రం తగదని, రాజ్యాంగంలో కూడా ఇదే విషయం ప్రస్తావించబడిందన్నారు. ట్రాన్స్ జెండర్లను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తూ, వారికి సమాన అవకాశాలు లభించేలా కృషి చేయాలన్నారు. పోస్టల్ శాఖ ద్వారా కేవలం 399 రూపాయల ప్రీమియం తో 10 లక్షల రూపాయల ప్రమాద బీమాతో పాటు ఇతర అనేక ప్రయోజనాలు కలిగి ఉన్న గ్రూప్ ఆక్సిడెం టల్ పాలసీ గార్డ్ ను ట్రాన్స్ జెండర్లు, సెక్స్ వర్కర్లకు వర్తింపజేయడం అభినందనీయమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధులను ప్రశంసించారు. ఇతర సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ డీ.ఎల్.ఎస్.ఏ ముందంజలో నిలుస్తోందని కొనియాడారు. భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సాంకేతిక అభివృద్ధి కారణంగా నేటి సమాజంలో అనేక మంది పోస్టల్ శాఖను మర్చిపోయారని, ఫలితంగా ఆ శాఖ ద్వారా అమలవుతున్న ప్రమాద బీమా వంటి ప్రయోజనాలను పొందలేకపోతున్నారని అభిప్రాయపడ్డారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ ప్రయోజనాలు అందిస్తున్న పోస్టల్ శాఖ ప్రమాద బీమా పాలసీ గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా చూడాలని అధికారులకు సూచించారు. జిల్లా జడ్జి కె.సునీత మాట్లాడుతూ, ట్రాన్స్ జెండర్లు, సెక్స్ వర్కర్లకు ఏదైనా మేలు చేకూర్చా లని తలంపుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. దాతలు ముందుకు వచ్చి సుమారు రూ. 30 వేలు విరాళం అందించగా, దానిని ప్రీమియం కోసం వెచ్చిస్తూ 50 మంది ట్రాన్స్ జెండర్లు, సెక్స్ వర్కర్లకు ఉచితంగా బీమా బాండ్లు అందల్లా న్యాయసేవ అధికార సంస్థ జేయడం జరిగిందన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సహకరిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం హైకోర్టు జడ్జి న్యాయాధికారులతో భేటీ అయ్యి పలు అంశాలపై చర్చించారు.

**జడ్జికి ఘన స్వాగతం :**




హైకోర్టు జడ్జి బి.శ్రీసుధ శనివారం నిజామాబాద్ పర్యటనకు హాజరైన సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు.ముందుగా ఆమె స్థానిక రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహం వద్దకు చేరుకోగా, జిల్లా జడ్జి కె.సునీత, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా, ట్రైనీ అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి, నిజామాబాద్ ఆర్డీవో రవి, అదనపు సీ.పీ మధుసూదన్ రావు, జిల్లా న్యాయ సేవాదికార సంస్థ కార్యదర్శి పద్మావతి, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు రాజేందర్ రెడ్డి, ఆయా శాఖల జిల్లా అధికారులు, న్యాయ శాఖ అధికారులు, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా జడ్జి, కలెక్టర్, అదనపు కలెక్టర్లతో హైకోర్టు న్యాయమూర్తి అతిథి గృహంలో కొద్దిసేపు భేటీ అయ్యారు. అంతకు ముందు ఆమె పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.

## అవార్డు అందుకోవడం అదృష్టం

• మేయర్, కమిషనర్



నిజామాబాద్ జూన్ 17 (మనం న్యూస్):హరితహారం నిర్వహణలో ఉత్తమ నగరంగా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంపిక కావడం అదృష్టంగా భావిస్తున్నామని నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్, మున్సిపల్ కమిషనర్ చిత్రమిత్ర అన్నారు. శనివారం వారిద్దరు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్త కు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.పట్టణ ప్రగతి దినోత్సవం లో భాగంగా అర్బన్ డే ని పురస్కరించుకుని హైదరాబాద్ లో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అవార్డులను అందుకోవడం చాలా ఆనందంగా ఉందని వారన్నారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా కృషి,పట్టుదలతో నగరం లో 20 కిలో మీటర్ల మేర సెంటర్ మీడియన్ లైట్లు, చెట్లు, పార్కులు పచ్చదనంతో ప్రకృతి రమణీయంగా మారడంతో నిజామాబాద్ నగరానికి హరితహారం నిర్వహణ లో అవార్డు రావడం పట్ల నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ ,మున్సిపల్ కమిషనర్ కు.చిత్రా మిశ్రా నుడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి ,బిఆర్ఎస్ కార్పొరేటర్ లు,నాయకులు క్యాంపు కార్యాలయం లో అభినందనలు తెలియచేశారు.

## గ్రంథాలయ భవనానికి భూమి పూజ



భీంగల్, జూన్,17 (మనంన్యూస్): భీంగల్ మండలంలోని బడా భీంగల్ ఉన్నత పాఠశాలలో గట్టు రాజేశ్వర్, గట్టు రవిల తల్లిదండ్రులు రాజామణి, నన్నయ్య ల జ్ఞాపకార్థం సుమారు 6 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన గ్రంథాలయ భవన నిర్మాణ పనులను డిఇవో ఎన్‌వి.దుర్గాప్రసాద్ శనివారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల దాతృత్వాన్ని అభినందించారు. గ్రామంలోని దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ప్రధానోపాధ్యాయులు ఆరె రమేష్ సభాధ్యక్షులుగా, గట్టు ఈశ్వర్ సమన్వయకర్త గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ బొడ్డు రాజశేఖర్, సర్పంచ్ సంజీవ్, ఉప సర్పంచ్ కుమ్మరి బాల్ రెడ్డి, ముల్గురి గణేష్, పంచాయతీ కార్యదర్శి గంగాధర్, వి డి సి చైర్మన్ వెల్దుర్తి కిషన్, సుంకరి రాజన్న, రాగుల మోహన్, ప్రణయ్, దాతల కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గిరిజన దినోత్సవం

భీంగల్, జూన్ 17 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని గిరిజన గ్రామ పంచాయ తీ తండాల్లో గిరిజన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మహిళలు, యువకులు బంజార నృత్యాలు చేసుకుంటూ సేవాలాల్ మహరాజ్ భోఘ్ భండార్ కార్యక్రమం జరుపుకున్నారు. ఇందులో భాగంగా రహత్ నగర్ గ్రామపంచాయతి లో నిర్వహించిన గిరిజన దినోత్సవ వేడుకల్లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నాగోరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా బంజారా సేవా సంఘ్ మండల అధ్యక్షుడు బాదావత్ శర్మ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే కెసిఆర్ ఆధ్వర్యంలో గిరిజనులకు ఆత్మగౌరవం, ధైర్యం, స్థైర్యం పెరిగిం దన్నా రు. గిరిజనుల ఆరాధ్య దైవం సంత శ్రీ సేవాలాల్ మహారాజ్ జన్మదిన కార్యక్రమాన్ని అధికారికంగా జరుపుకునే అవకాశాన్ని కల్పిం చిన మానవతావాది కెసిఆర్ అని కొనియాడారు. గిరిజన తండాలను, గూడాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి మా తండాలను మే మే పరిపాలించుకునే విధంగా అవకాశం కల్పించిన ఘనత కేసీ ఆర్‌ద న్నారు. బాల్కొండ నియోజకవర్గంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చేసిన అభివృద్ధికి గిరిజన తండాలే నిదర్శనమన్నారు. 2015- 16వ సంవత్సరంలో 22 తండాలకు రెండు కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్ల ఒకే రోజు శంఖుస్థాపన చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నిర్మల భూపతి నాయక్, ఎంపీటీసి సభ్యులు ముడావత్ గోవింద్ నాయక్, సొసైటీ చైర్మన్ మాలవత్ వేంకటేష్ నాయక్ ఉప సర్పంచ్ లాకావత్ తిరుపతి నాయక్, తాండ నాయకులు భూక్య జవహర్లాల్ నాయక్ బాదవత్ ఏమాజీ నాయక్ ,బాలు నాయక్ బాబులాల్వ నాయక్ జరుపుల రాములు నాయక్ దొంతుల నర్సయ్య సోబి నాయక్ పాల్గొన్నారు.

## జూన్ 21న జాబ్ మేళా నిర్వహణ

పెద్దపల్లి, జూన్ 17 (మనం ప్రతినిధి) : జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించులకు ఈ నెల 21 న బుధవారం రోజున జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నాట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయ్ కుమార్ వి ఏజెన్సీ రిక్రూటర్ అండ్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎల్ఐసీ ఆఫ్ ఇండియా పెద్దపల్లి నందు గల 25 ఆర్‌సిఏ పోస్టులకు గాను 18 నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగి అర్హత, ఆసక్తితగల నిరుద్యోగ యువతీ,యువకులు పూర్తి సమాచారం, సర్టిఫికేట్ జిరాక్స్ కాపీలతో బస్టాండ్ దగ్గర గల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో ఈ నెల 21 ఉదయం 11 గంటలకు నిర్వహించు జాబ్ మేళాకు హాజరుకావాలని, 25 ఆర్‌సి ఏ పోస్టులకు పదవతరగతి పాసైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపికైన వారు పెద్దపల్లి జిల్లాలో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 8985336947,9502642441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

# ఎసిబికి చిక్కిన తెలంగాణ యూనివర్సిటీ విసి




• రూ.50 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం

డిచ్ పల్లి జూన్ 17, (మనం న్యూస్): తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రవీందర్ గుప్తా ఎసిబికి చిక్కాడు. ఇంతవరకు పలువురిపై ఆరోపణలు గుప్పించడమే కాకుండా వివాదాస్పదునిగా వార్తల్లోకెక్కిన ఆయన నిజస్వరూపం ఎసిబి దాడుల్లో తేటతెల్లమైంది. ఆర్మూర్‌లోని నరేంద్ర కళాశాల నిర్వాహకుల నుంచి 50 వేల రూపాయల లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు శనివారం ఆయనను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎసిబి అధికారులు నిర్వహించిన సోదాల్లో విస్తుపోయేలా ఆయన ఆస్తుల వివరాలు వెల్లడయ్యాయి. ఆయన చేసిన లీలలు అన్నీ ఇన్నీ కావని తేలింది. రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా ఆయన లెక్కలేనన్ని ఆస్తులు కూడబెట్టుకున్నట్లు తెలిసింది. వందల కోట్ల రూపాయల ఆస్తుల వివరాలను లెక్కించడానికి సదరు ఎసిబి అధికారులు, సిబ్బంది మల్లగుల్లాలు పడుతున్నారు. తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా విధులు నిర్వహిస్తోన్న రవీందర్ గుప్తా ఇటు సిబ్బందితో పాటు అటు విద్యార్థుల పట్ల అనుచితంగా వ్యవహరించి తీవ్ర విమర్శలకు గురయ్యాడు. ఈ నేపథ్యంలో ఆయన అనుసరిస్తున్న వైఖరిని గ్రహించిన రాష్ట్ర ప్రభుత్వం రవీందర్ గుప్తాను బర్తరఫ్ చేయాలని సూచిస్తూ గవర్నర్ తమిళ సైకి సిఫారసు చేసింది. ఇది గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న సమయంలోనే సదరు విసి తాను తీసుకున్న గొయ్యిలో తానే పడ్డట్లుగా వ్యవహరించారు. కళాశాల నిర్వాహకుల వద్ద నుంచి 50 వేల రూపాయల లంచం తీసుకుంటూ సాక్షా ్యలతో సహా ఎసిబికి చిక్కాడు. ఈ తతంగంతో తీగ లాగితే డొంకంతా కదిలినట్లు ఆయన నిర్వహించిన అవినీతి కార్యకలాపాల చిట్టాను సదరు అధికారులు ఒక్కటొక్కటిగా బయటకు తీసే పనిలో పడ్డారు.

**విద్యార్థి, ఉద్యోగ సంఘాల హర్షం:**

విసి రవీందర్ గుప్తా ఎసిబికి పట్టుబడడం పట్ల విద్యార్థి, ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఇంత కాలం తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా, యూనివర్సిటీ ప్రతిష్టకు భంగం కలిగే విధంగా వ్యహరించిన ఆయనకు తగిన శాస్తి జరిగిందని వ్యాఖ్యానిసున్నారు. రవీందర్ గుప్తా ఎసిబికి పట్టుపడకపోతే తెలంగాణ యూనివర్సిటీలోని విద్యార్థుల భవిష్యత్తు అయోమయంలో ఉండేదని విద్యార్థి సంఘాల నాయకులు తో పాటు జిల్లా వాసులు బహిరంగ చర్చించుకుంటున్నారు. ఎసిబి జరిపిన దాడుల వల్ల విద్యార్థులు, ఉద్యోగస్తులు, సిబ్బందికి న్యాయం జరుగుతుందని భావిస్తున్నారు. గత ఆరు మాసాలుగా విసిపై పలు ఆరోపణలు వచ్చినప్పటికీ, తనను ఎవరు ఏం చేయలేరనే ధీమాతో విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేసేవాడని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపణలు చేస్తున్నారు. గత వారం రోజుల క్రితమే విద్యార్థి సంఘాల నాయకులు ఏకంగా యూనివర్సిటీ బయటకు వచ్చి తమకు సరిగా బువ్వ పెట్టడం లేదని రోడ్డుపైకి ఎక్కిన విషయం తెలిసిందే. విసికి సంబంధించిన ప్రతి ఒక్క విషయంపై సంబంధిత అధికారులు సంపూర్ణంగా విచారణ జరిపి న్యాయపరంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం.. రాగి తీగ చోరీ







ఆర్మూర్, జూన్ 17( మనం న్యూస్): గుర్తు తెలియని దుండగులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం చేసి అందులోని విలువైన రాగి తీగను చోరీ చేసిన ఘటన మాక్లూర్ మండలం అడవిమామిడిపల్లి గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం అడవి మామిడిపల్లి గ్రామ శివారులోని వ్యవసాయ పొలం వద్ద ఉన్న 25 కేవీ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను గుర్తు తెలియని దుండగులు ఆదివారం రాత్రి ధ్వంసం చేసి అందులోని 40 వేల రూపాయల విలువైన రాగి తీగను చోరీ చేశారు. సోమవారం ఉదయం అటుగా వెళ్లిన పశువుల కాపర్లు ట్రాన్స్ ఫార్మర్ లోని రాగి తీగ చోరీకి గురైనట్లుగా గుర్తించి బాధిత కౌలు రైతు విఠల్ కు తెలియజేశారు. తక్షణమే కౌలు రైతు విద్యుత్ అధికారులకు సమాచారం అందజేశారు. ఈ విషయంపై స్థానిక పోలీసు అధికారులకు గత నాలుగు రోజుల క్రితం పిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం గమనార్హం.

## ఎమ్మెల్యే హత్యకు కుట్ర పన్నిన వారిపై కేసు నమోదు చేయాలి

• ఎసిపికి బిఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు



బోధన్, జూన్ 17(మనం న్యూస్): బోధన్ శాసనసభ్యులు షకీల్ పై హత్యాయత్నానికి కుట్ర పన్నిన ఎంఐఎం, బిఆర్ఎస్ కౌన్సిలర్లపై అందుకు ప్రణాళిక రచించిన బోధన్ మున్సిపల్ చైర్మన్ భర్త శరత్ రెడ్డి పై కుట్ర కేసు నమోదు చేయాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్,మార్కెట్ కమిటీ చైర్మన్ విఆర్ దేశాయ్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం బోధన్ ఎసిపికి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం పట్టణంలోని రెంజల్ బేస్‌లోని ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఓ కార్య క్రమం లో పాల్గొనడానికి వెళ్లిన ఎమ్మెల్యే షకీల్ పై ఎంఐఎం కౌన్సిలర్లు నవీద్ రజా, అల్తాఫ్ లు మారణాయుధాలతో హత్య యత్నానికి ప్రయత్నం చేశారని వినతి పత్రం లో పేర్కొన్నారు. వీరి పై హత్యాయత్నాం కేసు నమోదు చేయాలని కోరారు. ఎంఎల్ఏ పై హత్యాయత్నానికి ప్రత్నించిన వారికి సహకరించిన బోధన్ మున్సిపల్ చైర్మన్ భర్త శరత్ రెడ్డి పై బీఆర్ఎస్ కౌన్సిలర్ మీర్ నజీర్ అలీ, షర్ఫుద్దీన్ లపై పిడి యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# అడవి బిడ్డల కలను సాకారం చేసిన ఘనత కెసిఆర్‌దే

• ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



మాక్లూర్, జూన్17 (మనం న్యూస్): 'మా తండాలో మా రాజ్యం' అన్న నినాదంతో ఏండ్ల తరబడి పోరాడిన అడవిబిడ్డల కలను సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మాక్లూర్ మండలం అమ్రాద్ తండా గ్రామంలో శనివారం జరిగిన గిరిజన దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత గిరిజన సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం ఇప్పటి వరకు 53 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఈ స్థాయిలో గిరిజనుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించిన దాఖలాలు లేవన్నారు.గిరిజనుల ఆత్మ గౌరవం ప్రతీకలుగా బంజారాహిల్స్ లో రూ.24.68 కోట్లతో ఆదివాసీ భవన్, రూ.24.43 కోట్లతో బంజారా భవన్ ను నిర్మించినట్టు ఆయన అన్నారు. రూ.121.86 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 58 గిరిజన భవనాల నిర్మాణం చేపట్టిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. 12 ఎస్ టీ నియోజకవర్గాల్లో కోటి రూపాయల చొప్పున ఖర్చు చేసి గిరిజన భవనాల నిర్మాణం జరిగిందన్నారు. 3467 గిరిజన ప్రాంతాలకు రూ.221 కోట్లతో వ్యవసాయ విద్యుత్ సరఫరా జరుగుతోంది. గిరిజన విద్యార్థుల కోసం 92 ప్రత్యేక గురుకులాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తెలంగాణ ఉద్యమ కార్యాచరణ లో భాగంగా ఒక గిరిజన తండాలో బస చేసిన కేసీఆర్ బిడ్డ పెళ్లి చేయడానికి ఒక కుటుంబం పడుతున్న బాధల వేదనలోనుంచి పుట్టిందే కల్యాణ లక్ష్మి స్కీమ్ అని జీవన్ రెడ్డి చెప్పారు. స్వరాష్ట్రంలోనే గిరిజనుల అభివృద్ధి సాధ్యపడిందన్నారు. గిరిజన తండాలు, గూడేలను గ్రామ పంచాయతీలుగా మార్చడం వల్ల రాష్ట్రంలో 3146 గ్రామ పంచాయితీలకు గిరిజనులే సర్పంచులుగా ఉండటం గొప్ప విషయమన్నారు. గిరిజన గ్రామాల్లో రూ. 243.20 కోట్లతో గ్రామపంచాయతీ భవనాలు నిర్మించారని, ఇప్పటివరకు రూ.1275 .87 కోట్లతో 1682 గిరిజన ఆవాసాలకు బీటీ రోడ్లు నిర్మించారని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జనాభా దామాషా ప్రకారం ఎస్టీ రిజర్వేషన్లు 10శాతానికి పెంచడం ద్వారా గిరిజన విద్యార్థులకు లబ్ధి చేకూరింది. విద్య, ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయన్నారు. పోడు భూములకు పట్టాలు అందజేయడం ద్వారా ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. జూన్ 24 నుండి పోడు భూముల పట్టాల పంపిణి మొదలవుతుందని ఆయన ప్రకటించారు. మేడారం జాతరతో పాటుగా సంత్ సేవాలాల్, నాగోబా, కొమురం భీం, భౌరాపూర్, పెరాల్, అంగుబాయి, పూలాజి బాబా జయంతి, గాంధారి మైసమ్మ, ఎరుకల నాంచారమ్మ లాంటి గిరిజనుల పండుగలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాస్త ప్రభాకర్, గ్రామ సర్పంచు కిషన్ నాయక్, ఎంపిటీసి లతశ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటీసిలు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బడుగు సత్యనారాయణ, సీనియర్ నాయకులు రజనీష్,అశోక్, కృష్ణ, శేఖర్, కాశీనాథ్ రావు, నగేష్, విడిసి సభ్యులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల కరస్పాండెంట్స్‌తో మండల విద్యాధికారి సమావేశం

రామగిరి, జూన్ 17 మనం న్యూస్ : కమాన్పూర్,రామగిరి మండలాల పరిధిలో ఉన్న ప్రభుత్వ ఆమోదిత పాఠశాలల కరస్పాండెంట్స్ తో మండల విద్యాధికారి శ్రీ పల్లెపాటి సంపత్ రావు కమాన్‌పూర్ మండల విద్యా వనరుల కేంద్రంలో సమావేశము నిర్వహించడం జరిగినది. రాబోయే విద్యా సంవత్సరంలో ప్రైవేటు పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారము నడుపవలేనని మరియు ప్రభుత్వ పాఠ్యపుస్తకాలను వినియోగిస్తూ ప్రభుత్వ సెలవులను అనుసరించాలని సూచించడమైనది ప్రతి పాఠశాలలో గవర్నింగ్ బాడీ నిర్ణయించిన ప్రకారము ఫీజులు వసూలు చేసుకోవాలని అట్టి ఫీజుల వివరాలు ఆ పాఠశాల నోటీసు బోర్డులో ప్రదర్శించాలని తెలిపారు. ఎవరు కూడా పాఠశాల ఆవరణలో పుస్తకాలను విక్రయించరాదని ఆదేశించారు. ఇట్టి నిబంధనలను ఉల్లంఘించినచో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ప్రభుత్వ ఆమోదం లేకుండా పాఠశాలలో నిర్వహించరాదని నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని, విద్యార్థులకు టీసీల పేరుతో అధికంగా డబ్బులు వసూలు చేయరాదు అని సూచించారు. ఆర్టీవో అనుమతితో కండిషన్‌లో ఉన్న బస్సులను మాత్రమే ఉపయోగించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు అబ్బు, కేశవరెడ్డి, లక్ష్మణ్ కుమార్, తిరుపతిరెడ్డి, వినయ్‌కుమార్, నర్సింహారెడ్డి, వెంకట్‌రెడ్డి,పద్మనాభం కుమార్ ఖాయ్యాం,తదితరులు పాల్గొన్నారు.



# మోదీ స్టేడియంలో ఆడటానికి ఎందుకంత భయం..

## • పీసీబీపై ఫైర్ అయిన షాహిద్ అఫ్రిది!

కరాచీ: భారత్ వేదికగా ఈ ఏడాది జరగనున్న వన్డే ప్రపంచకప్లో తమ మ్యాచ్లను అహ్మదాబాద్లో కాకుండా ఇతర వేదికల్లో పెట్టాలని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) కోరడాన్ని ఆ దేశ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది తప్పు బట్టాడు. అహ్మదాబాద్ వేదికగా ఆడేందుకు పాకిస్థాన్ జట్టుకు ఉన్న సమస్య ఏంటని ప్రశ్నించాడు. నరేంద్రమోదీ స్టేడియంలో ఆడేందుకు పాకిస్థాన్ జటుకు అంత భయం ఎందుకు? అని నిలదీసాడు. షెడ్యూల్ ప్రకారం ఆడి గెలిచి రావాలని సూచించాడు. ఓ పాక్ చానెల్తో మాట్లాడిన అఫ్రిది.. వేలాది భారతీయ అభిమానుల ముందు మ్యాచ్ గెలవడమే అసలమైన విజయమని చెప్పుకొచ్చాడు.'అహ్మదాబాద్లో ఆడేందుకు పాకిస్థాన్ జట్టు ఎందుకు నిరాకరిస్తుందో నాకు అర్థం కావడం లేదు. ఆ మైదానం ఏమైనా నిప్పులు కురిపించేదా..? లేక దయ్యాలు, భూతాలున్నాయా? ఒకవేళ ఇదే మీ సమస్య అయితే ఆ సవాళ్లను స్వీకరించండి. షెడ్యూల్ ప్రకారం అక్కడికే వెళ్లి.. వేలాది భారతీయ అభిమానుల ముందు మ్యాచ్ గెలిచి చూపించండి. అప్పుడే కదా అసలు మజా లభిస్తోంది. పాకిస్థాన్ గెలవడమే మనకు ముఖ్యం. భారత్కు అక్కడ మ్యాచ్లు నిర్వహించడం సౌకర్యవంతమైతే అక్కడే ఆడాలి. వాళ్లు కోరుకున్న పిచ్ పై ఆడి మ్యాచ్ గెలవాలి. అలా సాధించిన గెలుపే అసలైన విజయం'అని షాహిద్ అఫ్రిది చెప్పుకొచ్చాడు. అక్టోబర్లో జరిగే వన్డే ప్రపంచ కప్ సంబంధించిన షెడ్యూల్ను బీసీసీఐ ఇప్పటికే ఐసీసీకి పంపించింది. ఈ షెడ్యూల్పై పాకిస్థాన్ అభ్యంతరాలు తెలుపుతుండటంతో ఆలస్యమవుతోంది. పాకిస్థాన్ అభ్యంతరాలు తొలిగిపోతే షెడ్యూల్ అధికారికంగా విడుదలయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే డ్రాఫ్ట్ షెడ్యూల్ బయటకు వచ్చింది. మరోవైపు పాకిస్థాన్ రావడానికి భారత జట్టుకు ఉన్న సమస్యే తమకు ఉందని పీసీబీ ఛీఫ్ నజమ్ సేథీ అన్నాడు. తమ ప్రభుత్వం అనుమతిస్తేనే ప్రపంచకప్ ఆడేందుకు భారత్ రాగలమని, ఇదే విషయాన్ని ఐసీసీకి తెలియజేశామన్నాడు. తాము ముందుగా కోరిన వేదికల్లో అహ్మదాబాద్ లేదని, కానీ భారత్ మాత్రం తమతో అక్కడే మ్యాచ్ నిర్వహించాలని చూస్తోందన్నాడు. పెద్ద మైదానం.. లక్ష సీటింగ్ కెపాసిటీ ఉండటంతోనే భారత్-పాక్ మ్యాచ్ను నరేంద్ర మోదీ స్డేడియం వేదికగా నిర్వహించేందుకు బీసీసీఐ మొగ్గు చూపుతోంది.



## నా కులపోడిని ఏమైనా సెలెక్ట్ చేశానా?: ఎమ్మెస్కే ప్రసాద్

హైదరాబాద్: వన్డే ప్రపంచకప్ –2019 జట్టులో తనను ఎంపిక చేయకపోవడం కొందరి పాత్ర ఉందని వెటరన్ క్రికెటర్ అంబటి రాయుడు చేసిన వ్యాఖ్యలపై అప్పటి చీఫ్ సెలెక్టర్, తెలుగు తేజం ఎమ్మెస్కే ప్రసాద్ స్పందించాడు. రాయుడిని తీసుకోవడం, తీసుకోకపోవడం వ్యక్తిగత నిర్ణయం కాదని, ఐదుగురితో కూడిన సెలెక్షన్ కమిటీ సమష్టిగా తీసుకున్న నిర్ణయమని స్పష్టం చేశాడు. ఇటీవలే క్రికెట్కు గుడ్బై చెప్పిన అంబటి రాయుడు రాజకీయాల్లోకి వచ్చేందుకు రెడీ అవుతున్నాడు. ఈ క్రమంలో ఓ తెలుగు ఛానెల్కు ఇచ్చిన సుదీర్ఘ ఇంటర్వ్యూలో తన కెరీర్కు సంబంధించిన ఆసక్తికర విషయాలు వెల్లడించాడు. కెరీర్ ప్రారంభంలో ఎమ్మెస్కే ప్రసాద్తో ఉన్న విభేదాలు 2019 వన్డే ప్రపంచకప్ జటులో చోటు దక్కకుండా చేశాయని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నాడు. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆటగాళ్లే తన కెరీర్కు అడుగడుగున అడ్డు పడ్డారని తెలిపాడు. ఈ ఆరోపణలపై ఎమ్మెస్కే ప్రసాద్ మరోసారి వివరణ ఇచ్చుకున్నాడు. 'సెలెక్షన్ కమిటీలో ఐదుగురు సభ్యులు ఉంటారు. జట్టు ఎంపిక సమయంలో కెప్టెన్ కూడా ఉంటాడు. ఎవరూ వ్యక్తిగత నిర్ణయం తీసుకోవడానికి ఆస్కారం ఉండదు.

## చరిత్ర సృష్టించిన బంగ్లాదేశ్..

### • 112 ఏళ్ల ఆసీస్ రికార్డు గల్లంతు!



మిర్పూర్: టెస్ట్ క్రికెట్లో పసికూన బంగ్లాదేశ్ చరిత్ర సృష్టించింది. అఫ్గానిస్థాన్తో జరిగిన ఏకైక టెస్ట్ మ్యాచ్లో 546 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. దాంతో టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే అత్యధిక పరుగుల భారీ తేడాతో గెలిచిన మూడో జట్టుగా.. 21 శతాబ్దంలో తొలి టీమ్గా చరిత్రకెక్కింది. అత్యధిక పరుగుల తేడాతో గెలుపొందిన జట్ల జాబితాలో ఇంగ్లండ్ టాప్లో ఉంది. 1928లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్లో ఇంగ్లండ్ 675 పరుగుల తేడాతో గెలుపొందింది. ఆ తర్వాత 1934లో ఆస్ట్రేలియా 562 పరుగుల తేడాతో ఇంగ్లండ్ను ఓడించింది. ఈ రెండు భారీ విజయాల తర్వాత బంగ్లాదేశ్ తాజా విజయం ఈ జాబితాలోకి ఎక్కింది. ఈ క్రమంలో 1911లో ఆస్ట్రేలియా 530 పరుగుల తేడాతో సౌతాఫ్రికా ఓడించిన రికార్డును బంగ్లాదేశ్ అధిగమించింది. శనివారం ముగిసిన ఏకైక టెస్ట్లో 662 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన అఫ్గానిస్థాన్ 115 పరుగులకే కుప్పకూలింది. టస్కిన్ అహ్మద్(4/37), షోరిఫుల్ ఇస్లామ్(3/28) అఫ్గాన్ పతనాన్ని శాసించారు. మెహిదీ హసన్ మీరాజ్, ఎబాడాట్ హోస్సేన్ తలో వికెట్ తీసారు. అఫ్గాన్ బ్యాటర్లలో రెహ్మత్ షా(30) టాప్ స్కోరర్గా నిలిచాడు.

ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్లో 382 పరుగులకు కుప్పకూలింది. నజ్ముల్ హోస్సేన్ షాంటో(175 బంతుల్లో 23 ఫోర్లు, 2 సిక్సతో 146) సెంచరీతో రాణించాడు. అనంతరం బంగ్లాదేశ్ 146 పరుగులకే కుప్పకూలింది. అనంతరం బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్లో 425/4 భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. నజ్ముల్ హోస్సేన్ షాంటో(151 బంతుల్లో 15 ఫోర్లతో 124), మోమినుల్ హక్(145 బంతుల్లో 12 ఫోర్లు, సిక్స్తో 121 నాటౌట్) సెంచరీలతో చెలరేగారు. రెండు ఇన్నింగ్స్లో శతకాలు నమోదు చేసిన నజ్ముల్ హోస్సేన్ షాంటోకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది.




# అప్పటి నుంచే మహేష్పై యాక్షన్ సీన్స్

సూపర్ స్టార్ మహేష్ బాబు తన తాజా చిత్రం 'గుంటూరు కారం' సినిమాని త్రివిక్రమ్ దర్శకత్వంలో చేస్తున్నాడు. ఇప్పుడు ఈ సినిమాకి సంబంధించి ఇప్పుడు ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ వినిపిస్తోంది. ఈ సినిమా తర్వాతి షెడ్యూల్ జులై మొదటి వారానికి వాయిదా పడ్డట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్ లో మహేష్ పై కొన్ని యాక్షన్ సీన్స్ ను షూట్ చేస్తారని టాక్. ఈ యాక్షన్ సీక్వెన్స్ కోసం ఓ భారీ సెట్ ను వేశారట. ఇక మహేష్ – త్రివిక్రమ్ కలయికలో ఈ సినిమా వస్తుండే సరికి, ఈ సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి. పైగా ఈ సినిమాను తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఒకేసారి రిలీజ్ చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. హారిక హాసిని క్రియేషన్స్ భారీ ఎత్తున ఈ సినిమాని నిర్మిస్తోంది. ఈ సినిమా మహేష్ కెరీర్లో 28వ సినిమాగా తెరకెక్కుతుంది. జనవరి 13, 2024న రిలీజ్ కానున్న ఈ సినిమాలో పూజా హెగ్డే, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు.


## వార్-2లో కియారా

రెండు నెలల కిందట ప్రకటన వచ్చిన వార్-2 గురించి ఇంకా సోషల్ మీడియాలో ఏదో ఒక టాపిక్ నడుస్తూనే ఉంది. కలలో కూడా ఊహించని కాంబినేషన్ సెట్టయ్యే సరికి అటు బాలీవుడ్ ఇటు టాలీవుడ్ రెండు ఇండస్ట్రీలలో ఒక్క సారిగా ఇదే హాట్ టాపిక్ అయిపోయింది. ఎన్టీఆర్, హృతిక్ రోషన్లను ఒకేసారి స్క్రీన్పై చూడబోతున్నాం అనే ఫీలింగే ఒక హై ఇస్తుంది. అందులోనూ హీరోగా ఒకరు విలన్గా మరొకరు కనిపిస్తారనడం గూస్బంప్స్ తెప్పిస్తుంది. ప్రస్తుతం అయాన్ ముఖర్జీ స్క్రిప్ట్ను తుది దశకు మెరుగులు దిద్దుతున్నాడట. రేపో మాపో స్క్రిప్ట్ను ఫైనల్ చేసి మరోసారి ఆ ఇద్దరు హీరోలను కలవబోతున్నాడట.ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన ఓ క్రేజీ అప్డేట్ నెట్టింట నిన్నటి నుంచి తెగ హల్ చల్ చేస్తుంది. ఈ సినిమాలో బాలీవుడ్ భామ కియరా అద్వాని ఫిక్స్ అయిందని సమాచారం. అయితే ఎవరికి జోడీగా కియారా నటిస్తుందనదే క్లారిటీ రావాల్సి ఉంది. ఒకే మిషన్ మీద వ్యతిరేక దిశలో పనిచేస్తున్న ఈ ఇద్దరు హీరోలు ఆఖరికి దేశం కోసం ఒక్కటై చేతులు కలిపి దేశ ద్రోహుల అంతు చూడటమనే మేయిన్ పాయింట్తో ఈసినిమా తెరకెక్కనుందట. యష్ రాజ్ ఫిలింస్ అత్యంత భారీ బడ్జెట్తో ఈ సినిమాను నిర్మిస్తుంది.




## వైరల్ అవుతున్న సితార డ్యాన్స్ వీడియో

సూపర్ స్టార్ మహేష్ బాబు కుమార్తె సితార చాలా ఎనర్జిటిక్గా సరదాగా ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. సితార సోషల్ మీడియాలో కూడా బాగా యాక్టివ్గా ఉంటుంది. తన తండ్రి అభిమానుల కోసం సితార అప్పుడప్పుడు తనకు సంబంధించిన వీడియోలు ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ అభిమానుల్ని అలరిస్తుంటుంది.కాగా తాజాగా సితార ఇటీవల లవ్ స్టోరీ సినిమాలోని 'సారంగదరియా' పాటకు చక్కని అభినయంతో, క్యూట్ స్టెప్పులతో అలరించింది.



మనం సినిమా
manamcinema



## హెబ్బా పటేల్ 'సందేహం'
# ఫస్ట్ లుక్ రిలీజ్

యువ నటి హెబ్బా పటేల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా సినిమా సందేహం. విష్ణు వర్షిణి క్రియేషన్స్ బ్యానర్పై సత్యనారాయణ పర్చా నిర్మాతగా లవ్ కం యాక్షన్ థ్రిల్లర్గా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఊరికి ఉత్తరాన సినిమా ఫేమ్ సతీష్ పరమవేద దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమలో సుమన్ వూటుకూరు హీరోగా నటిస్తున్నారు. ఈ సినిమా ఇప్పటికే షూటింగ్ పనులు కంప్లీట్ చేసుకొని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్స్ వేగవంతం చేసిన మేకర్స్ తాజాగా ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్లో హెబ్బా పటేల్ సీరియస్ లుక్ లో కనిపిస్తుండగా బ్యాక్గ్రౌండ్లో నాచురల్ లొకేషన్స్, ఇతర ముఖ్య లీడ్ రోల్స్ని చూపిస్తూ సినిమాపై ఆసక్తి పెంచేశారు. సందేహం అనే టైటిల్ చాలా డిఫరెంట్ గా డిజైన్ చేసి షి బిలీవ్డ్ అనే ట్యాగ్ లైన్ జోడించారు. మొత్తానికి ఫస్ట్ లుక్ తోనే ఈ మూవీ అందరిలో మంచి అంచనాలు అయితే క్రియేట్ చేసింది. సుభాష్ ఆనంద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో ఒక డిఫరెంట్ పాత్ర పోషిస్తోంది హెబ్బా పటేల్.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.